అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 11-07-2024
సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 10 | సంచిక : 192 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 13 పేజీలు | వెల : 6.50

డెంగ్యూ నియంత్రణపై పోరాడుదాం

- ఏఎంహెచ్‌ఓలు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి
- జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- ప్రజలకు నమ్మకం కలిగేలా భరోసా కల్పించాలి
- కమిషనర్ ఆమ్రపాలి కాట
- వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

డెంగ్యూ నియంత్రణలో అందరూ భాగస్వాములు కావాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో బుధవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలి కాటా తో కలిసి వైద్య ఆరోగ్యశాఖ, ఎంటమాలజీ, శానిటేషన్ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం రెగ్యులర్ గా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, దోమల నియంత్రణకు నగర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. వర్షాకాలం అయినందున, దోమలతో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా తదితర వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్టయితే దోమల నియంత్రణ తో పాటు వ్యాధులు తగ్గుముఖం పడతాయన్నారు. నగరంలో డెంగ్యూ ప్రబలుతున్న దృష్ట్యా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చేయాల్సిన పనులు, చేయకూడని పనుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్య విభాగం అధికారులకు సూచించారు. ఏ.ఎం.హెచ్.ఓ లు తమ విధులు బాధ్యత గా నిర్వర్తించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలన్నారు. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ వద్ద పుష్ కార్ట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్ఎఫ్ఏలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ఏఎంహెచ్ఓల పనితీరును సి.ఎం.హెచ్.ఓ లు పర్యవేక్షించాలని తెలిపారు.ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎంటమాలజీ అధికారికి సూచించారు. జీహెచ్ఎంసీ తమ వంతు బాధ్యతగా దోమల నియంత్రణకు, వ్యాధులు ప్రబలకుండా అవస రమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా ప్రజలు తమ వంతుగా శుభ్రత పై దృష్టి పెట్టాలని కోరారు.

కమిషనర్ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ... ప్రజలకు నమ్మకం కలిగించేలా ఆయా అధికారులు సమన్వయంతో పనిచేసి భరోసా కల్పించాలన్నారు. ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా పనిచేయాలని కోరారు. మాన్సూన్ సీజన్ లో వ్యాధులు ప్రబలకుండా ఆయా శాఖల అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్ లో ప్రతి రూంలో దోమల నివారణకు స్ప్రే చేయాలని, సీజన్ లో వచ్చే వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. ప్రతి ఫ్రైడే డ్రైడే గా పాటించి పది నిమిషాల పాటు తమ తమ ఇండ్లల్లో ఉన్న నీటి నిల్వలను, చెత్తను పడేయడం, దోమలు నివాసం చేసే ఖాళీ సీసాలు, డబ్బాలు, ఇతర వస్తువులు శుభ్రం చేసుకునేలా చైతన్య పరచాలని సూచించారు. ప్రతి స్కూల్, కాలేజ్ లో ముగ్గురు/నలుగురు విద్యార్థులను వారియర్స్ గా ఏర్పాటు చేసి వారితో దోమల నివారణ, దోమలతో ప్రబలే వ్యాధులను అరికట్టడం పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తెలియజేయడం, నిరంతరం అవగాహన కలిగించాలన్నారు.



అనంతరం జాయిన్ ది ఫైట్ అగెనెస్ట్ డెంగ్యూ (డెంగ్యూ కు విరుద్ధంగా పోరాటంలో భాగస్వాములు కావాలి) అన్న పోస్టర్ ను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలి తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో శానిటేషన్ అడిషనల్ కమి షనర్ రవి కిరణ్, సి.ఎం.హెచ్.ఓ డాక్టర్ పద్మజారాణి, ఎంటమాలజీ చీఫ్ రాంబాబు, ఏ.ఎం.హెచ్.ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు జాగ్రత్తగా ఆప్షన్స్‌ను నిర్ణయించుకోవాలి

- జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు

జేఎన్టీయూహెచ్ లో జరుగుతున్న ఎంసెట్ కౌన్సిలింగ్ నిర్వహణ, ప్రయివేటు కళాశాలల పెంపు, సీట్లు పెంపు, కొత్త కోర్సులపై నిర్ణయాలు అనే అంశాలపై ప్రభుత్వం ఉన్నత విద్యా మండలి నిర్ణయాలు, విధివిధానాల అనే అంశంపై జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు బుధవారం నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

నవతెలంగాణ : ప్రస్తుతం ఎంసెట్ కౌన్సిలింగ్ ఎలా నిర్వహిస్తున్నారు. ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

రిజిస్ట్రార్ : ప్రస్తుతం ఎంసెట్‌లో కౌన్సిలింగ్ మొదటి ఫేస్ సాఫీగా కొనసాగుతోంది. ఎంసెట్‌లో మొత్తం విద్యార్థులు సుమారుగా 1,23,000 ఉన్నారు. జేఎన్టీయూహెచ్ ఫేజ్ 1లో అయితే 90000 వరకు సీట్లు ఉన్నాయి. కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్, అన్ని కోర్సులు కలుపుకొని విద్యార్థులు ఉన్నారు. ప్రస్తుతం వీరికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతున్నాయి. విద్యార్థులు ఆప్షన్స్ పెట్టుకునేటప్పుడు ఏ కాలేజీ కావాలి, ఏ బ్రాంచ్ కావాలో జాగ్రత్తగా ఆప్షన్స్‌ను నిర్ణయించుకోవాలి. దీంతో అడ్మిషన్స్ అయిపోతాయి. మరికొన్ని అడ్మిషన్లు వచ్చే సూచనలు ఉన్నాయి. ఎంసెట్‌లో అగ్రికల్చర్ ఇంజనీరింగ్ ఇవన్నీ పేజ్ వన్‌లో వెళ్లిపోతాయి. డెంటల్ మెడికల్ ఇంకా 3,4 ఫేజ్‌ల వరకు జరుగుతాయి. సెప్టెంబర్ మొదటి వారంలో తరగతులు మొదలవుతాయి.



నవతెలంగాణ : తెలంగాణ వ్యాప్తంగా జేఎన్‌టీయూ అనుబంధ కళాశాలలు వాటి వివరాలు చెప్పండి?

రిజిస్ట్రార్ : తెలంగాణ వ్యాప్తంగా జేఎన్‌టీయూ అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలలు 139 ఉన్నాయి, ఇవి కాకుండా ప్రభుత్వ కళాశాల హైదరాబాద్ క్యాంపస్‌లో ఒక కళాశాల ఉంది. సుల్తాన్‌పూర్, మంథేని, జగిత్యాల, పాలేరు, మహబూబాబాద్, వనపర్తి ఇవన్నీ జేఎన్టీయూ యూనివర్సిటీ కాలేజీలు. ఇవి కాకుండా ఈ సంవత్సరం కొత్తగా కోస్గిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు అందుబాటులో వచ్చింది. ఇవేకాక 77 ఫార్మసీ కాలేజీలు, స్టాండ్ ఎలోన్ 6 ఎంబీఏ కాలేజీలు ఉన్నాయి.

నవతెలంగాణ : 2024-25 విద్యా విధానంలో కొత్త కోర్సులు ఏమైనా ఉన్నాయా?

రిజిస్ట్రార్ : బీబీఏ అనే నూతన కోర్సు ఒకటి ప్రారంభించాం. దీనికి ఏఐసీటీఈ అనుమతులను ఇచ్చింది. చాలా కాలేజీల్లో బీబీఏ కోర్సు కొత్తగా ప్రారంభించడం జరిగింది. ఇవి కాకుండా కంప్యూటర్ సైన్స్‌కు అనుబంధమైన సైబర్ సెక్యూరిటీ, ఏఐఎంఎల్, డేటా సైన్స్, ఇలాంటివి కొత్త బ్రాంచెస్ ప్రారంభమవుతున్నాయి. ప్రభుత్వం ప్రత్యేకంగా కోర్ బ్రాంచెస్ ను కనుమరుగవకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అంటే సివిల్, మెకానికల్, మెటలర్జీ, ఎలక్ట్రికల్ మొదలైన కోర్సులను కూడా బ్రతికించాలని ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది.

నవతెలంగాణ: ఉన్నత విద్యా మండలి చర్యలు ఏమిటి?

రిజిస్ట్రార్ : ఉన్నత విద్యా మండలి కూడా, ప్రభుత్వ పరంగా విద్యా విధానంపై చర్యలు తీసుకుంటుంది. వారు కూడా మాకు సహకరిస్తున్నారు. ఉన్నత విద్యామండలి విద్యావ్యవస్థలో సరియైన నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళుతుంది.

నవతెలంగాణ : విద్యా విధానంపై ఏమైనా మార్పులు ఉన్నాయా?

రిజిస్ట్రార్ : విద్యా విధానం అంటే ఇప్పుడు నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ(ఎన్ఈపి) 20-20 ఇప్పటివరకు మనం అయితే ఇన్ లైన్ సిస్టం లోనే ఉన్నాం. కానీ కొన్ని క్రెడిట్ సిస్టం మార్పులయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే ఈ అకాడమిక్ సంవత్సరం లో కొత్తగా మార్పులు ఏమీ చేయడం లేదు. ప్రస్తుతం మేము మూక్స్ అనే ఐటీతో చేసే కోర్సులకు, అనుమతి ఇస్తున్నాం. కొన్ని కాలేజీలకు విద్యార్థులకు నచ్చిన కోర్సులను కూడా తీసుకునే విధంగా, బోర్డ్ ఆఫ్ స్టడీ అనుమతి తోనే మేము అనుమతినిస్తున్నాం.

నవతెలంగాణ : జేఎన్టీయూహెచ్, ప్రయివేటు కళాశాలలో అడ్మిషన్ల పెంపుపై ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారు.?

రిజిస్ట్రార్ : ప్రస్తుతం మనకు ఎంసెట్ రాసిన విద్యార్థులకు 90 వేల అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయి. మరికొన్ని సీట్లు పెరిగే అవకాశం ఉంది. కొన్ని కాలేజీలు కూడా కంప్యూటర్ సైన్స్ లాంటి కోర్సులకు అనుమతి ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నాయి. అన్ని కోర్సులకు అనుమతులు ఇస్తామా లేదా అనేది, ఆ కాలేజీ యొక్క విధి విధానాలు, సరైన ఫ్యాకల్టీ ఉందా? ల్యాబ్స్ ఉన్నాయా లేవా? లాంటి అంశాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

నవతెలంగాణ : ప్రయివేటు కళాశాలలు అధిక ఫీజుల వసూలు పై ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

రిజిస్ట్రార్ : దీనిపై మాకు ఇలాంటి ఫిర్యాదులు రాలేదు. అధిక ఫీజులు వసూలు చేస్తే ప్రయివేటు కళాశాలల పై కఠిన చర్యలు తీసుకుంటాం.





నవతెలంగాణ
ఇంజనీరింగ్ కాలేజీలు
ప్రత్యేక అనుబంధం | హైదరాబాద్ | గురువారం | 11 జులై - 2024 | 2





మల్లారెడ్డి యూనివర్సిటీతో ఉజ్వల భవిష్యత్తు

- క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో అగ్రగామి
- విద్యార్థులకు బంగారు బాటలు వేస్తున్న యూనివర్సిటీ
- వరల్డ్ క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో విశ్వవిద్యాలయం
- ఆహ్లాదకర వాతావరణంలో సువిశాలమైన క్యాంపస్





చామకూర మహేందర్‌రెడ్డి,
మల్లారెడ్డి యూనివర్సిటీ సెక్రటరీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంజనీరింగ్ విద్యా బోధనలో 36 ఏండ్ల అనుభవం కలిగిన మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిటూషన్స్ 32 విద్యా సంస్థలతో విద్యార్థులకు అపారమైన అవకాశాల నెలవుగా మారి వారి భవితకు భరోసాగా నిలుస్తోంది. విజ్ఞానానికి, వికాసానికి, ఉపాధి అవకాశాలకు బంగారు బాటలు వేస్తూ ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దుతోంది.

మల్లారెడ్డి యూనివర్సిటీని 2020లో మైసమ్మగూడలో సువిశాలమైన ప్రదేశంలో స్థాపించారు. ఈ యూనివర్సిటీ యూజీసీ అప్‌గ్రేడ్ పొందింది. పేద విద్యార్థులకు అనుకూలంగా ఉండాలనే ఉద్దేశంతో అతి తక్కువ ఫీజులతో ఇంజి నీరింగ్ విద్యనందిస్తున్నామని మల్లారెడ్డి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వి.ఎస్.కె.రెడ్డి, సెక్రెటరీ సీహెచ్ మహేందర్‌రెడ్డి తెలిపారు. మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్‌లో 50 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా, 10వేల మంది ఫ్యాకల్టీ ఉన్నారు. ఇక్కడ గతేడాది ఐదు వేల అడ్మిషన్లు జరగ్గా, ఈసారి ఆరు వేలకు చేరువలో ఉన్నాయి.

హైదరాబాద్ మహానగరంలో, బహదూర్‌పల్లి మైసమ్మగూడలో ఉన్న ఈ యూనివర్సిటీలో అత్యాధునిక సదుపాయాలతో ఇంజనీరింగ్, బీఎస్సీ, బీటెక్, బీకాం, బీబీఏ, ఎంబీఏ కోర్సులను అందిస్తున్నారు. ఈ క్యాంపస్ సికింద్రాబాద్ నుంచి 15 కిలోమీటర్ల దూరంలో, కూకట్‌పల్లి నుంచి 13 కిలోమీటర్ల చేరువలో మైసమ్మగూడలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంది. యూనివర్సిటీ ఛాన్సలర్‌గా సీహెచ్ కల్పనారెడ్డి, వైస్ ఛాన్సలర్‌గా వి.ఎస్.కె.రెడ్డి ఉన్నారు. కళాశాలలో ఎన్నో విభిన్న కోర్సులను బోధిస్తున్నారు. ఎంఆర్‌జీఐ సంస్థ దాదాపు మూడు దశాబ్దాలకు పైగా విద్యారంగంలో, ప్రత్యేకించి ఇంజనీరింగ్‌లో నిపుణులైన విద్యార్థులను ఆయా పారిశ్రామిక, సాంకేతిక రంగాలకు అందించగలిగింది.

వర్సిటీ వ్యవస్థాపకులు, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తమ సంస్థ విజయానికి కారణాలు తెలుపుతూ.. నిష్ణాతులైన ఫ్యాకల్టీలు తమ సంస్థలో ఉన్నారనీ, విజ్ఞాన దాయక, సృజనాత్మక విద్యా బోధనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అంతేగాక 400 ఎకరాల సువిశాలమైన ఎకో ఫ్రెండ్లీ అధునాతన క్యాంపస్, అహ్లాదకరమైన వాతావరణం, అన్ని వసతులు కలిగిన ప్రయోగశాలలు, వివిధ క్రీడలు ఆడుకునేందుకు విశాలమైన ఆట స్థలం, హాస్టల్ సౌకర్యంతో పాటు 200కుపైగా బస్సులు ఉన్నాయి. వైఫై సౌకర్యం ఉంది. ప్లేస్‌మెంట్ అండ్ ట్రెనింగ్ సెల్, బ్యాంక్ ఏటీఎంలు, వైద్య సదుపాయం, విద్యార్థుల కోసం పర్సనాలిటీ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్, డిజిటల్ లైబరీతో పాటు ప్రతి తరగతి గదిలోనూ ఆడియో విజువల్స్ అందుబాటులో ఉంచామని వెల్లడించారు. అలాగే ఈ సంస్థ మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందిస్తోంది.

ఎంఆర్‌యూహెచ్ మల్లా రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ యూనిట్ అయిన మల్లా రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా స్పాన్సర్ చేయబడింది. ఎంఆర్‌యూహెచ్ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను సృష్టించడం, అంతర్జాతీయ సహకారాన్ని విస్తరించడం, వినూత్న కార్యక్రమాలను అభివద్ధి చేయడం, పారిశ్రామిక టై-అప్‌లను ఏర్పాటు చేయడం, మంచి-అర్హత, శిక్షణ పొందిన ఫ్యాకల్టీని నియమించడం, ప్రతిభను ప్రోత్సహించడం, పరిశోధనను పెంపొందించడం వంటి కొత్త కార్యక్రమాల ద్వారా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ఎదగడానికి ఒక దృక్కోణ ప్రణాళికను కలిగి ఉంది. ఇన్నోవేషన్, స్థిరమైన నిధుల ప్రవాహంతో అవుట్ రీచ్ కార్యకలాపాలను ప్రోత్సహిస్తోంది.

వివిధ కోర్సులు ఇలా..

స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్, బీటెక్ కోర్సులు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, డాటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, వీఆర్ అండ్ ఏఆర్ ఐటీ, ఈసీఈ ఎంటెక్ కోర్సులు, కంప్యూటర్ సైన్స్, ఎంబెడడ్ సిస్టమ్స్, బిగ్ డేటా అనాలటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, మిషన్ లెర్నింగ్ అండ్ డీప్ లెర్నింగ్, పీహెచ్‌డీ ప్రోగ్రాంలు, బీఎస్సీ (హనర్స్), అగ్రికల్చర్, బీఎస్సీ ఆర్టికల్చర్, బీఎస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎమ్మెస్సీ అగ్రికల్చర్ జెనటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్, అగ్రోనమీ, ఎంటమాలజీ, ప్లాంట్ పాతాలజీ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్, హార్టికల్చర్, ఫుడ్ సైన్స్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్.

మల్లారెడ్డి గ్రూప్ కళాశాలలో జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కోర్సులు

బీటెక్‌లో సివిల్, ఈఈఈ, ఈసీఈ, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఐటీ, మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సులు ఉన్నాయి. వీటితోపాటు ఎంటెక్ కోర్సుల్లో ఈసీఈ, ఎంబీడెడ్ సిస్టమ్స్, వీఎల్ఎస్ఐ డిజైన్స్, వైర్‌లెస్ అండ్ మొబైల్ కమ్యూనికేషన్స్, ఇంజనీరింగ్, ఎంబీఏ కోర్సులతో పాటు బీ ఫార్మసీ, ఎం పార్మసీ, ఫార్మాడీ (పీబీ) కోర్సులు, ఎంబీబీఎస్, బీడీఎస్ కూడా ఉన్నాయి. వీటికి తోడు బీఎస్సీ హానర్స్, స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ సైన్సెస్ కోర్సులను ఈ ఏడాది ప్రవేశపెట్టింది.

అనుబంధ సంస్థలు

మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్ (ఎంజీఆర్ఐ)లో 16 అనుబంధ సంస్థలు ఉన్నాయి. వీటిలో మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ (అటానమస్), మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్, మల్లారెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, మల్లారెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, మల్లారెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, మల్లారెడ్డి మెడికల్ సైన్సెస్, మల్లారెడ్డి డెంటల్ కాలేజీలు ఉన్నాయి.

50 వేలకుపైగా విద్యార్థులు

మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్‌లో 32 విద్యాసంస్థల్లో 50 వేలకుపైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అనుభవం కలిగిన 10 వేల మంది ఫ్యాకల్టీలు ఉన్నారు. ప్రతియేటా 12 వేల మంది విద్యార్థులు క్యాంపస్ నియామకాల్లో ఎంపికవుతున్నారు.

అకాడెమీ ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్

విప్రో, టెక్‌మహీంద్రా, కోడ్ తంత్ర, భారత్ బయోటెక్, ఐసీటీ అకాడెమీ, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్, నాస్కామ్, ఐఈఈఈ, సియాంట్, ఇక్రిసాట్, హెచ్‌సీఎల్, జెన్‌పాక్ట్, డీలైటీ, హుందాయ్, సీజీఐ, త్రిపుర, కాగ్నిజెంట్, కోర్సెరా వంటి ప్రముఖ కంపెనీలు క్యాంపస్ నియామకాల కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.

ఇంటర్న్‌షిప్ అవకాశాలు

టీహబ్, క్లినోసల్, ఇండిగ్లోబల్, డా.అగర్వాల్స్, స్వరూప్ ఐసెంటర్, ఎన్‌బ్రీత్, జియిస్ ఎంప్లాయిబిలిటీ, భారత్ బయోటెక్, నోవార్టిస్, మల్లారెడ్డి హాస్పిటల్, ఏఐజీ హాస్పిటల్స్, కేర్ హాస్పిటల్స్, అపోలో హాస్పిటల్స్, సన్ ఫార్మా ఒరాకిల్, సమనిత రిసర్చ్ రిసోల్యూషన్స్, ఎబాట్, యాక్సెంచర్, కవెన్స్, క్రోయిస్సెన్స్, ఐక్యూవీఐఏ, సిప్లా, జైడస్, ఎంక్యూర్, బ్రూనెక్స్‌లో అవకాశాలు లభిస్తున్నాయి.

మేనేజ్‌మెంట్

మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్‌కు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వ్యవస్థాపక చైర్మెన్‌గా ఉన్నారు. సెక్రెటరీగా సీహెచ్ మహేందర్‌రెడ్డి, చైర్మెన్‌గా భద్రారెడ్డి ఉన్నారు.

సువిశాలమైన క్రీడా ప్రాంగణం

విశ్వవిద్యాలయంలో సువిశాలమైన క్రీడా ప్రాంగణం ఉంది. క్రికెట్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, త్రోబాల్, ఇండోర్ ఆటలతో సహా అద్భుతమైన క్రీడా సౌకర్యాలు ఉన్నాయి. విశ్వవిద్యాలయ విద్యార్థులు జాతీయ స్థాయిలో చాంపియన్‌షిప్‌లను గెలుచుకున్నారు. అదనంగా, విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, అధ్యాపకులు ఇద్దరికీ ఉపయోగం కోసం అత్యాధునిక వ్యాయామశాల అందుబాటులో ఉంది.

హాస్టల్ సౌకర్యం

దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక, పర్యావరణ అనుకూల హాస్టల్ సౌకర్యాలు బాలురు, బాలికలకు విడివిడిగా అందుబాటులో ఉన్నాయి. ఇంటర్నెట్ సదుపాయం, డిజిటల్ లైబ్రరీ, జిమ్, యోగా సౌకర్యం కూడా ఉంది. హాస్టల్‌లోని అన్ని గదులు విశాలంగా, పరిశుభ్రంగా, మంచి వెంటిలేషన్‌తో విద్యార్థులకు సౌకర్యవంతమైన జీవన వాతావరణాన్ని అందిస్తాయి.

విద్యార్థుల భవితవ్యానికి పునాది హితం





ఆరుట్ల ప్రశాంత్,
హితం కళాశాల చైర్మెన్

- అద్భుత విజయాలతో ఆకట్టుకున్న హితం
- స్వయం ప్రతిపత్తి(అటానమస్) కళాశాల
- ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్
- సృజనాత్మక, ప్రణాళికాబద్ధ విద్యా విధానంతో ముందుకు
- హితం కళాశాల ఎంసెట్ కోడ్ HITM

నవతెలంగాణ-సిటీబ్యూరో

హితం విద్యా సంస్థ విద్యార్థుల భవితవ్యానికి బాసటగా నిలుస్తోంది. మేడ్చల్ గౌడవెల్లిలో 10 ఎకరాలలో నెలకొల్పిన ఈ సంస్థ మెరుగైన, నాణ్యమైన విద్యను అందించడంలో మేటిగా నిలుస్తోంది. విద్యార్థుల విజయాలే తమ విజయంగా హితం యాజమాన్యం భావిస్తోంది. కేవలం విద్యార్థుల కెరీర్, ప్లేస్‌మెంట్స్‌తో పాటు లక్ష్యాల విషయంలో మొదటి సంవత్సరం నుండే డిజైన్ చేయబడితేనే అనుకున్న విజయాలు సాధ్యమని హితం నమ్ముతోంది. ఇంజనీరింగ్ విద్యా విధానంలో ప్రత్యేకతను చాటుకుంటోంది. ఇక్కడ 'డూయింగ్ ఇంజనీరింగ్' విద్యా విధానం విద్యార్థులు అనుభవపూర్వక అభ్యాసన కార్యక్రమంగా కొనసాగుతోంది. ఎమర్జింగ్ టెక్నాలజీ కోర్సుల కోసం ఎమర్జింగ్ ఇనిస్టిట్యూషన్ హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (హితం) అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు కేంద్రంగా పనిచేస్తోంది. 2001 నుంచి విద్యార్థి కేంద్రీకృత అభ్యాస కార్యక్రమాలలో నిజమైన చాంపియన్‌గా నిలిచింది. విద్యా ర్థుల భవిష్యత్తుకు భరోసానిస్తోంది. ఇంజనీరింగ్ విద్యకు దాని ప్రత్యేక ప్రాజెక్ట్-ఆధారిత విధానం తోడ్పడుతోంది. విద్యార్థులందరూ మొదటి సంవత్సరం నుండే పరిశ్రమలో ఇంటరాక్టివ్ విద్యను పొందుతారు. తద్వారా వారు తమ కలల 'కెరీర్' ను సాకారం చేసుకుంటారు. బీటెక్ ప్రధాన శాఖలతో పాటు, హితం కూడా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలలో ప్రత్యేక బీటెక్ కోర్సులను అంది స్తోంది. నిరంతర పరిశ్రమ భాగస్వామ్యాన్ని నిర్మించడంపై హితం ప్రత్యేక దృష్టి ని కేంద్రీకరించింది. క్యాంపస్‌లో ఐబీఎం సాఫ్ట్‌వేర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ఇది రీకోడ్, కో క్యూబ్స్, ప్రోత్సాహక మైండ్స్, ఇన్ఫోమెరికా, టెక్ న్యూమెన్, ఎంటర్‌ప్రైజ్ మైండ్స్ మొదలైన వాటితో టై-అప్‌లను కలిగి ఉంది. ఇంజనీరింగ్‌లో మల్టీ డిసిప్లినరీ విధానాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాలు ఇప్పుడు నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ- 2020తో అనుసంధానం చేశారు. హితం తన పాలకమండలిలో విద్యా రంగం నుండి అనేక మంది ప్రముఖులను కలిగి ఉంది. కాన్పూర్ మాజీ డైరెక్టర్, ఐఐటీ ప్రొఫెసర్ సంజయ్ ధాండే అత్యున్నత ప్రమాణాలను ఏర్పాటు చేసిన చైర్మెన్ దూరదృష్టి నాయకత్వ బంధంతో హితం ఏఐ, ఎంఎల్, రోబోటిక్స్, ఐవో సైబర్ సెక్యూరిటీ డేటా సైన్స్‌లో అధునాతన అభ్యాస కేంద్రంగా ముందుకు దూసుకుపోతోంది. ఇది ఎన్‌బీ నుండి గుర్తింపు, న్యాక్ ద్వారా ఏ+ తో నాణ్యమైన విద్యకు గుర్తింపు పొందింది.

హితం అందిస్తున్న ఇంజనీరింగ్ కోర్సులు

సీఎస్ఈ (ఏఐ అండ్ ఎంఎల్)
సీఎస్ఈ డాటా సైన్స్
సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్

స్వయంప్రతిపత్తి కళాశాలగా..

హితం ఈ సంవత్సరం నుండి స్వయం ప్రతిపత్తి కళాశాలగా మారింది. న్యాక్ ద్వారా ఏ ప్లస్ గ్రేడ్ పొందింది. ఒక స్వయం ప్రతిపత్తి కళాశాలగా హితం తన పాఠ్యాంశాలను పరిశ్రమ-సంబంధిత పాఠ్యాంశాలకు ప్రాధాన్యతనిస్తోంది. నిపుణులైన అధ్యాపకులతో పాటు అనుబంధ అధ్యాపకులు అందించే స్పెషలైజేషన్‌లను పునర్వ్యవస్థీకరిస్తోంది. విద్యార్థుల పనితీరును నిరంతరం పర్యవేక్షించడానికి అసెస్‌మెంట్ మెట్రిక్స్ శాస్త్రీయంగా అభివృద్ధి చెందాయి. ఏఐటీఏఎల్ ఇన్నోవేషన్ ర్యాంకింగ్ 2020, మైక్రోసాఫ్ట్ ఇమాజిన్ కప్, ఏఐసీటీఈ లీలావతి అవార్డు, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ అవార్డు, గ్రీన్ బిల్డింగ్ పెర్ఫార్మెన్స్ అవార్డ్ వంటి హితంతోపాటు దాని విద్యార్థులు గెలుచుకున్న అనేక పురస్కారాలు ఉన్నాయి.

సువిశాలమైన క్యాంపస్

ఇంజనీరింగ్ కళాశాల గ్రీన్ బిల్డింగ్‌తో సువిశాలమైన క్యాంపస్, ఒక ఐజీబీ సిల్వర్-రేటెడ్ గ్రీన్ బిల్డింగ్‌ని కలిగి ఉంది. ఇది విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే విశాలమైన పచ్చని క్యాంపస్ మధ్య గంభీరంగా నిలుస్తోంది. అందమైన ల్యాండ్ స్కేప్ ఎలిమెంట్‌లతో కూడిన ప్రశాంతమైన సెట్టింగ్ విద్యార్థుల అభిజ్ఞా ఒత్తిడిని తగ్గిస్తుంది. హార్వర్డ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఎడ్యుకేషన్, ఐఐఎం అహ్మదాబాద్, ఏఎస్‌సీఐ నుంచి ఎండీపీ లతో మెకానికల్ ఇంజనీర్, ఐఎస్‌బి యొక్క పూర్వ విద్యార్థి అయిననీ సంస్థ చైర్మెన్ ఆరుట్ల ప్రశాంత్ యొక్క విజన్‌కు, అభిరుచికి సాక్ష్యంగా నిలుస్తోంది. వారు భారత స్వాతంత్ర్య పోరాట కాలంనాటి నుంచి ఒక ప్రముఖ కుటుంబ వారసత్వానికి టార్చ్ బేరర్. హితంలో 'డూయింగ్ ఇంజనీరింగ్' కోసం వేగాన్ని సెట్ చేసే బోధనా శాస్త్రం హితంలో విద్యార్థులకు అందుబాటులో ఉంది. నాయకులుగా, సమస్య పరిష్కర్తలుగా మారడానికి ఇక్కడ శిక్షణ పొందుతారు. వారికి టీమ్ బిల్డింగ్, యాక్టివ్ లెర్నింగ్, ప్రాజెక్ట్-బేస్డ్ డిజైన్, సమస్య పరిష్కార నైపుణ్యాలపై శిక్షణ ఇస్తారు. ఇది ఐవోటీ, ఏఐ, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సీవోఈ ని కలిగి ఉంటుంది. హితం ఎక్స్‌ప్లోర్ పేరిట జీసీపీఎస్‌ఫీ,ఈపీసీఎస్, ఈడబ్ల్యుబి, యుబిఎ అనేక ఇతర కార్యక్రమాలు క్యాంపస్‌లో ఉన్నాయి. విద్యార్థులతో వారి కెరీర్‌ను రూపొందించడంలో దగ్గరగా పనిచేస్తుంది. విద్యార్థుల వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించడంతోపాలు వారి ఉపాధి నైపుణ్యాలను మెరుగుపరచడం, మార్గనిర్దేశం చేయడంతో ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడం వరకు సీడీసీ నిజమైన గురువు సమర్థవంతమైన పాత్ర పోషిస్తుంది. మరిన్ని వివరాల కోసం www.hitam.org, కాల్ / వాట్సాప్: 9248711150, 9248711151 సంప్రదించాలి.

ఉన్నత విద్యే మర్రి లక్ష్మణ్‌రెడ్డి గ్రూప్ ధ్యేయం



- ఇంజనీరింగ్ విద్యలో ప్రభంజనం
- 52 ఎకరాల్లో సువిశాలమైన క్యాంపస్
- ప్రాంగణ నియామకాల్లో ముందంజ
- రూ.58 లక్షల వేతన ప్యాకేజీ..
- కాలేజీకి ఎన్‌బీఏ అండ్ న్యాక్ 'ఎ' గ్రేడ్ గుర్తింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి ఇంజనీరింగ్ విద్యా బోధనలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దుండిగల్‌లో ఉన్న మర్రి లక్ష్మణ్ రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఉన్నత విద్యే ధ్యేయంగా ముందుకు సాగుతోంది. ఇంజనీరింగ్ విద్యలో ఏడాదికేడాది ప్రభంజనం సృష్టిస్తూ ముందుకు సాగుతోంది. 52 ఎకరాల స్థలంలో సువిశాలమైన క్యాంపస్, అత్యాధునిక సదుపాయాలతో విద్యార్థులకు అనుకూలమైన వాతావరణంలో విద్యనందిస్తోంది. ప్రముఖ విద్యావేత్త, వెటరన్ ఇంటర్నేషనల్ అథ్లెటిక్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి 2005లో 'ఎంఎల్ఆర్ఐటీ' (యూజీసీ, అటానమస్), 2009లో మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఐటీఎం' (ఎన్‌బీఏ, న్యాక్ 'ఏ' గ్రేడ్), 2007లో ఎంఎల్ఆర్ఐపీని స్థాపించారు. ఫౌండర్ సెక్రెటరీగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో నాటి నుంచి నేటి వరకు విద్యా బోధన, ప్రాంగణ నియామకాలు, ర్యాంకుల్లో సత్తా చాటుతూ వస్తోంది.

20 ఏండ్లుగా విద్యా బోధన..

మర్రి లక్ష్మణ్‌రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూటషన్స్ 20 ఏండ్లుగా విద్యార్థులకు కాలేజీ స్థాయిలో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ, ఇంజనీరింగ్ విద్యా బోధనలో తనదైన ముద్ర వేసుకుని ప్రఖ్యాతి గాంచింది. నాణ్యమైన ఉన్నత విద్యందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. నిష్ణాతులైన ఫ్యాకల్టీతో బోధనను సాగిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు మన్ననలు పొందుతోంది. ఆయా కోర్సుల వారీగా ల్యాబ్‌లను సువిశాలంగా ఏర్పాటు చేయడంతోపాటు.. కాలేజీ ప్రారంభమైన తొలి ఏడాది నుంచే విద్యార్థులకు వందల సంఖ్యలో ప్రాంగణ నియామకాలను అందించి రికార్డు సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెద్ద కంపెనీలు ప్రతి ఏటా క్యాంపస్ నియామకాల కోసం ఈ మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్స్ క్యాంపస్‌లకు క్యూ కడుతున్నాయి. కొన్నేండ్లుగా పలు కార్పొరేట్ కంపెనీల్లో ఈ ఇనిస్టిట్యూట్స్ విద్యార్థులు సుమారు 6 వేలకుపైగా ఉద్యోగాలు పొందారు. ఈ కళాశాల విద్యార్థులు అత్యధికంగా రూ.58 లక్షల ప్యాకేజీతో ప్లేస్‌మెంట్స్ దక్కించుకున్నారు.

కాలేజీ క్రీడలకు నెలవు..

మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్స్‌లో వివిధ క్రీడలు ఆడుకునేందుకు విశాలమైన ఆటస్థలాలు, రవాణా సౌకర్యం, వైద్య సదుపాయం, పార్కింగ్, జిమ్, ఇండోర్ గేమ్స్, క్రికెట్ స్టేడియం ఉన్నాయి. ప్రతియేటా పలు సాంస్కృతిక కార్యక్రమాలను సైతం కళాశాల ఆధ్వరక్యంలో నిర్వహిస్తూ వస్తున్నారు. ఇటీవల ప్రపంచస్థాయి కామన్‌వెల్త్ బాక్సింగ్ క్రీడల్లో రెండుసార్లు వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచిన గోల్డ్ మెడలిస్ట్ నిఖత్ జరీన్ ఈ కళాశాల స్టూడెంట్ కావడం విశేషం.



మర్రి లక్ష్మణ్ రెడ్డి,
చైర్మెన్, ఎంఎల్ఆర్‌జీఐ



మర్రి రాజశేఖర్‌రెడ్డి,
సెక్రటరీ, ఎంఎల్ఆర్‌జీఐ

కోర్సుల వివరాలు ఇలా..

బీటెక్‌లో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ (ఏరో), సివిల్, సీఎస్ఈ (డేటా సైన్స్), ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, సీఎస్ఈ (సైబర్ సెక్యూరిటీ) ఉన్నాయి. వీటితో పాటు ఎంటెక్ కోర్సుల్లో ఏరోస్పేస్ ఇంజనీరింగ్, క్యాడ్/క్యామ్, సీఎస్ఈ, డిజిటల్ సిస్టమ్స్ అండ్ కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్, ఈఎస్, ఎస్ఈ, టీఈతో పాటు ఫార్మా ఎంబీఏ కోర్సులను అందిస్తోంది.

ప్రాంగణ నియామకాల్లో ముందంజ

మర్రి లక్ష్మణ్‌రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను ఏర్పాటు చేసిన అనతి కాలంలోనే ప్రాంగణ నియామకాల్లో ముందు వరుసలో నిలుస్తూ వస్తోంది. ప్రతియేటా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సాధించడంలో మెరుగు చూపుతూ వస్తోంది. ఏటా నిర్వహించే ప్రాంగణ మౌఖిక పరీక్షలో మర్రి లక్ష్మణ్ రెడ్డి కళాశాల విద్యార్థులు 1275 ప్లస్ కుపైగా ఉద్యోగాలు సాధిస్తున్నారు. దేశ విదేశాల్లో నెలకొన్న పెద్ద కంపెనీల్లో వేలాది మంది ఈ కాలేజీ విద్యార్థులే పని చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ఇంజనీరింగ్ విద్యలో ప్రతి ఏడాదీ రారాజుగా నిలవడంలో సంస్థ వ్యవస్థాపకులు, చైర్మెన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, కార్యదర్శి మర్రి రాజశేఖర్‌రెడ్డి, సెక్రెటరీగా మర్రి శ్రేయారెడ్డి కీలకంగా వ్యవహరించడంతోపాటు డాక్టర్ కె.శ్రీనివాస్‌రావు (ప్రిన్సిపాల్, ఎంఎల్ఆర్ఐటీ), పి.శ్రీధర్ (డైరెక్టర్, మర్రి లక్ష్మణరెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్), డాక్టర్ ఎన్.జ్యోతి (ప్రిన్సిపాల్, ఎంఎల్ఆర్ఐపీ) కాలేజీని ముందంజలో నిలుపడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారు.

నాణ్యమైన విద్యకు కేరాఫ్ 'సీఎంఆర్'

- ప్లేస్‌మెంట్లలో 'సీఎంఆర్' విద్యాసంస్థలు అగ్రగామి
- పలు దిగ్గజ సంస్థలతో ఎంఓయూ
- అత్యధిక ప్యాకేజీ రూ.58 లక్షలు
- 22 ఏండ్ల అపార అనుభవం
- 75 ఎకరాల్లో సువిశాలమైన ప్రాంగణం
- నాణ్యమైన విద్యతో పాటు సకల సౌకర్యాలు
- వరల్డ్ క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంజినీరింగ్ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తూ.. ఉద్యోగ కల్పనకు కేరాఫ్‌గా నిలుస్తున్నాయి 'సీఎంఆర్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలు. ఇంజినీరింగ్ విద్యలోనే నూతన ఒరవడితో ముందుకు దూసుకెళ్తున్నాయి. విజ్ఞానానికి, విద్యా సంపదకు నెలవైన 'సీఎంఆర్' గ్రూప్స్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్, మేడ్చల్ నియోజకవర్గం కండ్లకోయలో 75 ఎకరాల సువిశాలమైన ప్రాంగణంలో ఆహ్లాదాన్నిచ్చే వాతావరణంలో 2002లో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే, ఫౌండర్ చైర్మెన్, చామకూర మల్లారెడ్డి స్థాపించారు. ఈ సంస్థకి మల్లారెడ్డితో పాటు వారి సోదరులు వైస్ చైర్మెన్‌గా చామకూర నర్సింహారెడ్డి, చైర్మెన్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్‌గా చామకూర గోపాల్‌రెడ్డి సౌజన్యంతో కొనసాగుతోంది. అనతి కాలంలోనే విద్యారంగంలో పేరు ప్రతిష్టలు గడించిన ఈ సంస్థ పరిధిలో ఐదు కాలేజీలు, మెడికల్ సైన్సెస్ ఉన్నాయి. 2002లో సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, 2005లో సీఎంఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలేజీ, 2005లో సీఎంఆర్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ, 2009లో సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్, 2010లో సీఎంఆర్ ఇంజినీరింగ్ కాలేజీలను నెలకొల్పారు. సీఎంఆర్ విద్యాసంస్థలు 22 ఏండ్లుగా విద్యారంగంలో సంచలనాలను సృష్టిస్తూ అగ్రగామిగా పేరు గడించాయి. ఇక్కడ విద్యనభ్యసించిన విద్యార్థులకు గతేడాది ప్రాంగణ నియామకాల్లో అత్యధికంగా రూ.58 లక్షల ప్యాకేజీ పొందడం విశేషం. కళాశాలలో ఏడాది యావరేజీగా రూ.6 లక్షలకు తగ్గకుండా ప్యాకేజీ దక్కడం గొప్ప విశేషం. ఈ కళాశాలలో చదివిన వారిలో 25వేలకు పైగా విద్యార్థులు పలు కంపెనీల్లో ఉద్యోగావకాశాలు పొందుకున్నారు. 2023-24లో 2,500 మంది ప్లేస్‌మెంట్స్ పొందారు. సీఎంఆర్ గ్రూప్ ఆఫ్ కళాశాలలో 30 వేలకు పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. సీఎంఆర్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్‌ను ప్రారంభించి పేద విద్యార్థులు, ప్రజలకు ఖరీదైన వైద్యం ఉచితంగా అందిస్తున్నారు. ఇక్కడ పట్టా పుచ్చుకున్న వారిలో చాలామంది వివిధ పారిశ్రామిక, ఐటీ రంగాలతో పాటు, ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. మరికొందరు విదేశాల్లో స్థిరపడ్డారు.



సీహెచ్ మల్లారెడ్డి, ఫౌండర్ చైర్మెన్, సీఎంఆర్‌జీఐ



సీహెచ్ నర్సింహారెడ్డి, వైస్ చైర్మెన్, సీఎంఆర్‌జీఐ,



సీహెచ్ గోపాల్ రెడ్డి, చైర్మెన్ సీఎంఆర్ఐజీ

సీఎంఆర్ గ్రూప్ అందించే కోర్సులు

ఇంజినీరింగ్, మెడికల్ సైన్స్, బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంబీబీఎస్, ఫార్మసీ, ఫిజియోథెరపీ, బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ ఎంఎల్టీ, బీఎస్సీ అనస్థీషియా టెక్నాలజీ, న్యూరో సైన్స్ టెక్నాలజీ, క్రిటికల్ కేర్ టెక్నాలజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. యూజీసీ అటానమస్, ఎన్బీఏ, న్యాక్ గుర్తింపు పొందింది. ఇందులో విద్యనభ్యసించేందుకు దేశ విదేశాల నుంచి ప్రతి ఏటా వేలాది మంది విద్యార్థులు వస్తుంటారు. ఇక్కడున్న ఫ్యాకల్టీ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు చేస్తున్న కృషి అమోఘం. స్టూడెంట్స్, సిబ్బంది, ఫ్యాకల్టీ క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్నారు. సామాజిక, సేవా కార్యక్రమాలతో పాటు అన్ని రంగాల్లోనూ కళాశాల విద్యార్థులు రాణిస్తున్నారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులు మానవతా ధృక్పథంతో బ్లడ్ డొనేషన్ కార్యక్రమాల్లో పాల్గొని సమాజానికి బాసటగా నిలుస్తున్నారు.

నాణ్యమైన విద్య, ఉద్యోగావకాశాలు

నైపుణ్యత కలిగి కాంపిటీషన్లను తట్టుకుని నిలబడే శక్తి సామర్థ్యాలను ఇక్కడ విద్యార్థులకు అందిస్తున్నారు. సమర్థులైన ఇంజినీర్లను తీర్చిదిద్ది సమాజంలో వారు ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు బాటలు వేస్తున్నారు. కేవలం 22 ఏండ్ల కాలంలోనే దాదాపు 25 వేలకు పైగా ప్లేస్‌మెంట్స్‌తో అత్యధికంగా రూ.58 లక్షల ప్యాకేజీతో అవకాశాలు కల్పించిన ఏకైక విద్యాసంస్థ సీఎంఆర్ గ్రూప్స్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్ అనే చెప్పాలి. బెస్ట్ ప్లేస్‌మెంట్ అవార్డును సైతం సొంతం చేసుకున్నారు. ఐదు కళాశాలలకు యూజీఎస్సీ అటానమస్ ఎస్ఆర్ఎఫ్ గుర్తింపు లభించింది. ఏటా వెలువడే ఇంజినీరింగ్, ఎంబీఏ, ఫార్మసీ ఫలితాల్లో సీఎంఆర్ఎఫ్ విద్యాసంస్థలు సత్తా చాటుతున్నాయి. ఉన్నత చదువుతో చక్కటి విలువలు కలిగిన ఫ్యాకల్టీతో విద్యార్థులకు నాణ్యమైన, ఉన్నత ప్రమాణాలు కలిగిన చదువులను అందించడం ద్వారా, ఇక్కడి విద్యార్థులు చక్కటి అవకాశాలను సొంతం చేసుకుంటున్నారు. విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా వారిని ప్రోత్సహిస్తూ ఇంజినీరింగ్ రంగంలో ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేయడంతోపాటు విద్యారంగంలో ఉత్తమ ఫలితాలు సాధించడంలో సీఎంఆర్ గ్రూప్స్ ముందంజలో ఉంటున్నాయి.

అధునాతన ప్రయోగశాలలు

ఈ కళాశాలలో అధునాతన సౌకర్యాలు కలిగిన ప్రయోగశాలలు విద్యార్థులు ఇంజినీరింగ్‌లో ప్రత్యేక సత్తా చాటేందుకు ఎంతో దోహదపడుతున్నాయి. విశాలమైన క్రీడా స్థలాలు, గ్రంథాలయాలు, కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్ వంటి సౌకర్యాలతోపాటు సెమినార్ల కళాశాలలో ఉన్నాయి. ప్రమాణాలు కలిగిన చదువులను అందించడం ద్వారా, ఇక్కడి విద్యార్థులు చక్కటి అవకాశాలను సొంతం చేసుకుంటున్నారు. విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా వారిని ప్రోత్సహిస్తూ ఇంజినీరింగ్ రంగంలో ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేయడంతోపాటు విద్యారంగంలో ఉత్తమ ఫలితాలు సాధించడంలో సీఎంఆర్ గ్రూప్స్ ముందు వరుసలో ఉంటోంది. అధునాతన సౌకర్యాలు, ప్రయోగశాలలు విద్యార్థులు ఇంజినీరింగ్‌లో ప్రత్యేక సత్తా చాటేందుకు ఎంతో దోహదపడుతున్నాయి. విశాలమైన క్రీడా స్థలాలు, గ్రంథాలయాలు, కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్ వంటి సౌకర్యాలతోపాటు సెమినార్ల నిర్వాహణకు ప్రత్యేక హాళ్లను ఏర్పాటు చేశారు.

కళాశాల ప్రత్యేకతలు

1. అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ, సువిశాల క్యాంపస్
2. క్యాంపస్ ప్లేస్‌మెంట్, ఇంజినీరింగ్‌లో రాణించిన వారికి ప్రత్యేక ప్రోత్సాహం
3. విద్యార్థుల్లో నైపుణ్యతను పెంపొందించడం
4. విద్యార్థులకు ప్లేస్‌మెంట్‌లలో సపోర్టు ఇవ్వడం
5. నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం
6. ఇంజినీరింగ్ రంగంలో ఉజ్వల భవిష్యత్‌కు పునాది
7. విద్యారంగంలో ఉత్తమ ఫలితాలతో ముందుకు
8. సులభమైన రవాణా సౌకర్యం
9. 24 గంటలు వైద్య సదుపాయం
10. విశాలమైన తరగతి గదులు

4

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

గురువారం | జూలై 11, 2024 | www.navatelangana.com

ప్రయివేట్ విద్యా సంస్థల ఫీజు దోపిడీలను అరికట్టాలి

నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రయివేట్ విద్యాసంస్థల అడ్డగోలు ఆగడాలు ఫీజు దోపిడీలను అరికట్టాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్ట బబ్లు గౌడ్ డిమాండ్ చేశారు. విద్యా విధానాలకు తూట్లు పొడుస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై బుధవారం పత్రిక ప్రకటన ద్వారా మండిపడ్డారు. ఈ సందర్భంగా బబ్లు గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రయివేట్ విద్యాసంస్థలు నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. జీవో నెంబర్ వన్ తుంగలో తొక్కుతూ అధిక ఫీజులు పుస్తకాలు యూనిఫాంలో పేరిట వ్యాపారాలు కొనసాగిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న విద్యాశాఖ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం రూపొందించిన చట్టాలు కార్పొరేట్ స్కూళ్లకు దాసోహం అయిపోతున్నాయని తెలిపారు. కార్పొరేట్ విద్యా సంస్థల ధనదాహానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఏమి చేయాలో తెలియని దిక్కుతోచని స్థితిలో ఆవేదనకు గురవుతున్నారన్నారు. విద్యా సంస్థలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని నిబంధనలను పాటించని విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలన్నారు.

ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు గడువు పొడగింపు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

భాషా, సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం, సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ సంయుక్త ఆధ్వర్యంలో 'ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సినిమాటోగ్రఫీ' రంగాల్లో ఆరు నెలల (ఆఫ్ లైన్, ఆన్ లైన్) ఉచిత డిప్లొమా కోర్సు దరఖాస్తు తేదీ ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ చైర్మన్ ఎం.సి.శేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోటోగ్రఫీ అభిరుచి గల వారు లేదా వృత్తిగా స్వీకరించే వారికి ప్రాథమిక ఫోటోగ్రఫీతో పాటు పిక్టోరియల్ షూటింగ్ నైపుణ్యాలు, ఆధునాతన సాంకేతికతలు, కంపొజిషన్, లైటింగ్, ఫ్రేమ్మింగ్, పోసింగ్ లలో అనుభవం కలిగిన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.ఆరు నెలల పాటు ఈ డిప్లొమా కోర్స్ శిక్షణ తరగతులు హైదరాబాద్, రవీంద్రభారతిలో నిర్వహించబడుతాయని, ఆన్‌లైన్‌లో శిక్షణ పొందే వారు తప్పకుండ ప్రాక్టికల్స్‌కు హాజరు కావాల్సిటుందని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ ఫోన్ నెంబర్లలో 8008021075, 7095692175 ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల లోపు సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని, వెబ్ సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే వారు https://sapindia.org/free-workshops లింక్ ద్వారా చేసుకోగలరని తెలిపారు.

జీవవైవిధ్యానికి రక్ష వన మహోత్సవం

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

నగరాలు పచ్చగా ఉండేందుకు, ఆహ్లాదకర వాతావరణం అంతటా విస్తరించేలా చెట్లను నాటాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం వన వృక్షం మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శివం రోడ్డులో ఏటీఐలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డితో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ.. మొక్కలను నాటడం వల్ల భవిష్యత్ తరానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సత్ఫలితాలను ఇస్తుందన్నారు. మొక్కలు ఎక్కువగా పెంచాలని నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించానని అందులో భాగంగా వృక్షసంపదను పెంచేందుకు పట్టణాలు, నగరాలు సైతం పచ్చగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాకాల సీజన్‌లో కోట్లాది మొక్కలు నాటే కార్యక్రమాన్ని సామూహికంగా ఒక మహా యజ్ఞంలా నాటాలని దాని పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోర శ్రీరాములు ముదిరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు దంత పరీక్షలు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



విద్యార్థులు దంతలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ దంత వైద్య కళాశాల అండ్ ఆస్పత్రి డాక్టర్ జె.శశికళ సూచించారు. బుధవారం ప్రభుత్వ దంత వైద్య కళాశాల అండ్ పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్ విభాగం ఆధ్వర్యంలో నాంపల్లిలోని మౌలానా ఆజాద్ మెమోరియల్ ప్రభుత్వ మోడల్ జూనియర్ బాలికల కళాశాలలో దంత ఓరల్ స్క్రీనింగ్ ట్రీట్మెంట్ క్యాంపు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 300 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శశికళ మాట్లాడుతూ.. విద్యార్థులకు దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతిరోజు రెండుసార్లు బ్రష్ చేసుకోవాలని సూచించారు. దంతాల సమస్యలు ఉన్నవారు అఫ్జల్ గంజ్ లోని ఉస్మానియా మెడికల్ దంత వైద్య కళాశాల అండ్ ఆస్పత్రికి రావచ్చు అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.దుర్గా, లైబ్రరియన్ రీఛాడ్ విజే కర్, డా.ట్వింకిల్ తివారి, డా. జేమియా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బల్కంపేట అమ్మవారికి బంగారు బోనం



నవతెలంగాణ చంద్రాయణగుట్ట

ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలలో భాగంగా బుధవారం బల్కంపేట ఎల్లమ్మ తల్లికి బంగారు బోనంతో పాటు వడిబియ్యం, పట్టు వస్త్రాలు సమర్పించారు. భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ చైర్మెన్ గాజుల అంజయ్య సారథ్యంలో ఈసారి జరుగుతున్న బోనాలలో భాగంగా ఇప్పటికే నగరంలోని గోల్కొండ జగదాంబ అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు. మీరాలమ్మండి మహా కాళేశ్వర దేవాలయంలో పూజలు నిర్వహించి భజాభజంత్రీలతో పోతరాజుల వీరంగాలతో జోగిని నీషా క్రాంతి బోనం ఎత్తుకొని నృత్యం చేస్తూ మీరాల మండి నుంచి బయలుదేరి బల్కంపేటకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ చైర్మెన్ గాజుల అంజయ్య, బేల బంగారు మైసమ్మ గుడి చైర్మెన్ మధు యాదవ్, కోటయ్య, వెంకటేష్, పోటేల్ సదానంద్ యాదవ్, మధుసూదన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

బీజేపీ ప్రభుత్వం కార్మికుల వ్యతిరేకంగా తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ చాంద్రాయణగుట్ట జోన్ కార్యదర్శి ఎస్. కిషన్, కృష్ణ, గౌస్‌లు డిమాండ్ చేశారు. చాంద్రాయణగుట్ట జోన్ సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల కోర్కెల దినం సందర్భంగా నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం తీసుకువస్తున్న 4లేబర్ కోర్డ్ రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం అమలు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు పెంచి, పండుగ, ఆదివారం సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల కార్మికులతో మమేకమై ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కాంట్రాక్టు ఉద్యోగులు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్‌లు తదితరులున్నారు.




కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసి, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని మెహిదీపట్నంలో డిమాండ్స్ డే సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు సి.మల్లేష్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. నవతెలంగాణ మెహిదీపట్నం

ఆ మూడు ప్రమాణాలు ఉన్న కళాశాలలనే ఎంచుకోండి

ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పైడిమర్రి చంద్రశేఖర్



ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ కోర్సుల్లో చేరే విద్యార్థులు యూజీసీ అటానామి, న్యాక్ గ్రేడ్, ఎన్‌బీఏ అక్రిడిటేషన్ గుర్తింపు పొందిన కళాశాలల్లో చేరాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.పైడిమర్రి. చంద్రశేఖర్ సూచించారు. వాటికే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, అక్కడ ప్రమాణాలతో పాటు అధ్యాపకురాలు, లేబరేటరీ సదుపాయాలు ఉంటాయన్నారు.



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.పైడిమర్రి. చంద్రశేఖర్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూ..

నవతెలంగాణ : ఎలాంటి గ్రూప్ ఎన్నుకుంటే బాగుంటుంది?

ప్రిన్సిపాల్ : విద్యార్థులు గ్రూప్ ఎంపిక కంటే కళాశాలలో సౌకర్యాలు, అధ్యాపకులు, ఇంటెన్షిప్ సదుపాయాలు ఉన్న గ్రూప్స్‌ను ఎంచుకోవాలి. ఇంజనీరింగ్ గ్రూప్స్ అన్ని కోర్సుల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. విషయ పరిజ్ఞానం ఉంటే అదే స్థాయిలో వేతనాలు ఉన్నాయి.

నవతెలంగాణ : నేడు కంప్యూటర్ సైన్స్‌కు డిమాండ్, ఆదరణ లభిస్తోంది, దానికి గల కారణాలు ఏమిటి?

ప్రిన్సిపాల్: ఐటీ విప్లవం వల్ల ఉపాధి అవకాశాలు నేషనల్ మల్టీనేషనల్ కంపెనీల్లో అవకాశాలు సంవృద్ధిగా లభిస్తున్నాయి. విద్యార్థుల్లో ప్రోగ్రామింగ్ నైపుణ్యాలు ఉంటే త్వరలోనే ఉద్యోగాలు వస్తాయి. దీనిలో ఉపాధి అవకాశాలు రెట్టింపు స్థాయిలో ఉండటం వల్ల విద్యార్థులు మొగ్గు చూపుతున్నారు. తల్లిదండ్రులు ఆసక్తి చూపడంతో పాటుగా ప్రోత్సాహం ఇస్తున్నారు.

నవతెలంగాణ : ఓయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలాంటి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి.?

ప్రిన్సిపాల్ : కంప్యూటర్ సైన్స్, ఐటీ సెక్టార్‌లో ఉద్యోగాలు దొరుకుతాయి. మ్యానిఫ్యాక్చరింగ్, డిజైనింగ్ కంపెనీల్లో ఉద్యోగా లు సంవృద్ధిగా లభిస్తున్నాయి. అదనంగా కంప్యూటర్ మైనర్ ప్రోగ్రాం చేసుకోవచ్చు. కొత్తగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీస్, అండ్ ఇన్స్యూరెన్స్‌లో మైనర్ ప్రోగ్రాంను 2024 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నాం. దీని వలన పేరు ప్రఖ్యాతులు కలిగిన బ్యాంకింగ్ సంస్థల ఆధ్వర్యంలో ఈ మైనర్ ప్రోగ్రాం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన ఇంజనీరింగ్ కళాశాలలో ఆఫర్ చేస్తున్నాం. దీని వలన బ్యాంకింగ్ సంస్థల్లో విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించిన మైనింగ్ ఇంజనీరింగ్ విభాగంలో కోర్సులు అభ్యసించి గేట్ అర్హత ఉంటే ప్రభుత్వ అండ్ ప్రయివేట్ సెక్టార్‌లో ఉద్యోగాలు పుష్కలంగా ఉన్నాయి. వీటికి ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా లాంటి దేశాల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి.

నవతెలంగాణ : ఓయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవలే 2023సం. నుండి ప్రారంభించిన బీఈ ఫర్ వర్కింగ్ ప్రొఫెషనల్స్ వివరాలు చెప్పగలరు?

ప్రిన్సిపాల్ : ఏఐసీటీఈ 2023 నుండి బీఈ ప్రోగ్రాం ఫర్ వర్కింగ్ ప్రొపెషనల్స్ ప్రారంభించడానికి అనుమతి ఇచ్చింది. ఇది 4 ప్రోగ్రాం, సివిల్ ఇంజనీరింగ్, మెకానిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్‌తో పాటుగా ఏఐయంఎల్ ప్రోగ్రాం ఆఫర్ చేస్తున్నారు. డిప్లొమా పూర్తి చేసి ఉద్యోగాలు చేస్తున్న ఎంతో మంది అభ్యర్థుల నుండిఅనూహ్యంగా స్పందన వస్తుంది.

నవతెలంగాణ : కన్వెన్షనల్ బ్రాంచ్‌లలో అవకాశాలు ఎలా ఉన్నాయి?

ప్రిన్సిపాల్ : అన్ని ప్రముఖ కళాశాలలో కన్వెన్షనల్ బ్రాంచ్‌లలో సివిల్ ఇంజనీరింగ్, మెకానిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అభ్యర్థులు గేట్ అర్హత ఉంటే పబ్లిక్ సెక్టార్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు తప్పనిసరి దొరుకుతున్నాయి. ఏఐసీటీఈ ఇటీవలే ఈ బ్రాంచ్‌లలో చేరే విద్యార్థులకు ప్రోత్సాహంగా స్కాలర్ షిప్స్ ఇస్తుందన్నారు. కోర్ సెక్టార్‌లలో ఉద్యోగ అవకాశాలతో పాటుగా కోడింగ్ అండ్ ఏనాటికల్ స్కిల్స్ ఇంప్రూమెంట్ చేసుకుంటే లేదా మైనర్ ప్రోగ్రాం ఇన్ కంప్యూటర్ సైన్సు, ఐఓటి, లేదా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్స్యూరెన్స్‌లో చేసుకుంటే ఐటీ సెక్టార్‌లో ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

యువ ఇంజినీర్లను తీర్చిదిద్దుతున్న సెయింట్ పీటర్స్



టి.వి. రెడ్డి
సెయింట్ పీటర్స్ కళాశాల సెక్రటరీ

- యూజీసీ అటానమస్‌గా గుర్తింపు
- క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లలో అగ్రగామి
- సువిశాలమైన క్యాంపస్
- ఈ ఏడాది అత్యధిక ప్యాకేజీ రూ. 11 లక్షలు
- కళాశాలలోని 95.63 శాతం విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్
- వన్ ఆఫ్ ది టాప్ రేటేడ్ ఇంజనీరింగ్ కాలేజీ
- సెయింట్ పీటర్స్ ఎంసెట్ కోడ్ SPEC

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంజినీరింగ్ విద్యలో అగ్రగామిగా నిలుస్తూ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల. దూలపల్లి మైసమ్మగూడలో ఉన్న ఈ క్యాంపస్ ఇంజినీరింగ్ విద్యార్థుల ఉజ్వల భవితకు కేరాఫ్‌గా నిలుస్తోంది. కళాశాల యూజీసీ అటానమస్ కళాశాలగా అవతరిం చింది. ఈ కళాశాలకు సెక్రటరీగా టి.వి. రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్‌గా సరోజారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్‌గా అనురాగ్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ప్రిన్సిపాల్‌గా డా. కే. శ్రీలత ఉన్నారు.

కార్పొరేట్ ప్రపంచానికి అనుగుణంగా అవకాశాల కల్పనకు మార్గంగా సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల నిలుస్తోంది. హైలీ క్వాలిఫైడ్ అండ్ ఎక్స్‌పీరియన్స్ ఫ్యాకల్టీ ఉన్నారు.10 ఎకరాలలో కళాశాల నిర్మితమైంది. వైఫై సౌకర్యం, ఆధునిక సాంకేతికతకు నిలయంగా ఉంది. ప్రపంచవ్యాప్త ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. డిజిటలైజ్డ్ క్లాస్ రూమ్‌లు, లైబ్రరీ ఉన్నాయి. ఆర్అండ్‌డీ ఇంక్యుబేషన్ సెంటర్ ఉంది. ఈ కళాశాల ఎన్‌బీఏ, న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు పొందింది. 80 కేవీ సోలార్ ప్లాంట్ సౌకర్యం కలిగి ఉంది. కాగా తాజాగా కళాశాలలో 95.63 శాతం విద్యార్థులకు ప్రముఖ కంపెనీలలో ప్లేస్‌మెంట్స్ లభించాయి.

కళాశాల అందిస్తున్న కోర్సులు

బీటెక్

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, సీఎస్ఈ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ సీఎస్ఈ(డేటా సైన్స్), సివిల్ ఇంజనీరింగ్, సీఎస్ఈ(సైబర్ సెక్యూరిటీ) ,

ఎంటెక్

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ డేటా సైన్స్, ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్

ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మెన్‌గా జంగా రాఘవరెడ్డి బాధ్యతల స్వీకరణ

● హాజరైన మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



రాష్ట్ర ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మెన్‌గా జంగా రాఘవరెడ్డి బుధవారం హైదరాబాద్, బషీర్ బాగ్ లోని పరిశ్రమ భవన్‌లో అట్టహాసంగా అభిమానుల మధ్య ఆయన బాధ్యతలు స్వీకరించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రేవూరి ఆయనను కుర్చీలో కూర్చోబెట్టి అభినందన లు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో పరిశ్రమ భవన్ కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి మాట్లాడారు ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గా జిల్లాలోని రైతులందరికీ న్యాయం చేశానని, అదే విధంగా బ్యాంకు అభివృద్ధికి కృషి చేశానన్నారు.

కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి



● మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-ముషీరాబాద్

కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. చిక్కడపల్లిలోని అంజయ్య భవన్ కార్మిక శాఖ కార్యాలయంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కనీస వేతనాల మండలి బోర్డు చైర్మెన్‌గా జనక్ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఆయనను మంత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ వారి కష్టనష్టాలు తెలిసిన నాయకునికి ఈ పదవి దక్కడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఆయన ప్రభుత్వానికి, కార్మికులకు వారధిగా ఉంటూ.. ప్రభుత్వానికి మంచి పేరుతో, కార్మికులకు మేలు చేసే విధంగా పని చేయాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకులు సోనియా గాంధీ , రాహుల్ గాంధీ , మల్లికార్జున ఖర్గే , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా చైర్మెన్ పదవులు స్వీకరిస్తున్న అందరికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా కార్మికులు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీవ్ర మానసిక క్షోభ అనుభవించారన్నారు. వారి అభ్యున్నతికి కృషిచేసిన నాయకుడే కరువయ్యాడని తెలిపారు. పదేళ్లుగా కార్మికుల వేతనాలు పెరగలేదు అన్నారు. తనపై నమ్మకంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ పదవి కేటాయించడం సంతోషకరంగా ఉందన్నారు కార్మికుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని కార్మికులకు కనీస వేతనాలు మంజూరయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

మానవ సేవే మాధవ సేవ

● మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా

నవతెలంగాణ-అంబర్‌పేట



మానవ సేవయే మాధవ సేవ అని మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా అన్నారు. వీబీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మడిపడిగ రాజు గుప్త జన్మదినం సందర్భంగా బుధవారం నగరంలోని కాచిగూడతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో పేద ప్రజల కోసం నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. వీబీజీ ఫౌండేషన్ టీమ్ సభ్యులు ఐకమత్యంతో చేస్తున్న సామాజిక సేవాల కార్యక్రమాలు బేషుగ్గా ఉన్నాయని అభినందించారు. ఈ సందర్భంగా లక్షల విలువ చేసే వికలాంగులకు వీల్ చైర్లు, ఒంటరి మహిళలకు కుట్టు మిషన్లు, నిరుపేదలకు బట్ట లు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పుస్తకాలు, స్కూల్ ఫీజులు, పేద మహిళలు వ్యాపారం చేసుకోవడానికి గ్రైండర్స్ అందజేశారు. వేల మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు రక్తదానం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నేత చీకోటి ప్రవీణ్, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, బండారు సుబ్బారావు, టిఎస్వీ ప్రసాద్, ఇమ్మడి రమేష్, రాజేష్, బొగ్గరి శివ, తెలంగాణ, ఏపీ, తమిళ నాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వీబీజీ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొని పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభించడం తగదు

● నిరసనలో సీఐటీయు సౌత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-ధూల్‌పేట్



కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభించడం ప్రభుత్వాలకు తగదని సీఐటీయు సౌత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రావణ్ కుమార్ అన్నారు. లేబర్ డిమాండ్స్ డే సందర్భంగా సీఐటీయు గ్రేటర్ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐఎస్ సదన్, సంతోష్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... కేంద్రంలో మూడోసారి మోడీ ప్రభుత్వం వచ్చి కార్మికులకు నష్టదాయకమైనటువంటి నాలుగు చట్టాలు సరికాదన్నారు. కార్మిక సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వమే చట్టాలను హరించే ప్రక్రియలకు పాల్పడటాన్ని ఖండించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు మాసాలు కావొస్తున్నా ఇప్పటికీ కార్మికుల కోసం ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టింది లేదన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సౌత్ జిల్లాలోని చాంద్రాయణగుట్ట, చార్మినార్, యాకుత్‌పూర, మలక్‌పేట్, గోషామాల్ తదితర నియోజకవర్గాలలో జీహెచ్ఎంసీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు, హమాలీ కార్మికులు, ఇతర ప్రతి కార్మిక రంగంలోనూ నిరసన కార్యక్రమాలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని లేకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు, జి.కిషన్, జీహెచ్ఎంసీ వర్కర్స్ యూని యన్ జిల్లా అధ్యక్షురాలు జి.యాదమ్మ, కిష్టమ్మ, లాలమ్మ, లక్ష్మయ్య వివిధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

'చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి'



● కేంద్రం చేపట్టబోయే జనాభా గణనలో బీసీ కులగణన చేపట్టాలి

● బీసీ మేధో మదన సదస్సులో ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాజ్య సభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంత రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 28 బీసీ, 36 కుల, 48 ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో 'బీసీ మేధో మదన సదస్సు'ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనాభా గణనలో బీసీ కుల గణన చేపట్టాలని, పంచాయతీరాజ్ సంస్థలో బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుండి 52 శాతానికి పెంచాలని, ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, అసెంబ్లీ-పార్లమెంట్ సీట్లను 100 శాతం పెంచాలని, ఇలా పెంచిన సీట్లను ఇంత వరకు అసెంబ్లీ-పార్లమెంట్ గడప తొక్కని బీసీ కులాల వారికి నామినేటెడ్ పద్ధతిపై ఆంగ్లో-ఇండియన్లకు ఇచ్చిన మాదిరిగా నామినేట్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీల అభివృద్ధికి విద్యా అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలన్నారు.

ప్రత్యేకంగా కేంద్ర స్థాయిలో స్కాలర్ షిప్‌లు, ఫీజు రియంబర్స్ మెంట్, ఉపాధి రంగంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాల ని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బీసీలకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి 'బీసీ యాక్టు'ను తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం, కేంద్రంలో విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బీసీల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతానికి పెంచాలన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర స్థాయిలో రెండు లక్షల కోట్ల బడ్జెట్ తో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని డిమాం డ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, బీసీ యువజన సంఘం రాష్ట్ర నాయకులు అనంతయ్య, రాందేవ్, జిల్లపల్లి అంజి, రామ కృష్ణ, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గొరిగె మల్లేష్, ఎర్ర సత్యనారాయణ, మట్ట జయంతి తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

● సీఐటీయు గోషామహల్ జోన్ కన్వీనర్ కె. జంగయ్య

నవతెలంగాణ-ధూల్‌పేట్



హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయు గోషామహల్ జోన్ కన్వీనర్ కె. జంగయ్య డిమాండ్ చేశారు. జూలై 10న కార్మికుల డిమాండ్స్ డే, కోర్కెల దినం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ముక్తార్ గంజ్ మహరాజ్ గంజ్, హమాలీ కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై ఆయన మాట్లాడుతూ.. 55 ఏండ్లు నిండిన హమాలీ కార్మికులకు నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని, అర్హులైన కార్మికులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముక్తార్ గంజ్ మహరాజ్ గంజ్ దాల్ మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.చెన్నయ్య, ఆర్.సాయిలు, ఉపాధ్యక్షులు పి. కుర్మయ్య, కమిటీ సభ్యులు సంతోష్ , సిద్దులు, బాల్ రాజు, ట్రాన్స్ పోర్ట్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయ కులు హన్మంతు, డి.భీమయ్య, తాయప్ప, మోహన్, వెంకటేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-ధూల్‌పేట్

జూలై 10 కార్మికుల డిమాండ్స్ డే కార్మికుల కోర్కెల దినం సందర్భంగా హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్‌ఓకు సీఐటీయు గోషామహల్ జోన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కె. జంగయ్య, పి.చెన్నయ్య, ఆర్.సాయిలు, పి.కుర్మయ్య, డి. భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రిని కలిసిన రిటైర్డ్ బొగ్గు ఉద్యోగులు



నవతెలంగాణ-కంటోన్మెంట్

రిటైర్డ్ బొగ్గు ఉద్యోగులు బుధవారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని కలిశారు. హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిసి పెన్షన్ పెంచాలని కోరారు. బొగ్గు ఉద్యోగులు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రాంచందర్‌రావు, అఖిల భారత పెన్షన్ అసోసియేషన్ ఉద్యోగుల కన్వీనర్ పికే సింగ్ రాథోర్ అధ్యక్షతన కేంద్రమంత్రిని కలిసి రెండు వినతి పత్రాలు చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు .ఇటీవలనే సింగరేణి రిటైర్డ్ డైరెక్టర్ దత్తాత్రేయలు ఈ విషయంపై కలిశారని త్వరలోనే సంబంధిత అధికారులతో చర్చించి పెన్షన్ పెంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినారు ఇచ్చారు. సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి మేడూరి విజయ బాబు తదితరులు పాల్గొన్నారు

తార్నాక డివిజన్‌లో ప్రజా పాలన

- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్ లోని లాలాపేట కార్యాలయంలో బుధవారం నుంచి ప్రతీ రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4గంటలకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజా పాలనా కార్యక్రమంలో పాల్గొనున్నారని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డివిజన్ ప్రజలందరూ ఏవైనా సమస్యలుంటే ఫిర్యాదు చేయగలరని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సూచించారు.ప్రజలు అందించే ఫిర్యాదులకు అధికారులు స్పందించి, పరిష్కారం చూపించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకవేళ అధికారులు స్పందించకుంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.



టీఎస్‌పీ విద్యార్థి నాయకులు అరెస్ట్

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు వీసీలను నియమించాలని డిమాండ్ డిమాండ్‌తో చలో కోదండరాం ఇల్లు ముట్టడి కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆర్ట్స్ కాలేజ్ నుండి తార్నాకలోని కోదండరాం నివాసానికి ముట్టడి కోసం తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ విద్యార్థి నాయకులు బయల్దేరేందుకు యత్నించగా ఓయూ పోలీసులు ముందస్తు అరెస్టు చేసి ఓయూ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. టీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ కుమార్ తో పాటు మరో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. యూనివర్సిటీల వీసీల నియామకంలో సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకునేలా ప్రొఫెసర్ కోదండరాం ఒత్తిడి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. యూనివర్సిటీలకు వీసీలు లేనందున పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని.. పది రోజులలో వీసీలను నియమించకుంటే రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల బంద్ పాటిస్తామని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో బారి అశోక్ కుమార్, వెంపటి సురేష్, నూకల పాల్గొన్నారు.

బ్రాహ్మణ బస్తీలో పర్యటించిన కార్పొరేటర్

నవతెలంగాణ-ఓయూ

స్థానికుల ఫిర్యాదు మేరకు సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ బుధవారం బ్రాహ్మణ బస్తీలో అధికారులతో కలిసి పర్యటించారు. తాగునీరు కలుషితం అవుతుందని, లో ప్రెజర్‌లో వాటర్ వస్తోందని స్థానికులు తెలుపగా సమస్యను వెంటనే పరిష్కరించాలని వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రియాంకను కార్పొరేటర్ ఆదేశించారు. నూతన సీసీ రోడ్డు వేయాలని స్థానికులు కోరగా జీహెచ్ఎంసీ అధికారులతో కార్పొరేటర్ ఫోన్‌లో మాట్లాడి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రియాంక వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్,స్థానికులు పాల్గొన్నారు



వాణిజ్య విభాగం 2024 పోస్టర్స్ విడుదల

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల పరిధిలోని కామర్స్ పీజీ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ఓయూ వాణిజ్య శాస్త్ర విభాగం అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అన్ని యూనివర్సిటీల పరిధిలోని ఎం.కామ్ విద్యార్థులు వివిధ అంశాల్లో తమ ప్రతిభను, నైపుణ్యాన్ని చాటుకునేందుకు వీలుగా కామర్స్ డిపార్ట్‌మెంట్ 'వాణిజ్య 2024' పేరుతో తెలంగాణ కామర్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ మీట్ నిర్వహించేందుకు సిద్ధమైంది. అంతర్ విశ్వవిద్యా లయ స్థాయిలో ఈ నెల 19, 20 తేదీల్లో ఈ పోటీలు జరగనున్నాయి.ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి.లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. రాష్ట్రంలోని ఉత్సాహవంతులైన ఎం.కామ్ విద్యార్థుల్లో దాగి ఉన్న వాణిజ్యరంగ మెలకువలు, ప్రతిభను చాటుకునేందుకు ఈ పోటీలు వేదికగా నిలుస్తాయని తెలిపారు. ఆరోగ్యక రమైన పోటీ, స్నేహపూర్వక వాతావరణంలో విద్యార్థులు తమ సత్తా చాటేందుకు వీలుగా వాణిజ్య 2024 సంవత్సరంలో వివిధ రకాల ఈవెంట్స్ ఉంటాయని చెప్పారు. పోటీలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకునేందుకు, సందేహాలు నివత్తి చేసుకునేందుకు విద్యార్థులు ఎషీబ-ఋఅఆయఋ2024ఏ ప్రఘుఅశ్రీ.ఎశీఎకు మెయిల్ చేసి తెలుసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఓయూ వీసీ ఓఎస్‌డీ ప్రొ. బి.రెడ్యా నాయక్, కామర్స్ ఫ్యాకల్టీ డీన్ ప్రొ. ఎం.గంగధర్, హెడ్ ప్రొ.దాసరి. చెన్నప్ప, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్ ప్రొ. కష్ణ చైతన్య, ప్రోగ్రామ్ కన్వీనర్ ప్రొ. ఐ.శేఖర్, ఫ్యాకల్టీ సైన్సెస్ డీన్ ప్రొ. కరుణ సాగర్, ఆర్ట్స్ ఫ్యాకల్టీ డీన్ ప్రొ. తలత్ సుల్తానా, మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ వెంకటయ్య, ప్రొ. జి.నరేశ్ రెడ్డి, ప్రొ. ఎ.పాట్రిక్, డాక్టర్ రామేశ్వర్ పాల్గొన్నారు.



హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

మార్బుల్ హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, శ్రీనగర్ కాలనీలోని మార్బుల్ కార్మికులతో కలిసి సిఐటియు హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి అశోక్ పాల్గొని భారీ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, మార్బుల్ హమాలీ కార్మికులకు వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, వారికి సంక్షేమ పథకాలు పట్టణ ఉపాధి హామీ పథకం కల్పించాలని డిమాండ్ చేశారు.శ్రీనగర్ కాలనీలో మార్బుల్ డిపోలలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సరైనటువంటి సౌకర్యాలు లేవు ప్రమాదాలు జరిగితే రక్షణ లేదు. లోడింగ్ అన్లోడింగ్ చేసే సమయంలో బండలు మీద పడి అనేక రకాల గాయాలతో ఇబ్బందులు పడుతున్న రక్షణ లేదు. కావున సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు, కూలి రేట్లు పెంచి ఆరోగ్యం కొరకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ,రాజు కురుమయ్య, లాలు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

సూత్ర ఎగ్జిబిషన్ షురూ

నవతెలంగాణ-బంజారా హిల్స్



ఆధునిక సంప్రదాయ మేళవింపు కలగలిపిన సూత్ర ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్‌ను మిస్ గ్రాండ్ ఇండియా 2022, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర మిస్ యూనివర్స్ డైరెక్టర్ ప్రాచీ నాగ్‌పాల్ బుధవారం బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణలో ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... దేశంలోని అనేక నగరాల మహిళా వ్యాపారవేత్తలు, డిజైనర్లను ఒకే వేదికలో తమ వేలాది రకాల ఉత్పత్తులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ నెల 12 వ తేది వరకు కొనసాగనున్న ప్రదర్శనలో రాఖీ తీజ్ కు పండుగ షాపింగ్ అనుభూతిని కలిగించే ప్రత్యేకమైన ఫ్యాషన్, పండుగ ప్రత్యేక సేకరణలు, భారతీయ దుస్తులు, డిజైనర్, వెస్ట్రన్ వేర్, ఇండియన్ అప్పారెల్, హ్యాండ్లూమ్స్, కాస్ట్యూమ్ అండ్ డిజైనర్ జ్యువెలరీ తో పాటు గృహోపకరణాలు, పాదరక్షలు వంటి వేలాది రకాల ఉత్పత్తులను 'రాఖీ తీజ్' స్పెషల్ ఎడిషన్ లో 70 స్టాల్స్ 25 వేలకు పైగా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నామని సూత్ర నిర్వాహకులు ఉమేష్ తెలిపారు

బల్కాపూర్ నాలా చుట్టూ ప్రహరీ నిర్మించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- షేక్‌పేట్ సక్కుబాయి సొసైటీ నాలాను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

బల్కాపూర్ నాలా, గ్రేవ్ యార్డ్ ఆక్రమణకు గురి కాకుండా ఉండేందుకు నాలా చుట్టు గోడ నిర్మించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం షేక్‌పేట్‌లోని సక్కుబాయి సొసై టీ వద్ద ఉన్న నాలాను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బల్కాపూర్ నాలా, గ్రేవ్ యార్డ్‌ను రక్షించేందుకు నాలా బఫర్ జోన్ వెంట ప్రహరీ నిర్మించాలని అధికారులను ఆదేశిం చారు. జీహెచ్ఎంసీ అధికారులు నాలా వెంట ప్లాంటేషన్, గ్రీనరీతో సుందరీకరణను చేపట్టాలని సూచించారు. 2012 సంవత్సరంలో రెవెన్యూ ద్వారా అప్పగించిన 1700 చదరపు గజాల విస్తీర్ణంలోని గ్రేవ్ యార్డ్ ప్రహరి గోడ నిర్మించాలని తెలిపారు. సక్కుబాయి సొసైటీ ప్లాట్ యజమాని మిస్సర్స్ విసీసీ ద్వారా చెత్త డంప్‌ను సొంత ఖర్చుతో తొలగించాలని, లేకుంటే వారికి నోటీసులు జారీ చేయాల్సిందిగా అధికా రులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ , తహసీల్దార్ అనిత రెడ్డి, జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ సంపత్, ఏఈ కిషోర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

బల్కంపేటలో ఏర్పాట్లపై సమీక్ష

ఆషాడ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న బల్కంపేట రేణుక ఎల్లమ్మ చండీ హెూమం, రథోత్సవము ప్రశాంతంగా జరిగేలా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం బల్కంపేట రేణుక ఎల్లమ్మ దేవస్థానము సందర్శించి చండీ హెూమం, రథోత్సవము కార్యక్రమ ఏర్పాట్లపై పోలీస్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ, వైద్యశాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రథోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, తోపులాటలు జరగకుండా పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షించాలని, అగ్నిమాపక శాఖ అధికారులు ఫైర్ ఇంజన్లు, వైద్య ఆరోగ్యశాఖ అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని, దేవదాయ శాఖ నిరంతరం ఉత్సవాల్లో పరిస్థితిని పర్యవేక్షించాలని, జీహెచ్ఎంసీ అధికారులు దేవస్థాన పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా, రెవెన్యూ శాఖ ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. రథోత్సవ కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ పీఎం, సికింద్రాబాద్ ఆర్డీవో దశరథ్ సింగ్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ జగన్, ఏసీపి వెంకటరమణ, దేవస్థానం ఈవో అంజనా దేవి, తాసిల్దార్ భీమయ్య గౌడ్, ఆర్అండ్‌బీ, దేవదాయ శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట



- ఎమ్మెల్యే శ్రీ గణేష్
- టిమ్స్ హాస్పటల్ పనులు పరిశీలన

నవతెలంగాణ-కంటోన్మెంట్

బొల్లారంలో టిమ్స్ హాస్పిటల్ పనులను బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పరిశీలించారు. ఇంజినీర్లు అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యత పరంగా ఎలాంటి లోపాలు లేకుండా నిర్మాణం చేపట్టాలని ఇంజినీర్లకు సూచించారు వీలైనంత తొందరగా ఆస్పత్రి అంకితం చేసే విధంగా ముందుకు సాగాలని కోరారు. నిర్మాణంలో ఎక్కడ చిన్నపాటి లోపం లేకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆస్పత్రికి సంబంధించిన ఎన్ని బ్లాకులు ఏ బ్లాక్ ఎక్కడ ఉంటాయని అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని.. ప్రజల ఆరోగ్యం కోసం పెద్ద భారీగా బడ్జెట్ కేటాయిస్తుందని అన్నారు..ఇప్పటివరకు సరైన సమయంలో పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. వచ్చే సంవత్సరం సెప్టెంబర్ వరకు హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు ఇంజనీర్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుని కార్పొరేట్ స్థాయిలో నిర్మాణం చేపడుతుందని.. కార్పొరేట్ స్థాయికి మించి వైద్యం అందించడానికి టిమ్స్ హాస్పిటల్ సనద్ధమవుతుందన్నారు. ఈ టీమ్స్ ఆస్పత్రి ద్వారా చుట్టుపక్కల ఉన్న రెండు మూడు జిల్లాల పేదలకు వైద్యం అందుతుందని.. ఇది చాలా సంతోషమని ఎమ్మెల్యే అన్నారు..

ఘనంగా ముజీబ్ జన్మదిన వేడుకలు



- టీఎన్జీవోస్ జిల్లా కమిటీ ఆధర్వ్యంలో ప్రత్యేక ప్రార్థనలు, అన్నదానం కార్యక్రమాలు
- డాన్ బాస్కో అనాధాశ్రమానికి నెలకు సరిపడ నిత్యావసర సరుకుల అందజేత
- జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ముజీబ్ దంపతులకు సన్మానం.. కేక్ కటింగ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) 52వ జన్మదిన వేడుకలు కేంద్ర సంఘం కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో మధ్యాహ్నం ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలోని అమ్మవారి ఆలయంలో పూజ కార్యక్రమం నిర్వహించి.. పేదలకు అన్నదానం చేశారు. అటు నుంచి హజరత్ యూసుఫ్ బాబా దర్గాలో చాదర్ సమర్పించి.. పేదలకు అన్నదానం నిర్వహించారు. మధ్యాహ్నం మూడు గంటలకు డాన్ బాస్కో అనాథ శరణాలయంలో దైవ ప్రార్థన తర్వాత భోజనం ఏర్పాటు చేసి.. వారికి నెలకు సరిపడ సరుకులను ఈ సందర్భంగా అందజేశారు. అనంతరం కార్యదర్శి కె.విక్రమ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి.. డాక్టర్ ముజీబ్ దంపతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోస్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్ కుమార్, కోశాధికారి బాల్‌రాజ్, ఉపాధ్యక్షులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, నరేష్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఖలీద్ అహ్మద్, సుజాత, గీత, ప్రచార కార్యదర్శి వైదీక్ శాస్త్ర, ఈసీ మెంబర్ శ్రీధర్, మాజీ కార్యదర్శి జి.ప్రభాకర్, మాజీ సభ్యులు జానకి, కేంద్ర సంఘం నాయకులు పర్వతాలు, కొండల్ రెడ్డి, జిల్లా పీఆర్వో సయ్యద్ జాహంగీర్ మొహమ్మద్, వహీద్, మహమ్మద్ ముస్తఫా షరీఫ్, మిత్రులు ఉస్మాని అలీ ఉస్మాని, రామకృష్ణారెడ్డి, రోహిత్, రాజేంద్రనగర్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులతో పాటు సుమారు 58 యూనిట్స్ అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు పాల్గొని డాక్టర్ ముజీబ్‌కి శుభాకాంక్షలు తెలిపారు.



'సౌత్ ఇండియా'లో విజయవంతంగా ఆషాఢమాసం సేల్స్




నవతెలంగాణ-బేగంపేట్

తెలుగు వారి సంస్కతి, సంప్రదాయాల్లో ఆషాఢ మాసానికి ఉన్న ప్రత్యేకత నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షోరూమ్స్ వారు భారీ తగ్గింపు ధరలతో సరికొత్త ఆఫర్‌ను ప్రకటించారు. కిలోల్లో షాపింగ్ చేసి టన్నుల్లో ఆనందాన్ని పొందమంటూ ఆషాఢం నెం1 కిలో సేల్స్‌లో భాగంగా 66 శాతం వరకు తగ్గింపు ధరలకు అన్ని రకాల వస్త్రాలపై సరికొత్త స్టాక్‌ను విక్రయిస్తున్నారు. అంతేకాదు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ డెబిట్/ క్రెడిట్ కార్డుపై ఈఎంఐ సదుపాయాన్ని కల్పించడంతో పాటు రూ.5,000ల వరకు తక్షణ డిస్కౌం ట్‌ను అందజేస్తున్నారు. కస్టమర్ల అభిరుచుల మేరకు కంచి, ధర్మవరం, ఆరణి, ఉప్పాడ, పోచంపల్లి, అదేవిధంగా డిజై నర్ శారీస్, హైఫ్యాన్సీ శారీస్, క్యాటలాగ్ శారీస్ కిడ్స్ వేర్ వంటి వైవిధ్యభరిత వస్త్రశ్రేణిని అందుబాటులో ఉం చారు.

రెండు రాష్ట్రాలలోని షోరూమ్లలో ఆషాఢం నెం1 కిలో సేల్స్‌లో ఆఫర్‌ను వినియోగించుకోవాల్సిందిగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని మహిళాలోకం షోరూంలకు. పెద్ద ఎత్తున తరలిరావటం విశేషం. ఈ ఏడాది ఆషాఢమాస వేడుకల సందర్భంగా వస్త్రప్రియుల నుంచి 'సభూతో...' తరహాలో లభిస్తున్న అనూహ్య స్పందన పట్ల సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నిర్వాహకులు ఒక పత్రికా ప్రకటనలో తమ ఆనందాన్ని, కతజ్ఞతనూ వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా గతంలో లేని విధంగా ఈ ఏడాది ఆషాఢం నెం1 కిలో సేల్స్‌ను మరింత ఆకర్షణీయంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతిరోజూ వెరైటీలతో కూడిన సరికొత్త స్టాక్‌ను వస్త్రప్రియుల ఎంపిక కోసం తమ షోరూమ్‌నుకు తరలిస్తున్నారు. ఈ వాస్తవాన్ని వస్త్రప్రియుల దష్టికి తీసుకువస్తూ, అందుబాటులో ఉన్న అందమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నిర్వాహకులు. కోరుతున్నారు.

ఆర్ఎస్. బ్రదర్స్‌లో శరవేగంగా ఆషాఢమాసం కేజీ సేల్స్



నవతెలంగాణ-బేగంపేట్

అన్ని రకాల వస్త్రాలపై 70 శాతం వరకు తగ్గింపు ధరలకు అందుబాటులో ఉండేలా ఆర్.ఎస్. బ్రదర్స్ వారు ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని ప్రకటించిన 'కేజీ సేల్స్' వస్త్రాభిమానులను ఆకర్షిస్తోంది. అంతేకాదు రానున్న పర్వది నాలను, శుభాకార్యాలను దృష్టిలో ఉంచుకుని కంచి పట్టు చీరలను కంచి సొసైటీ ధరలకే విక్రయిస్తున్నారు. అదే విధంగా ధర్మవరం, ఆరణి, ఉప్పాడ, పఠాని, పోచంపల్లి, పటోల, రాజ్కోట్, జైపూర్, కోల్కత, బెనారస్, ఫ్యాన్సీ, డిజైనర్ శారీస్, క్యాటలాగ్ శారీస్, మెన్స్ ఎత్నిక్వేర్ అండ్ కిడ్స్‌వేర్‌ను వస్త్ర ప్రియులకు అందుబాటులో ఉంచారు. హెచ్‌డీఎఫ్‌సీ డెబిట్/క్రెడిట్ కార్డులపై ఈఎంఐ పద్ధతిలో కొనుగోలు సదుపాయాన్ని కల్పించి రూ.5,000ల వరకు తక్షణ డిస్కౌంట్‌ను కూడా ఇస్తున్నారు. ఆషాఢమాసం ఎప్పుడు వస్తుందా? ఆర్.ఎస్. బ్రదర్స్ వారు ఏ రకమైన సరికొత్త ఆఫర్ ప్రకటిస్తారా? అని మహిళా లోకం ప్రతీ ఏటా ఆత్రుతగా ఎదురు చూసే నేపథ్యంలో ఈ సంవత్సరం తాము ప్రకటించిన ఆషాఢమాసం కేజీ సేల్స్ పట్ల వస్త్రాభిమానులు విశేష స్థాయిలో హర్షం వ్యక్తం చేస్తూ పెద్ద సంఖ్యలో తమ బ్రాంచికి తరలి వస్తున్నారని ఆర్. ఎస్. బ్రదర్స్ నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా కేజీ సేల్స్ విషయంలో మహిళా లోకం నుంచి వెల్లువెత్తుతున్న ఆదరాభిమానాలను దష్టిలో ఉంచుకుని వైవిధ్యభరితమైన సరికొత్త స్టాక్‌ను ఆర్.ఎస్. బ్రదర్స్ షోరూమ్‌లలో ప్రతీ రోజూ పెద్దఎత్తున అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆర్.ఎస్. బ్రదర్స్ వారు ఈ పత్రికా ప్రకటన మూలంగా అభ్యర్థిస్తున్నారు

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి
- ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన ఎగ్జిబిషన్‌కు అపూర్వ స్పందన



నవతెలంగాణ-ఓయూ

విద్యార్థులు, యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం - సమాజాన్ని మేలుకొలుపుదాం" అనే అంశంపై ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో బుధవారం జామిస్మానియా ప్రభుత్వ హైస్కూల్‌లో డ్రగ్స్ పై అవగాహన కల్పనకు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను డిప్యూటీ మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసై బంగారు లాంటి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మంచి మార్గంలో నడవాలని సూచించారు. భయం కరమైన డ్రగ్స్ భూతాన్ని మన దరిచేరకుండా తరిమికొట్టాలని అన్నారు.

దేశ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించవలసిన యువకులు, విద్యార్థులు డ్రగ్స్ బారినపడి జీవితాలను అంధకారంలోకి నెట్టి వేసుకుంటున్నారని.. ఇలాంటి డ్రగ్స్ భూతాన్ని తరిమి కొట్టవలసిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని గుర్తు చేశారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల విచక్షణ కోల్పోతారని, వారికి వారే మాట్లాడుకోవడం, డ్రగ్స్ కోసం ఎలాంటి పనులకైనా సిద్ధపడేటట్టుగా మనిషిని తయారు చేస్తుంది డ్రగ్స్ అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డ్రగ్స్ మాఫియా స్కూల్ పిల్లల దగ్గర నుంచి సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల వరకు టార్గెట్ చేసుకొని చాప కింద నీరుల తమ వ్యాపారాన్ని విస్తరిస్తుందని ఇలాంటి డ్రగ్స్ మాఫియా ఆటలు కట్టించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఒక ప్రత్యేకమైనటువంటి వ్యవస్థను తయారుచేసి డ్రగ్స్ మాఫియా నుంచి విద్యార్థుల్ని యువకుల్ని ప్రజల్ని కాపాడుకోవడం కోసం కృషి చేస్తుందని అన్నారు. మన పిల్లల ప్రవర్తనను, ఇంట్లో తల్లిదండ్రులు స్కూల్లో టీచర్స్ అబ్జర్వేషన్ చేయాల్సిన బాధ్యత ఉంది

పట్నం సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో డ్రగ్స్ మాఫియా రకరకాల మార్గాల్లో రెచ్చిపోతున్న డ్రగ్స్ మాఫియా కొత్త మార్గాలను ఎంచుకుంది పాన్ షాపులు టీ కొట్టులు చేసుకొని తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయన్నారు. ముఖ్యంగా చిరుప్రాణాలైన విద్యార్థులను కూడా చాక్లెట్ల రూపంలో డ్రగ్స్‌ను అందిస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. డ్రగ్స్ మాఫియా ఆటలు కట్టించేందుకు ప్రభుత్వ అధికారులు, పోలీసులు నిఘా పెంచవలసిన అవసరం ఉందన్నారు. మానవాళి మనుగడకు విఘాతం కలిగిస్తున్న డ్రగ్స్ వినియోగంపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్ చిరంజీవి డిప్యూటీ డీఈవో మాట్లాడుతూ డ్రగ్స్ భూతాన్ని తరిమికొట్టడంలో టీచర్స్ ప్రజా ప్రతినిధులు, పోలీస్ డిపార్ట్మెంట్, అధికారులు అందరూ కలిసి ఈ డ్రగ్స్ భూతాన్ని నిర్మూలించాలన్నారు. డ్రగ్స్ భూతాన్ని అంతం చేయడం కోసం అందరూ ప్రతిజ్ఞ తీసుకోవాలని కోరారు. డ్రగ్స్ మత్తును అరికట్టాలంటే అది చదువుతూనే సాధ్యమవుతుందని, అవగాహన కల్పించినప్పుడే అది సాధ్యమవుతుందన్నారు. ఎస్ మధుసూదన్, రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ,ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి మారన్న ,ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి డి. మహారాజ్, నగర ఉపాధ్యక్షులు ఎస్ జనార్దన్, టీచర్స్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి ,జి రమేష్ ,కే రాములు ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ఆహ్వాన సంఘం సభ్యులు కె. వీరయ్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల కోరికల దినం



నవతెలంగాణ-ఓయూ

కార్మికుల కోరికలు దినం సందర్భంగా సికింద్రాబాద్ జోన్‌లోని తుకారం గేట్ ,లాలాపేట, తార్నాక పరిధిలో కార్మికుల ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ నాయకులు ఎం. అజయ్ బాబు,ఆర్. మల్లేష్ లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చి ప్రయివేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు మళ్లీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. బొగ్గు బ్లాక్ ల వేలానికి పూనుకుందని, ఈపీఎఫ్ సకాలంలో చెల్లించిన యాజమాన్యాలకు విధించే జరిమానను భారీగా తగ్గించిందన్నారు. కార్పొరేట్ మతోన్మాదులను ప్రసన్నం చేసుకొని వారికి లాభాలు కట్టబెట్టేందుకు నిశ్చయంగా ఉందని అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను నివారించి కార్మిక హక్కులను కాపాడేందుకు దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉదతం చేయాలని సీఐటీయూ అఖిలభారత కమిటీ నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ కమిటీ సభ్యులు నర్సింగ్, శంకర్ యాదవ్, రామచందర్, అశోక్ సిద్దయ్య, రామచంద్రనాయక్ తాలయ్య వెంకటేష్ కష్ణ మోహన్ సైదమ్మ పాల్గొన్నారు.

శ్మశాన వాటిక పెండింగ్ పనులకు
నిధులు మంజూరు చేయండి



నవతెలంగాణ-కాప్రా

బాబానగర్‌లోని రెడ్డి శ్మశాన వాటిక పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఇదివరకే రూ.15 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేశామని, మిగతా పనుల పూర్తి చేయడానికి మరో రూ. 30లక్షలు మంజూరు చేయాలని కోరారు. భవానీ నగర్ కమ్యూనిటీ హాల్‌పై అదనపు అంతస్తు నిర్మాణం కోసం రూ.17లక్షలు మంజూరు చేయాలని, భవాని నగర్ స్ట్రీట్ నెంబర్ 5లో ఉన్న ఖాళీ స్థలంలో మహిళా భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

మీ సేవ కేంద్రాన్ని లాక్ చేసిన తహశీల్దార్



నవతెలంగాణ-జవహర్ నగర్

ఆధార్ కార్డు కోసం రూ.10వేలు వసూలు చేస్తున్నారంటూ పలు వార్తాపత్రికల్లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. కాప్రా తహశీల్దార్ సుచరిత మీ సేవ కేంద్రాన్ని బుధవారం లాక్ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జవహర్ నగర్‌లోని ఎస్ఎల్ఎంఎస్ మీ సేవ కేంద్రంలో జరిగిన అవకతవకల పూర్తిస్థాయి నివేదికను మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు పంపించామని తెలిపారు. కలెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకు మీ సేవ కేంద్రాన్ని లాక్ చేశామని, కలెక్టర్ కార్యాలయం నుంచి తదుపరి ఉత్తర్వులు వచ్చాక పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటామన్నారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-కాప్రా

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మీర్‌పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్ మున్సిపల్ గ్రౌండ్‌లో, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మల్లేష్‌గౌడ్, అమరేంద్ర బాబు, శ్రీనివాసరావు, మురళీకృష్ణ, రంగసాయి, చారి, కరుణాకర్, నాయకులు, గుమ్మడి జంపాల్ రెడ్డి, చారి, బాలరాజు, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్‌లోని ఎన్టీఆర్ నగర్, అన్నపూర్ణ కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ.. ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. డివిజన్ అభివృద్ధికి సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణాన్ని దశల వారీగా పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేకు, కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మధు ముదిరాజ్, వాసుచారి, భీష్మాచారి, మంజుల, రామాంజనేయులు, నరసింహ గౌడ్, సంజయ్ నాయక్, కుమార్, కృష్ణ, సత్తయ్య, రాంరెడ్డి, కృష్ణారావు, బోనాల శ్రీనివాస్, బోనాల మోహన్ రావు, మల్లేశ్ గౌడ్, ప్రసాద్, శంకరయ్య గౌడ్, యూసఫ్, మహిళలు పాల్గొన్నారు.

అనారోగ్య సమస్యలపై కరపత్రాల పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

వర్షాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జన విజ్ఞాన వేదిక కప్రా మండల కమిటీ ఆధ్వర్యంలో కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో కరపత్రాలు పంపిణీ చేసినట్టు కాప్రా మండల ప్రధాన కార్యదర్శి చింతమల్ల ప్రభాకర్ తెలిపారు. ప్రతీ తరగతి గదిలో విద్యార్థులకు వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జనవిజ్ఞాన వేదిక విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాపు రెడ్డి, ఉపాధ్యాయులు, జన విజ్ఞాన వేదిక నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

ప్రమాద బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలి



- తోటకూర వజ్రేష్‌యాదవ్
- గాయత్రి బ్యాంక్ ఇన్సూరెన్స్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-బోడుప్పల్

జాతీయ బ్యాంకులు కల్పిస్తున్న ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రజలందరూ వినియోగించుకుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బ్యాంక్ ఖాతాదారుడు బొంత నవీన్ ప్రమాదవశాత్తు మరణించడంతో మంజూరై ప్రమాద బీమా రూ.1 లక్ష చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు బోడుప్పల్‌లోని గాయత్రి బ్యాంక్ ఆవరణలో అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ వల్లవరపు విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, చింతల నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ అన్ని తక్కువ వడ్డీకే బంగారంపై ఋణాలు అందిస్తున్నామని తెలిపారు.అదే విధంగా గూగుల్ పే, అమెజాన్ పే, ఫోన్ పే లాంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు

రోడ్డుకు ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభం



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి పరిధిలోని వినాయక నగర్ 137 డివిజన్ కార్పొరేటర్ రాజ్య లక్ష్మి చొరవతో కాకతీయ నగర్ మెయిన్ రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభమ య్యాయి. బుధవారం కాకతీయ నగర్‌లో కొనసాగుతున్న మెయిన్ రోడ్డులో బీటీరోడ్డు ప్యాచ్ వర్క్ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. కాలనీవాసుల సమస్యలను పరిష్కరించడానికి పనులు ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, సాయి సురేష్, గోపాల్, జగదీష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



- పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలి
- ఆశాలకు నష్టం కల్గించే పరీక్ష విధానాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి
- ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి రేవతి కల్యాణి

నవతెలంగాణ-జవహర్ నగర్

ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని మేడ్చల్ జిల్లా ఆశావర్కర్ల యూనియన్ కార్యదర్శి రేవతి కల్యాణి అన్నారు. బుధవారం జవహర్ నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లు డిమాండ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా రేవతి కల్యాణి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో "కోరికల దినం" పాటిస్తున్న వారందరికీ అభినందనలు తెలిపారు. పదేండ్లుగా బీజేపీ ప్రభుత్వం వైద్య రంగాన్ని ప్రయివేటీకరించడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఆశలు 19 ఏండ్లుగా ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారని తెలిపారు. వారి సేవలకు గ్లోబల్ లీడర్స్ అవార్డు వచ్చిందని గుర్తు చేశారు. అలాంటి వారిని కొత్తగా ఎగ్జామ్ రాసి పరిజ్ఞానాన్ని నిరూపించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చెప్పడం అన్యాయమన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆశాలు 16 రోజులు నిరవధిక సమ్మె చేశారని, సమ్మె సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం ఒక కమిటీని వేస్తామని హామీనిచ్చిందని గుర్తు చేశారు. ఆ హామీని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు రాధా, శిల్ప, జ్యోతి, స్వరూప, సువర్ణ, వసంత, రాణి, మెర్రీ, మాధవి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కీసరలో..



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.కార్యదర్శి ఎం. రేవతి అన్నారు. బుధవారం కీసర ప్రైమరీ హెల్త్ సెంటర్ దగ్గర ఆశా వర్కర్లు డిమాండ్ డే సందర్భంగా ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ, సునీత మంగ రాధ జయప్రద, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో..



కోరికల దినోత్సవం సందర్భంగా సీఐటీయూ మల్కాజిగిరి ఆఫీస్ నుండి జీహెచ్ఎంసీ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఐటీయూ మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సుమలత ,వసంత కోమలత, మంజుల ,సంతోష ,వైజయంతి చంద్రకాంత ,రాధా ,సుజాత తదితరులున్నారు.

ఘట్కేసర్‌లో..



ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్. సబిత డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు అశోక్, కార్యదర్శి దాసు, ట్రాన్స్‌ఫోర్ట్ యూనియన్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, చంద్రమోహన్, గణేష్ గౌడ్, మల్లేష్, హనుమంతు, మధ్యాహ్న భోజనం యూనియన్ అధ్యక్షులు పుష్ప, కార్యదర్శి శ్రీనివాస్, తదితరులున్నారు.

ఉప్పల్‌లో..



కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సీఐటీయూ ఉప్పల్ కార్యదర్శి జె వెంకన్న అన్నారు. కోరికల దినోత్సవం సందర్భంగా ఉప్పల్ రింగ్ రోడ్డులో నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎండి గౌస్ వై వెంకటేశ్వర్లు వెంకటస్వామి వెంకటేష్ వెంకటేష్ మధు తదితరులు పాల్గొన్నారు

కాప్రాలో..



అఖిల భారత సీఐటీయూ సంఘం పిలుపు మేరకు జులై 10న డిమాండ్స్ డేను చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసులు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రయివేటీకరణ విధానాలను అమలు చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో నాయకులు జె. వెంకటేష్, నరసింహ ఆదాం, సంతోష్ మోయిన్ పాషా, ఆర్ . శ్రీనివాస్, ఎస్. శివ,సోమాచారి ,మన్మధరావు, విజయ్ కుమార్ ,నరసింహ యాదగిరి, అరవిందు ,నాగరాజు ,రవీందర్ ,సతీష్ పాల్గొన్నారు.

కుషాయిగూడ ప్రైమరీ ఆస్పత్రిలో



ఎన్ఆర్‌హెచ్ఎం స్కీంకు బడ్జెట్ పెంచాలని : ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం. రేవతి కల్యాణి అన్నారు. బుధవారం కుషాయిగూడ ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద ఆశా వర్కర్లతో కలిసి డిమాండ్ డే నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకురాలు రాధా, భవాని కవిత సేవత, లలిత, ప్రవీణ ,విజయ ,లహరి, పాల్గొన్నారు.

చెరువులపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి నియోజవర్గం పరిధిలోని పలు చెరువులపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి బుధవారం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చెరువుల స్థలాల రక్షణకు, వాటి సుందరీకరణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. నిలిచిపోయిన అభివృద్ధి పనులను పున:ప్రారంభించేందుకు, నూతన అభివృద్ధి పనుల కోసం ప్రపోజల్ తయారు చేసుకోవాలని ఆదేశించారు. పూర్తయిన పనుల నాణ్యతపై క్వాలిటీ కంట్రోల్ అధికారుల నుంచి తనకు పూర్తి సమాచారం అందించాలన్నారు. చెరువుల కబ్జాలు నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, వచ్చే వర్షా కాలంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని, గుర్రపు డెక్క తొలగింపు పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సీజన్‌లో దోమలతో వచ్చే డెంగ్యూ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్లలో దోమల బెడద తీవ్రంగా ఉన్నందున ఫాగింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్టుమెంట్ ఈఈ నారాయణ, ఏఈ పృథ్వీ, రెవెన్యూ డిపార్టుమెంట్ మల్కాజిగిరి డిప్యూటీ తహశీల్దార్ అనంతలక్ష్మి, అల్వాల్ డిప్యూటీ తహశీల్దార్ రోజా, ఆర్ఐ శ్రీశైలం, విశ్వనాథ్, సర్వేయర్ లు వెంకటేష్, ప్రశాంత్, హెచ్ఎండీఏ ఏఈ శివారెడ్డి, ఎంటమాలజీ ఏఈ వనజ, ఫీల్డ్ అసిస్టెంట్లు వేణు, నజీర్, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, నేరేడ్‌మెట్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, మాజీ మల్కాజిగిరి కార్పొరేటర్ జగదీష్ గౌడ్, నాయకులు రాము యాదవ్, హనుమంత రావు, మధుసూదన్ రెడ్డి, డోలి రమేష్, శ్రీనివాస్ గౌడ్, వంశీ ముదిరాజ్, మల్లేష్ గౌడ్, ఇబ్రహీం, పవన్, అరుణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణకు మొక్కలను నాటాలి

నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం రాంపల్లి పరిధిలోని తారక ఎన్‌క్లేవ్ పార్కులో వనమహోత్సవం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్ర కుమార్, మూడో వార్డు కౌన్సిలర్ గోక కళావతి కాలనీ సభ్యులు పార్కులో నందు మొక్కలను నాటరు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీ పరిధిలోని అవెన్యూ ప్లాంటేషన్ (రోడ్డుకు ఇరువైపులా), పార్కుల స్థలాల్లో మొక్కలు నాటుతున్నామని చెప్పారు. భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించేందుకు మొక్కలు నాటలన్నారు.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత

నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని సాయిరాం నగర్ కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులలో నాణ్యత పాటించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. సాయిరాం కాలనీలో చేపట్టిన పనులను బుధవారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు ప్రతి సీసీ రోడ్డుకు కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు నిర్మించే సమయం నుంచి పనులు పూర్తయ్యేంతవరకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈఈ రాజ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోక్కొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, ఫొటో బాలు, సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు దుర్గాప్రసాద్, సుబ్బారావు, నాగేశ్వరరావు, సాబీర్ పాషా, నరసింహ, రాంబాబు, వేణుగోపాల్ రెడ్డి, మల, రూమి, భవాని, పద్మ, నీతా కుమారి, ప్రమోద, సునీత, తదితరులున్నారు.

పలు కాలనీల్లో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్‌లోని నాయక్ నగర్ బంజారా కాలనీ, శ్రీశ్రీనగర్ కాలనీలలో కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ అభిషేక్, శానిటేషన్ జవాన్ రామకృష్ణ, నాయక్ నగర్ బంజారా కాలనీ, శ్రీశ్రీనగర్ కాలనీల వాసులు విఠల్ నాయక్, పార్వతీ నాయక్, మధుమతి, చందర్, చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, మల్లారెడ్డి, బాబన్న, సంతోష్ చారి, సురేందర్ రెడ్డి , నరేందర్ గౌడ్, సత్యనారాయణ , తన్నీరు శ్రీహరి, పూర్ణ యాదవ్, సాయి యాదవ్, ఖాన్ , ఆరిఫ్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ అన్ని రంగాల్లో అభివృద్ధే లక్ష్యం

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్



నవతెలంగాణ-జవహర్ నగర్

అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని ప్రమాదాలకు నిలయంగా మారిన చెన్నాపురం చౌరస్తాలో బుధవారం మున్సిపల్ నిధులు రూ.3 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మేయర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కూతాడి సాయి, మేకల లలిత యాదవ్, చింతల ప్రేమల శ్రీనివాస్, పల్లపు రవి, జమల్పూర్ నవీన్ కుమార్, రాజ్ కుమార్, నాయకులు మనోధర్ రెడ్డి, బింగి సతీష్ గౌడ్, ఉమర్, సింగన్న బాలరాజు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

దశదినకర్మకు హాజరైన ఎంపీ ఈటల



నవతెలంగాణ-అల్వాల్

బీజేపీ మల్కాజిగిరి నియోజకవర్గ కోకన్వీనర్ మల్లికార్జున గౌడ్ తండ్రి పిండి కూర జనార్ధన్‌గౌడ్ దశదినకర్మకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, దండుగుల వెంకటేష్, మాణిక్య రెడ్డి, మాచర్ల శ్రీనివాస్, అజయ్ రెడ్డి, లక్ష్మణ్, వినయ్ కుమార్, అనిల్, రాజు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పెన్షన్ కోసం కార్పొరేటర్ అధికారులతో సమీక్ష



నవతెలంగాణ-కాప్రా

వృద్ధాప్య పెన్షన్స్, ఒంటరి మహిళ పెన్షన్స్, వీడో పెన్షన్, కల్లు గీత కార్మికుల పెన్షన్, బీడీ కార్మికుల పెన్షన్, పీహెచ్‌సీ పెన్షన్స్ కోసం పెన్షన్ అధికారి జోమినితో చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సమీక్ష నిర్వహించారు. పెన్షన్ నిరంతర ప్రక్రియ అని 2022 సంవత్సరంలో కొత్త పెన్షన్ మంజూరయ్యాయని తెలిపారు. నాటి నుంచి ఇప్పటి వరకు ఎవరికీ పెన్షన్ సాంక్షన్ కాలేదన్నారు. చర్లపల్లి డివిజన్‌లోని కాలనీల్లో పెన్షన్ కోసం చాలా మంది అప్లై చేసుకున్నారని పేర్కొన్నారు. వారందరికీ పెన్షన్స్ మంజూరు చేయాలని కోరారు. బిల్ కలెక్టర్‌తో ఎంక్వైరీ పూర్తి అయిందని తెలిపారు. పెన్షన్స్ కోసం ఒక ఫొటో, ఇన్కమ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, పాస్ పాసుబుక్ జిరాక్స్, కంపల్సరీ అప్లికేషన్ ఫామ్‌కు జతపరచాలని సూచించారు. ఆమె వెంట సీతారాం రెడ్డి , మహిళా నాయకురాలు డాక్టర్ శిరీష పాల్గొన్నారు.

నాచారంలో హంగర్ రిలీఫ్ ప్రోగ్రాం



నవతెలంగాణ-కాప్రా

నాచారంలోని సాధనా మెంటల్లీ ఛాలెంజ్డ్ ఇన్స్టిట్యూట్‌లో హంగర్ రిలీఫ్ ప్రోగ్రాంను లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా, ఏఎస్‌రావు నగర్ అధ్యక్షురాలు శ్రీదేవి తన తండ్రి తాతా చారి, భర్త బుల్లి స్వామి జ్ఞాపకార్థం నిర్వహించారు. ఈ సందర్భంగా 120 మందికి లంచ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె తన తండ్రి, భర్తలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చనమోలు వరప్రసాద్, సభ్యులు రోజీ, ధరణి, విజయకుమార్, కుటుంబ సభ్యులు అరుణ కుమారి, హరిశ్రీ , గోపీశ్రీ, జ్యోతి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలి



కార్పొరేటర్ సతీష్ కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షుడు సాంబయ్య గౌడ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షుడు సాంబయ్య గౌడ్‌లు అన్నారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో పోచమ్మ గుడి నిర్మాణానికి కాలనీ వాసులు జవహర్ నగర్ పబ్లిక్ హై స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి, అమ్మవారికి మకరతోరణం కోసం రూ.11,000, అభిషేక్ గౌడ్ రూ.50,000 విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ఆలయ నిర్మాణం తుది దశకు చేరుకున్నదని, మిగతా పనులు పూర్తి కావడానికి ఇంకా దాతల సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రతాప్ చారి, కోశాధికారి లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ సుశీల బాబు, అడ్వైజర్ శ్రీనివాస్, యాదగిరి, సాయి, రాము, ప్రసాద్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయం..



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పేద విద్యార్థులకు చేయూతనందించేందుకు దాతలు ముందుకు రావాడం అభినందనీయమని సేవ్ ఎ లైఫ్ (సేఫ్టీ ఫర్ హ్యూమానిటీ) సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాణాప్రతాప్ సూరగన అన్నారు. బుధవారం సేవ్ ఎ లైఫ్ (సేఫ్టీ ఫర్ హ్యూమానిటీ) సంస్థ ఆధ్వర్యంలో.. దాతల సహాయంతో కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు నోట్ బుక్స్ ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. అనంతరం దాతలకు సంస్థ తరపున రాణాప్రతాప్ కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జి సత్తయ్య ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ముత్తినేని వీరయ్యకు శుభాకాంక్షలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంఘం(టీపీసీసీ) చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన ముత్తినేని వీరయ్యను బుధవారం జాతీయ వికలాంగుల హక్కుల వేదిక ఎన్.పి.ఆర్.డి.రాష్ట్ర అధ్యక్షులు వెంకట్, ప్రధాన కార్యదర్శి అడివయ్య, మేడ్చల్ జిల్లా సంయుక్త కార్యదర్శి జంగిటి మల్లేష్, సంఘం నేతలు మలక్ పేటలోని కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వికలాంగులకు చెందాల్సిన సంక్షేమఫలాలు, రాయితీలు, వచ్చే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు లక్ష్మీపతిరావు, నాగరాజ్, బాలాజీ, రమేష్, సోనిరెడ్డి ఆదర్శ్ జగద్గిరిగుట్ట కమిటీ కార్యదర్శి, సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

బస్తీలో పర్యటించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

130- సుభాష్ నగర్ డివిజన్ పాండు బస్తీలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డితో కలిసి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలలో నెలకొని ఉన్న నూతన సీసీ రోడ్డు పనుల గురించి, వర్షాకాలంలో నెలకొని ఉంటున్న నీటి ముంపు సమస్యను పరిష్కరించాలని పలువురు బస్తీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేండ్ల కాలంలో సుభాష్ నగర్ డివిజన్‌లోని అన్ని ప్రాంతాలలో దాదాపు 90 శాతం పనులు పూర్తి చేసామని ఇంకా ఏమైనా పనులు మిగిలిపోతే అతి త్వరలో చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుష్పాల భాస్కర్, రుద్ర అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, యూసుఫ్, గుబ్బల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ లోని విద్యుత్ సమస్యలపై టీజీఎస్పీడీసీఎల్ చైర్మెన్‌ను కలిసిన ఎమ్మెల్యే..

టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో కుత్బులాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ టీజీఎస్పీడీసీఎల్ (TGSPDCL) సీఎండీ ముషారఫ్ అలీ ఫారుఖీ అలీని కలిసి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అభివృద్ధి పనుల్లో ఆటంకం కలిగిస్తున్న విద్యుత్ మరమ్మత్తు (ఎల్.సి) పనులను త్వరితగతిన పూర్తిచేసి అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో అడ్డుగా ఉన్న విద్యుత్ వైర్లు, ట్రాన్స్ఫర్లు, పోల్స్ సిఫ్టింగ్ తరలింపు కోసం ఎల్‌సి అనుమాతులు ఇవ్వాలి. బాచుపల్లి - మల్లం పేట్ - బౌరంపేట్ మార్గంలో చేపడుతున్న హెచ్ఎండిఏ రోడ్డు విస్తరణ పనుల్లో ఆటంకంగా ఉన్న విద్యుత్ పోల్స్, విద్యుత్ వైర్ల తరలింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి. గత ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బౌరంపేట్, బాచుపల్లి (తెలుగు యూనివర్సిటీ), మల్లంపేట్ (శంభీపూర్) ప్రాంతాలలో విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటు కోసం కేటాయించిన భూముల్లో సబ్ స్టేషన్, ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బాచుపల్లి పరిసరాలతో పాటు శంభీపూర్, భౌరంపేట్, ఆటంకం లేని 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరాను అందించేందుకు 33 కెవి లైన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి. మల్లంపేట్ (శంభీపూర్) ప్రాంతంలో విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు 33 కెవి లైన్ ఏర్పాటు చేయాలి. దుండిగల్, ఇతర ప్రాంతాల్లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉంటున్న లబ్ధిదారులకు నూతన విద్యుత్ కనెక్షన్, నిరంతర విద్యుత్ సరఫరాను అందించేందుకు చర్యలు చేపట్టాలి. బహదూర్ పల్లి - కొంపల్లి రోడ్డు విస్తరణ పనుల్లో విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలి. ఈ మేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని టీజీఎస్పీడీసీఎల్ సీఎండి ముషారఫ్ అలీ ఫారుఖీ అలీకి ఎమ్మెల్యే కేపీ వివేకానంద అందజేశారు.



మొహమ్మద్ అహ్మద్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అనారోగ్యంతో భాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలాజీ నగర్ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అహ్మద్‌ను బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరాలు హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించారు. అనంతరం అతని ఆరోగ్య పరిస్థితి వివరాలు డ్యూటీ డాక్టర్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్‌కి తెలియజేసారు.

ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్‌లో బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్, జి.హెచ్.యం.సి. అధికారులతో కలిసి రాక్ గార్డెన్ (సున్నం చెరువు పార్క్) అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. మార్నింగ్ వాకర్స్ మౌలిక వసతులు కల్పించాలని కోరగా.. ఎమ్మెల్యే తక్షణమే అధికారులకు నిధులు మంజూరు చేస్తామని దానికి తగిన ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. అనంతరం తులసి నగర్ కాలనీ వాసులతో కలిసి కాలనిలో పర్యటించారు. స్థానికుల వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండు నెలలుగా నీటి ఎద్దడితో బాధపడుతున్నారని, వీధి దీపాలు వెలగడం లేదని, బస్తీలో ఉన్నటువంటి ఆరు ట్రాన్సఫార్మర్ లకు ఫెన్సింగ్ వేయాలని తెలిపారు. శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభాలను మార్చాలని, దోమల బెడదా వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారానికో సారైనా ఫాగింగ్ చేయించాలన్నారు. విధుల్లో స్వీపింగ్ సరిగ్గా జరగడం లేదని ప్రతి రోజు స్వీపింగ్ చేయించాలని కోరగా ఎమ్మెల్యే అధికారులకు స్థానికులు కోరిన పనులను సత్వరమే చేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, జీహెచ్ఎంసీ ఈ ఈ సత్యనారాయణ, ఎఈ రంజిత్, జలమండలి డీజీఎం రవి, లైన్ మెన్ మొగులయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ బలరాం, వీర రెడ్డి, పిల్లి తిరుపతి, నాగుల సత్యం, సంజీవ్ రెడ్డి, కొండల్ రెడ్డి, నూర్, జావీదుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా గాంధీ పురంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ. 40 లక్షల వ్యయంతో బస్తీ దవఖాన నిర్మించారు. కమ్యూనిటీ హాల్ భవనాన్ని బుధవారం ఏఈ పవన్‌తో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ పురం నిర్మించిన కమ్యూనిటీ హాల్లో ఉర్దూ, తెలుగు మీడియం ఉండడం వల్ల విద్యార్థులకు చదువుకోడానికి ఇబ్బంది కరంగా ఉండేది. విద్యార్థులకు వెసలు బాటుగా అదనంగా పై ఫ్లోర్ కూడా వేసి ఉర్దూ మీడియం, తెలుగు మీడియంలకు విడివిడిగా క్లాసులు తీసుకునే విధంగా కమ్యూనిటీ హాల్ రూములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా బస్తీ దవాఖాన కూడా అదే భవనంలో ఉండడం వల్ల బస్సు దవఖానకు వచ్చే వారికి ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. దాదాపు 100 మంది రోగులకు బస్తీ దవఖానలో హెల్త్ చెకప్‌లు, టాబ్లెట్లు కొరకు రావడం జరుగుతుందని దీంతో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నట్లు వైద్యులు చర్చించారు. అభివృద్ధి విషయంలోనూ, సంక్షేమ విషయంలో గానీ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు డివిజన్‌లో ఎవరూ ఇబ్బందులు పడకుండా ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామని ఆయన. ఈ కార్యక్రమంలో గౌస్, షౌకత్, ఇమ్రాన్, సలీం, అన్వర్, కైసర్, హస్మత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

దాతల చేయూత అభినందనీయం



● కార్పొరేటర్ రావుల శేషగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద విద్యార్థులకు చేయూతనందించే దిశగా దాతలు ముందుకు రావడం అభినందనీయమని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్,గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి అన్నారు. బుధవారం గాజులరామారం గ్రామపరిధి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరము పదవ తరగతి విద్యార్థులు(2023-24) అత్యధిక మార్కులు సాధించినటువంటి ముగ్గురు విద్యార్థులకు దాతలు గుంటుపల్లి శ్రీనివాసరావు, గుడివాడ సురేష్, సురేంద్రల ఆధ్వర్యంలో ఒక్కొక్క విద్యార్థికి రూ.5000 లు నగదును కార్పొరేటర్ రావుల శేషగిరి చేతులమీదుగా విద్యార్థులకు బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు అండగా స్వచ్ఛందసంస్థలు, దాతలు ప్రోత్సహించాలని సూచించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను, రావడం పట్ల కృషి చేసిన ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, నాయకులు మురళీకృష్ణ, లక్ష్మణ్, వినయ్ కుమార్, శంకర్, ప్రతాపరెడ్డి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసనలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

దేశవ్యాప్తంగా జూలై 10 వ తేది కార్మిక కోరికల దినోత్సవం సందర్భంగా సీఐటీయూ కూకట్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కూకట్‌పల్లి సీఐటీయూ మండల కార్యదర్శి కే కృష్ణ నాయక్, సీఐటీయూ సీనియర్ నాయకులు ఎం.శంకర్‌లు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ.. కార్మికులకు కనీస హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. కూకట్‌పల్లి పరిధిలోని వివిధ ప్రదేశాల్లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లను లేవనెత్తుతూ.. బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడం నిలిపివేయాలి, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాన్నారు. మున్సిపల్ కార్మికులకు పర్మినెంట్ చేయాలని, కూలి రేట్లు పెంచాలి, పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి, రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి, ఆటో రంగ కార్మికులకు నెలకు 4500 ఇవ్వాలి, తదితర సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు బి.రాములు, నరసింహ, సుభాష్, భారతి, జేఎన్‌టీయూ ఆటో స్టాండ్ నుంచి మహేష్ రెడ్డి, ప్రభుదాస్, జమీల్, సుభాష్ రెడ్డి, నరసింహ పాల్గొన్నారు.



బాలానగర్ మండలంలో బాలానగర్ చౌరస్తాలో కార్మికుల కోర్కెల దినం సందర్భంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం చేస్తుంది అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ అన్నారు. ఈ ఆయన మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా చేసే 4 లేబర్ కోర్డ్‌లను తీసుకువచ్చిందని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికుల ను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారని, కార్మికుల కనీస వేతనాల జీవోలను సవరించి రూ.18వేలు వెంటనే ఇచ్చేలా చట్టం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణను నిపేలేయాలని, నేషనల్ మనీటైజేషన్ పైప్ లైన్ ను రద్దు చేసి, బొగ్గు బ్లాక్ లను వేలం వేయడాన్ని నిలిపేయాలని అన్నారు. సింగరేణికి నేరుగా గనులు కేటాయించి, అన్ని రంగాల కార్మికులందరికీ కనీస వేతనం రూ.26,వేలుగా నిర్ణయించాలని, 73 షెడ్యూల్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలన్నారు. ఆశా వర్కర్లకు పరీక్షలు రద్దు చేయాలి అంగన్వాడి, ఆశా, మధ్యాహ్నం భోజనం, ఐకెపి, విఓఏ, వైద్య ఆరోగ్య రంగాలతో పాటు వివిధ స్కీం లలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి, చట్టాలు అమలు పరుస్తూ డిమాండ్లు పరిష్కరించాలన్నారు. వాటిని వెంటనే రద్దు చేయాలని కేంద్ర బీజేపీని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకర్, తాజ్, మల్లేష్, శ్రీనివాస్, వనిత,సబియా, అనిత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బాలానగర్



జులై 10 కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా బుధవారం జీడిమెట్ల పారిశ్రామిక వాడ షాపూర్ నగర్ మెయిన్ రోడ్డు రైతు బజార్ నుంచి సాగర్ హోటల్ వరకు కేంద్ర ఎన్డీఏ బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ , సీఐటీయూ సీనియర్ నాయకులు జి. వెంకన్న, ఈ. దేవదానం పాల్గొని మాట్లాడుతూ... కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం కాలరాస్తూ కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర జరుగుతుందన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చట్టాలు చేస్తూ కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును కూడా కాలరాస్తున్నా రన్నారు. అన్ని ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి బడా బడా పెట్టుబడిదారులకు చౌకగా కట్టబడుతున్నారని ఆరోపించారు. దేశంలో ఉన్న ఆదాని అంబానీ కార్పొరేట్ సంస్థలకు కోట్ల రూపాయల రాయితీలు ఇచ్చి దేశంలో ఉన్న అన్ని రకాల అన్ని రంగాల కార్మికుల హక్కులను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ కనీస వేతనాలు అమలు చేయకుండా ఈఎస్ఐ, పిఎఫ్. బోనస్. రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి సౌకర్యాల్ని రోజురోజుకు తగ్గించే ప్రక్రియ కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ నాయకులు వెంకయ్య, ప్రసాద్, కే.శీను, తిమ్మప్ప, కరుణాకర్, దుర్గా నాయక్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



హక్కుల దినోత్సవం సందర్భంగా దుండిగల్ మండలంలో కొంపల్లిలో మున్సిపల్ కార్మికులు ర్యాలీ సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా గండిమైసమ్మ చౌరస్తాలో ఆశా వర్కర్స్ రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ దుండిగల్ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి మాట్లాడుతూ కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వయసు మీరిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కార్మికులందరిని సమీకరించి భవిష్యత్తులో భారీ పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సత్యం, లక్ష్మయ్య, జగన్, ఎల్లయ్య, బాలమణి, సుశీల,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు హంస, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్



ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు, పిఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఎం స్కీంను రక్షించాలని బుధవారం కూకట్‌పల్లి మండల రెవెన్యూ అధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో 3వ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం దేశ వ్యాప్తంగా అన్ని మండల , పట్టణ , జిల్లా కేంద్రాల్లో కోర్కెల దినం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



జులై 10 కార్మికుల హక్కుల దినోత్సవం సందర్భంగా బాచుపల్లిపారిశ్రామిక ప్రాంతంలో నిరసన కార్యక్రమాలు, బాచుపల్లి మండల ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ నరేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని సింగరేణి బొగ్గు గనులను సింగరేణి ప్రభుత్వ సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ రంగ సంస్థలను ధారాధత్తం చేసే దానికోసం ఏర్పాటుచేసిన నేషనల్ మానిటైజేషన్ పైపులైను రద్దు చేయాలన్నారు. ఈపీఎఫ్ చెల్లింపులో జాప్యం చేసిన వారికి జరిమానాలను తగ్గించడాన్ని సంహరించుకోవాలన్నారు.హమాలి ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ,హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజనం ఐకెపి విఏవో వైద్య ఆరోగ్య రంగంతోపాటు వివిధ స్కీములలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లందర్నీ కార్మికులుగా గుర్తించాలని వారికి చట్టాల అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ-దుండిగల్

పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



● కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజలు ఇబ్బందులు పడకుండా డ్రయినేజీ పనులు వేగవంతంగా, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం డివిజన్ పరిధిలోని కూనమాలక్ష్మీనగర్‌లో దాదాపు రూ.9 లక్షల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రయినేజీ పనులను అధికారులు, స్థానిక బస్తీ వాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ డివిజన్ అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానన్నారు. పెండింగ్‌లో ఉన్న భూగర్భ డ్రయినేజీ, సీసీ రోడ్లు తదితర మౌలిక వసతుల కల్పన కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పూర్తి చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కొలుకుల జైహింద్, స్థానిక నాయకులు గుంజా మహంకాళి, రేపన్ గిరిబాబు, ఈ.వెంకటేష్, ఎర్ర లక్ష్మయ్య, విట్టల్ ముదిరాజ్, గంగా సంతోష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి..

బతుకమ్మ కుంట పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే ఉపేక్షించేది లేదని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం డివిజన్ పరిధిలోని కూనమాలక్ష్మీనగర్, భూదేవి హిల్స్,ఆర్.జి.కే.కాలనీ సంబంధించిన బతుకమ్మ కుంటను సుమారు రూ.20.లక్షల వ్యయంతో చేపట్టిన పనులను సంబంధిత అధికారులు, ఆయా ప్రాంత వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మౌలిక వసతుల కల్పన కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. బతుకమ్మ కుంట పనులు సరిత గతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కొలుకుల జైహింద్ తోపాటు ఆయా ప్రాంతాల వాసులు పాల్గొన్నారు.



'సదాశివ గ్రూప్ ఆఫ్ స్కూల్ నోటుబుక్స్ యూనిఫామ్ దందా'



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ మండల పరిధిలోని ఫిరోజ్ గూడలో సదాశివ గ్రూప్ ఆఫ్ ఇన్స్టూషన్స్‌లో అక్రమంగా పుస్తకాలు, యూనిఫారమ్స్, టై బెల్టులు ఇతర స్టేరియనరీ వస్తువులు అమ్ముతునారని ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ మేరకు ఎంఈఓ ఆఫీస్ నుంచి సీఆర్పీ గంగాధర్ రావడంతో బుక్స్, యూనిఫారమ్స్, బెల్ట్, టై ఉన్న రూమ్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జి.కార్తీక్ మాట్లాడుతూ అక్రమంగా పుస్తకాలు, యూనిఫారమ్స్, బెల్ట్, టై, స్టేషనరీ సమన్లు అముతున సదాశివ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పర్మిషన్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రధానంగా సదాశివ పాఠశాలలో సీబీఎస్ఈ స్కూల్ పర్మిషన్ పేరిట తలితండ్రుల నుంచి వేలాలో ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఎంఈఓ ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు సదాశివ పాఠశాలలో అక్రమంగా బుక్స్ అముతున్నారని పేర్కొన్నారు. అలాగే పర్మిషన్ లేకుండా స్కూల్స్ నడుపుతున్నారని చేపడానికి ప్రయత్నిస్తుంటే యాజ మాన్యం ఫోన్ కూడా లేపని పరిస్థితి నెలకొందన్నారు. ఎంఈఓ విధుల్లో ఉంటున్నారో లేకపోతే నామ మాత్రంగా వ్యవరిస్తున్నారో తెలియని పరిస్థితి.. డీఈఓ వెంటనే అక్కడే అందుబాటులో ఉన్న సీఆర్పీ గంగాధర్ పంపించి సీజ్ చేయించారు. ఈ సందర్భంగా ఎంఈఓ తీరుని తీవ్రంగా కండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సుబ్బు, అరుణ్, విష్ణు, భూపతి, గౌతమ్, గిరి తదిఇతరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలుగా గెలుపొంది.. పార్టీ మారిన వారిపై అనర్హత వేటు వేయాలి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బీఆర్ఎస్ గుర్తుపై గెలుపొంది కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆదిత్య నగర్ ఉపాధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురభి రమేష్ రావు మండిపడ్డారు. అలాగే పార్టీ మారిన ఎమ్మెల్యేల సభ్యత్వాలు రద్దు చేయాలంటూ పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. చట్టం ప్రకారం డాక్టర్ సంజయ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్ల వెంకట్రావు, కాలే యాదయ్య సభ్యత్వాలు రద్దు కావాలి. కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను వంచిస్తోంది. రాహుల్ కాంగ్రెస్ ది ఒక విధానం, రేవంత్ కాంగ్రెస్‌ది మరో విధానం అని పేర్కొన్నారు. గత పదేండ్లలో ఫిరాయింపులను ప్రోత్సహించింది బీజేపీ... బీజేపీకి తోకగా తెలంగాణ పీసీసీ వ్యవహరిస్తోంది అని సురభి రమేష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాన్సువాడ, జగిత్యాల ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలుపొందారు. వీరిద్దరిని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. మరికొందరు బీఆర్ఎస్ తరపున గెలిచిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తమ పదవులకు రాజీనామా చేయకుండానే, కాంగ్రెస్‌లో చేరారని అందువల్ల వీరిపై అనర్హులుగా ప్రకటించాలని.. ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామా చెయ్యాలని సురభి రమేష్ రావు డిమాండ్ చేశారు.

అధికారుల కనుసన్నల్లోనే కబ్జాలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ దుండిగల్ తాండా-2లోని సర్వే నంబర్ 684 ప్రభుత్వ భూమిలోమొదట ఏడు అక్రమ ఇండ్లు నిర్మించిన కబ్జా దారుడు రెవెన్యూ అధికారుల అండదండలు చూసుకొని అక్రమ నిర్మాణాల ను చేపట్టడం జరిగింది. అనేక పిర్యాదుల మేరకు కేవలం 4మాత్రమే అధికూడ పైపై కూల్చివేతలు చేపట్టి మమా అనిపించారు. రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే జరుచున్నాయని స్థానికులు సైతం ఆరోపిస్తు న్నారు. అందువల్లనే మిగితా 3 రూమ్‌లపై ఉదాసీనతతో వ్యవహరిస్తున్నా రని తెలుస్తుంది. ఈ అక్రమ నిర్మాణాలపై ఆర్‌డిఓ సైతం చర్యలు తీసు వాలని తెలిపిన ఆయన మాటలు బేకతారు చేస్తు తహసీల్దార్ మిగితా3 రూమ్‌ల పై చర్యలకు వెనుకడుగు వేసి కబ్జాదారులకు వాత్తాసు పలుకడం శోచనీయం ఇప్పడికైనా పై అధికారులు ఈ భూ కబ్జాలపై విచారించి కబ్జాకు పాల్పడే వారిపై, చర్యలు తీసుకోవాలి. కాపాడవలసిన వారే నిమ్మకునీత్తినట్లు వ్యవహరిస్తే కబ్జాలను కాపాడేవారెవరణి ఆరోపణలు వెళ్ళు విరుస్తున్నాయి..



మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్‌గుల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్ రెడ్డి తండ్రి యాదిరెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. ఆమె వెంట కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు పుట్టగళ్ల జగన్, పేతుళ్ళ ఆనంద్ రెడ్డి, బంగారి అశోక్, మురళీమోహన్, తిరుపతి రెడ్డి, లింగారెడ్డి, కుమార్, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మంత్రి కిషన్‌రెడ్డిని కలసిన కొలన్ శంకర్ రెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

హైదరాబాద్‌లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి బృందం మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు నర్సింగరావ్, వి.పవన్ కుమార్, హరీష్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.



జల్‌పల్లి అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి



• ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

జల్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ఉన్న పలు కాలనీలలో బుధవారం వాదీ ఏ సాలెహిన్ లో కమిషనర్ వాణిరెడ్డి, చైర్మెన్ అబ్దుల్లా సాది, స్థానిక కౌన్సిలర్ శంషోద్దీన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి పర్యటించారు. ఈ పర్యటనలో కాలనీలల్లో ఎక్కడ చూసినా చెత్త చెదారం రోడ్లపై ఉండటంతో మున్సిపాలిటీ అధికారులపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ..వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జల్‌పల్లి మున్సిపల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సీఎంను కోరారు. శ్రీశైలం ప్రధాన రహదారిపై ఉన్న మట్టి చెత్తను వెంటనే తొలగించాలని సూచించారు. ప్రతి వార్డులో పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అక్కడి నుంచి వాదీ ఏ సాలెహిన్‌లోని బస్తీ దవాఖానను పరిశీలించి..ఆస్పత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మాజీ సీఎం కేసీఆర్ జల్‌పల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు కేటాయించారని గుర్తుచేశారు. అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జల్‌పల్లి మున్సిపాలిటీకి కేటాయించిన వంద కోట్ల నిధులను రద్దు చేశారన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీలో ఎక్కువ శాతం పేద ప్రజలు నివసిస్తారని, ఇప్పటికీ చాలా బస్తీలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ప్రజా పాలన ద్వారా అందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి..అభివృద్ధిలో వెనుక బడి ఉన్న జల్ పల్లి మున్సిపాలిటీకి స్పెషల్ ప్యాకేజీ ప్రకటించి అభివృద్ధి చేయాలని కోరారు. ఇప్పటికే రోడ్లు, డ్రైనేజీలు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇంకా అనేక కాలనీల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు లేవన్నారు. రోడ్డుపై మురికి నీరు చేరి దుర్వాసనకు పలు కాలనీల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో ఏఈ అయేషా, మున్సిపాలిటీ, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు షర్ఫుద్దీన్ హమేద్, యంజాల జనార్దన్, కౌన్సిలర్లు ఫమీద అఫ్జల్, శంకర్, ఖాలేదు మారూస్, కో ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు మేరాజ్ ఖాన్, అహ్మద్ జాబ్రీ, ఎంఏ హుస్సేన్, సయ్యద్ బదర్, బర్కత్ అలీ, సలీమ్, ఎన్విరాన్మెంట్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పలు కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

'నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి'



నవతెలంగాణ - చైతన్యపురి

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ మల్లెపాక వీరయ్య డిమాండ్ చేశారు. చైతన్యపురి డివిజన్‌లోని పెయింటర్స్ అడ్డా మీద భవన నిర్మాణ కార్మికుల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో జూలై 10న కార్మికుల కోరికల దినోత్సవం సందర్భంగా బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు గడువు ముగిసినా వెల్ఫేర్ బోర్డులో కార్డులను రెన్యువల్ చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ కనీసం వేతనం రూ.26000 నిర్ణయించాలన్నారు. కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 73 షెడ్యూల పరిశ్రమల జీవోలను సవరించి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులందరికీ వేతనాలు పెంచాలని కోరారు. ఈ నిరసనలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, భవన నిర్మాణ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, ఆటో, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- ఎల్బీనగర్ / సంతోష్‌నగర్

చంపాపేట్ వార్డు ఆఫీస్ దగ్గర జూలై 10 కార్మికుల డే సందర్భంగా జీహెచ్ఎంసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య, నల్ల వెంకయ్యలు మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. జీహెచ్ఎంసీ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు విభాగంలో పనిచేస్తున్న 60 ఏండ్లు దాటిన వారి స్థానంలో కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు.

సూపర్వైజర్లకు పెట్రోల్ అలవెన్స్ 3000 వేలు ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ 5 లక్షల రూపాయలు, మరణించిన వారికి 30 వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జంగయ్య, యాదమ్మ, జయమ్మ, మంజుల, పున్నమ్మ, ఎడ్ల బాలమ్మ, దేవమ్మ, మైసమ్మ, సంతోష, స్వరూప, కళావతి, పల్లె హేమలత, గడ్డం పొన్నమ్మ, ఎన్ లక్ష్మి, మేడి అనురాధ, మట్టిపల్లి పుల్లమ్మ, అమృత, పద్మ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- సంతోష్‌నగర్

నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ రంగారెడ్డి





జూలై 10న లేబర్ డిమాండ్స్ డే సందర్భంగా సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐఎస్‌సదన్, సంతోష్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద మున్సిపల్ కార్మికుల సమస్యలపై బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రావణ్ కుమార్ మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్‌లో ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నిరసనలో సీఐటీయూ జిల్లా నాయకులు జి.కిషన్, జీహెచ్ఎంసీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.యాదమ్మ, కిష్టమ్మ, లాలమ్మ, లక్ష్మయ్య వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నాగోల్

కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని భవన జిల్లా కోశాధికారి జి. చైతన్య, సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ మల్లెపాక వీరయ్యలు డిమాండ్ చేశారు. కార్మికుల కోరికల దినోత్సవం సందర్భంగా న్యూ నాగోల్ డివిజన్ మా కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో డివిజన్ కోశాధికారి ఎండి. లతీఫ్ అధ్యక్షతన నాగోలు చౌరస్తాలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. హమాలీ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, హిట్ రన్ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. ఈ నిరసనలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, భవన నిర్మాణ కార్మికులు, ఆటో ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు, శంకర్ చంద్రయ్య, సి.కృష్ణ, పి.వెంకటేష్, రహీం, శ్రీను, వెంకటయ్య, రామస్వామి బాలా గౌడ్, హనుమంతు, బాలు, జగన్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా



• ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-చైతన్యపురి

ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి..పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తానని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మెన్ కాచం సత్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవనంలో ఈ నెల 12వ తేదీన నిర్వహించే ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం గోడ పత్రికను బుధవారం కోదండరాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులు చేసిన కృషి మరువలేనిదని గుర్తుచేశారు.

అనంతరం కాచం సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఉద్యమకారులకు 250 గజాల భూమిని, పెన్షన్ ఇచ్చే విధంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు, ఉద్యమకారుల బాధ్యత కోదండరాం సారు తీసుకోవాలని అన్నారు. హెల్త్ కార్డులు కూడా అందించాలని కోరారు. ఈ సమావేశంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లే వినయ్ కుమార్, ఎల్బీనగర్ టీజేఏసీ చైర్మెన్ కేవి రంగారెడ్డి, టీజేఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ కొత్త రవి గుప్త, ఉప్పల శ్రవణ్, బిరెల్లి వెంకట్ రెడ్డి, రమేష్, కృష్ణా గుప్త, శ్రీధర్, ఏ.ఆంజనేయులు గుప్త, శ్యామ్ సుందర్, సువర్ణ చలమరెడ్డి, మాణిక్ రెడ్డి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

చంపాపేట్‌లో మధుసూదన్ రెడ్డి పర్యటన



నవతెలంగాణ - సంతోష్‌నగర్

చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్‌ఘఘాట్ ఓల్డ్ విలేజ్, శుభోదయం కాలనీల నందు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి బుధవారం కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్‌ఘాట్ భగత్ సింగ్ యువజన సంఘం నుండి శ్రీ సరస్వతి హై స్కూల్ మీదుగా కర్మన్‌ఘాట్ వైయస్సార్ స్టాచు స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలని కోరారు. చంపాపేట్ ప్రధాన రహదారి జామా మసీదు నుండి మోడల్ మార్కెట్ మీదుగా చంపాపేట్ చౌరస్తా వరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలన్నారు. మైత్రి పురం కాలనీ, క్రాంతి నాగర్ కాలనీ, చంపాపేట్ రాజీ రెడ్డి నాగర్ కాలనీ, ఎస్బిఐ కాలనీ వాసులు వర్షపు నీరు నిలిచినప్పుడల్లా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు ఆగకుండా క్యాచ్ పిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఎస్.ఈ అశోక్ రెడ్డి, ఈఈ కార్తీక్, డీఈ రఫీ, ఏఈ సురేష్, బీజేపీ సీనియర్ నాయకులు సుంకరి రమేష్ గౌడ్, లింగాల దశరథ్ గౌడ్, వేణు గౌడ్, బసంత్, బస్తీ వాసులు కోయిలకొండ సునీల్, హనుమంత్ రెడ్డి, శ్రీశైలం, నరేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

'నక్షత్ర హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స'



నవతెలంగాణ - చైతన్యపురి/ సిటీబ్యూరో

ఆర్కేపురం డివిజన్ అలకాపురిలోని నక్షత్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో అత్యంత అరుదైన, క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతం చేసినట్టు డాక్టర్ అరుణ్ కానాల తెలిపారు. హాస్పిటల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ మాట్లాడుతూ రామంతపూర్‌కు చెందిన బాల నారాయణ(45) కాలేయ సమస్యతో కొన్ని నెలలుగా బాధపడుతున్నాడని చెప్పారు. చాలా ఆస్పత్రులలో తిరిగి అక్కడ డయాగ్నోసిస్ కాకపోవడంతో చివరిగా నక్షత్ర హాస్పిటల్‌కు వచ్చినట్టు తెలిపారు. నక్షత్ర హాస్పిటల్స్‌లోని అనుభవజ్ఞులైన వైద్య బృందం అధునాతన రోగ నిర్ధారణ పద్ధతులను ఉపయోగించి, బిలియో-ప్లూరల్ క్యూటేనియస్ ఫిస్టులా, ఎంఫైమా గా డయాగ్నోసిస్ చేసి దీనికి ఒక క్లిష్టమైన శస్త్ర చికిత్స చేయాలని సూచించినట్టు తెలిపారు. ఈ క్లిష్టమైన సర్జరీకి పేషంట్ కుటుంబీకులు అంగీకరించడంతో డాక్టర్లు అరుణ్ కానాల (థోరాసిక్/లంగ్- సర్జన్), ప్రవీణ్ ధీరవత్ (జనరల్ సర్జన్), సుధాకర్ (అనస్థీషియా) పాల్గొని థోరాకోటమీ, ఊపిరితిత్తుల డెకార్టికేషన్, ఫిస్టులెక్టమీ, డయాఫ్రగ్‌మాటిక్ రిపేర్, థోరాసిక్ లావేజ్, ఐ.సి.డీ ఇన్సర్షన్‌తో శాస్త్ర చికిత్సను విజయవంతం చేశారని వివరించారు. ఈ శస్త్రచికిత్సకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో రూ.15 లక్షల వరకు ఖర్చు అవుతుందని చెప్పారు. కానీ నక్షత్ర హాస్పిటల్‌లో కేవలం రూ.2.5 లక్షలతో పూర్తి చేసినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నక్షత్ర హాస్పిటల్స్ నూతన మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సోమశేఖర్ రెడ్డి, సీఏఓ డాక్టర్ చంద్ర ప్రకాష్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మహబూబ్ బాషా, నర్సింగ్ సూపరింటెండెంట్ నవ్య, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరీ బాధ్యత



ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు

నవతెలంగాణ - సంతోష్‌నగర్

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరీ బాధ్యత అని ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు అన్నారు. ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బేగంపేట హైదరాబాద్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్, మలక్‌పేట్ వైద్య సిబ్బందికి బుధవారం రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. సిగ్నల్ పడినప్పుడు ఆగే ఓపిక కూడా కొందరి వాహనదారులకు లేకుండా పోతుండడం బాధాకరం అని అన్నారు. తొందరగా వెళ్లాలనే ఆత్రమే ఇలాంటి రోడ్డు ప్రమాదాలకు కారణమన్నారు. హైదరాబాద్ పోలీసు పరిధిలో 2023 లో 65,413, 2022లో 42,261 సిగ్నల్ జంపింగ్ కేసులు నమోదైనట్టు తెలిపారు. 2023లో 6173 మంది, 2024లో 3500 మంది డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి టి.టి.ఐ బేగంపేట్ నందు కౌన్సిలింగ్ ఇచ్చినట్టు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది వైద్య సిబ్బంది, రిటైర్డ్ డీసీపీ దివ్య చరణ్, గోపాల్ రావు జనరల్ మేనేజర్ ఆఫ్ ఆపరేషన్, హేమ చంద్ర బాబు ఏజీఎం, రాజశేఖర్ ఎల్ అండ్ డి మేనేజర్ పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న 19వ డివిజన్‌లో రానున్న బోనాల పండుగ సందర్భంగా ముందస్తుగా చేపట్టాల్సిన మరమ్మత్తు పనుల్లో భాగంగా ఈదమ్మ, ఎల్లమ్మ దేవాలయాలను, రోడ్లను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి బుధవారం పరిశీలించారు. మేయర్ వెంట డీఈఈ జ్యోతి, కార్పొరేటర్ అమిత శ్రీశైలం చారి, కార్పొరేటర్ పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ బిక్కు నాయక్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, కాలనీ వాసులు ఎల్ మనోహర్, గిరి ముదిరాజ్, భాను ప్రసాద్, శ్రీకాంత్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

బ్రాహ్మణులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

నవతెలంగాణ - హయత్‌నగర్

బ్రాహ్మణులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఓ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ బ్రహణ సేవా సంఘ సమైక్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ బుధవారం డిప్యూటీ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ సమాజాన్ని, బ్రాహ్మణులపై పరుష పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. బ్రాహ్మణులు వేశ్యలకు పుట్టిన వారు అని దూషించడం జరిగిందని ఆరోపించారు. ఈ మాటలకు బ్రాహ్మణుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణులను రెచ్చగొడుతున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన దాసు పైలా పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యనిర్వాహ కార్యదర్శి జయ తులసి, హైదరాబాద్ ఉపాధ్యక్షులు బనిగిరి నాగరాజ్, కోశాధికారి రఘు నందన్, కార్యవర్గ సభ్యులు రమణారావు, నెప్పాలి శశి పాల్గొన్నారు.



'దళితులకే భూములు దక్కేల చూస్తాం'

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్‌లోని దావూద్‌ఖాన్ గూడ సర్వే నెంబర్2లోని దళితుల భూములను దళితులకే దక్కేవిధంగా చూస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 2 దళితుల భూములను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎల్మేటి అమరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డిలతో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. ఈ భూమికి సంబంధించిన పూర్తి వివరాలను గుడ్ల శ్రీనివాస్ లక్ష్మారెడ్డికి వివరించి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దావూద్ ఖాన్ గూడ సర్వే 02లోని భూమి దళితులకు చెందిన భూమి, ఎంతో కాలంగా దళితులే ఈ భూములను సాగు చేసుకుంటున్నారని అన్నారు. కొత్త భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాలను నిర్మాణం చేయటం జరిగిందని, మిగిలిన భూమిని 300 దళిత కుటుంబాలకు పట్టాలు ఇప్పించి.. వారు ఇండ్లను నిర్మాణం చేసుకోవటానికి కాంగ్రెస్ ప్రభుత్వం నుండి రూ.5 లక్షల రూపాయలను ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ భూమిలోకి ఏ అధికారి కూడా రారని అన్నారు. దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్టగళ్ల జగన్, గోవర్ధన్ రెడ్డి, గట్టు బాలక్రిష్ణ, అమృత నాయుడు, అనిత, పద్మ అరుణ, శ్రీరాములు, చిత్రం కుటుంబ సభ్యులు రమేష్, ఉమాకాంత్, సురేష్, గుడ్ల రాములు, ముత్యాలు, మహేందర్, ధనరాజ్, యాదయ్య, జంగయ్య, ముత్తయ్య, సుధాకర్, మల్లేష్, మధు, రాజ్ కుమార్, జ్ఞనేశ్వర్, రాజు, బిక్షపమ్మ, అండాలు, విజయ, అనిత గుడ్ల రాధ, అనిత, కుమార్ చిత్రం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



తాళం వేసిన ఇంట్లో చోరీ

నవతెలంగాణ- నాగోల్

తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో చోరీ జరిగిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. నాగోలు ఎస్‌హెచ్ఓ సుధీర్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. గత కొంతకాలం కిందట సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో హయత్‌నగర్ మండలం కుంట్లూరు వద్ద ప్రభుత్వ భూమిలో నిరుపేదలంతా గుడిసెలు వేసుకున్నారు. ఈ క్రమంలో వైయస్సార్ నగర్ కాలనీకి చెందిన ఆకునూరు సుదర్శన్ అనే వ్యక్తి కూడా అక్కడ గుడిసెను వేసుకున్నాడు. ప్రతిరోజు రాత్రి వేళలో గుడిసె దగ్గరికి వెళ్లి, అక్కడే పడుకొని ఉదయం ఇంటికి వస్తుండేవాడు. అదే విధంగా మంగళవారం రాత్రి కూడా కుంట్లూర్‌లోని గుడిసె వద్దకు వెళ్లాడు. బుధవారం ఉదయం తిరిగి వైయస్సార్ నగర్‌లోని తన ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్టు గుర్తించాడు. మూడు తులాల బంగారు పుస్తెల తాడు, కొంత నగదు దొంగలు దోచుకెళ్ళినట్టు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న నాగోలు ఎస్‌హెచ్ఓ సుధీర్ కృష్ణ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. సుదర్శన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పార్కులను దశల వారీగా అభివృద్ధి చేస్తాం

• ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

నియోజకవర్గ పరిధిలోని పార్కులను దశల వారీగా అభివృద్ధి చేస్తామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పలు కాలనీల యందు పలు అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీచర్స్ కాలనీ ఫేస్ 1 నార్త్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం మొదటి అంతస్తు ప్రారంభోత్సవం, టీచర్స్ కాలనీ ఫేస్ 2లో వాకింగ్ ట్రాక్, పార్క్ సుందరీకరణకు శంకుస్థాపన, బీఎన్‌రెడ్డి నగర్ కాలనీలో పార్క్ సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని పార్కులను దశల వారీగా అభివృద్ధి చేస్తామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న పార్కులు, స్విమ్మింగ్ పూల్స్, ప్లే గ్రౌండ్స్ మరెక్కడా లేవని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ప్లే గ్రౌండ్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, అనిల్ చౌదరి, మాధవరం నర్సింగ్ రావు, సామ బుచ్చిరెడ్డి, నక్క వెంకట్ స్వామియాదవ్, ప్రభాకర్ రెడ్డి, గడ్డం మల్లేష్ గౌడ్, రాఘవేంద్రరావు, మనోజ్, రాంబాబు, శివముదిరాజ్, భూపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం డివిజన్ పరిధి,మహాదేవ్ పురంలోని సాయిబాబా దేవాలయ ఆవరణలో గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు లలిత హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి కమిటీ సభ్యులు యాదగిరి రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిపి,షుగర్‌తో పాటు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రజా సేవ చేసే అవకాశం అందరికి రాదు తన జన్మదినం సందర్భంగా పది మందికి కడుపునిండా భోజనం పెట్టడం ఇష్టమనీ జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ తెలిపారు. ఇంద్ర నగర్ బీఆర్ఎస్ యువ నాయకులు మనోజ్, వినయ్,వేణు, సోను, అఫ్రోజ్, కలిసి బంజారా హిల్స్ కాన్సర్ హాస్పిటల్ వద్ద అన్నదానం చేసి అనంతరం కేక్ కట్ చేసి మహిళలతో కలిసి కార్యాలయంలో భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బంజారా హిల్స్



ఇంజినీరింగ్ సవాళ్లను పరిష్కరించేందుకు ఎన్‌హెచ్ అధికారులతో సమావేశం



● మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

హెచ్ఏఎంఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఏఎంఎల్ ఇంజనీరింగ్ బృందం, జనరల్ కన్సల్టెంట్లు (సిస్ట్రా) ఇంజనీరింగ్ నిపుణులతో కలిసి మియాపూర్-పటాన్‌చెరువు, ఎల్బీనగర్-హయత్‌నగర్ మెట్రో ఫేజ్-2 కారిడార్లను జాతీయ రహదారులపై ఉన్న మైలార్‌దేవ్‌పల్లి-ఆరాంఘర్- కొత్త హైకోర్టు స్పర్‌లైన్లను రెండు రోజులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ రూట్లలో ప్రస్తుతమున్న ఫ్లై ఓవర్లు, కొత్త ఫ్లై ఓవర్ల నిర్మాణం కారణంగా ఇంజినీరింగ్ సవాళ్లను పరిష్కరించేందుకు ఆయన మెట్రో రైలు భవన్‌లో ఎన్‌హెచ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ప్రతిపాదిత అంశాలు ఇవే..

ఎల్బీనగర్-హయత్‌నగర్ మెట్రో ఫేజ్-2 కారిడార్ (సుమారు 7కి.మీ)ను జీహెచ్‌ఎంసీకి చెందిన ప్రస్తుత రెండు ఫ్లైఓవర్ల మధ్య ఎల్బీనగర్ జంక్షన్ వద్ద ఉన్న మెట్రో వయా డక్ట్‌కు పొడిగింపుగా నిర్మిస్తారు. ఈ కారిడార్ అలైన్‌మెంట్ ఎల్బీనగర్ జంక్షన్ నుంచి ప్రతిపాదిత చింతలకుంట మెట్రో స్టేషన్ వరకు సెంట్రల్ మీడియన్‌లో ఉంటుంది. చింతలకుంట నుంచి హయత్‌నగర్ వరకు ఎన్‌హెచ్ అధికారులు నిర్మిస్తున్న నాలుగు కొత్త ఫ్లైఓవర్ల దృష్ట్యా.. మెట్రో అలైన్‌మెంట్ ఎడమ వైపు సర్వీస్ రోడ్డులో ఉంటుంది. నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్లు, మెట్రో రైల్ పిల్లర్లు, వయాడక్ట్, స్టేషన్‌ల ఇంజనీరింగ్ డ్రాయింగ్‌లు ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా ఇరు వైపుల అధికారులు సమన్వయం చేసుకుంటున్నారు. ఈ కారిడార్‌లోని 6 ప్రతిపాదిత మెట్రో స్టేషన్‌లలో కొన్నింటిని ఫ్లైఓవర్లు మీదుగా ఆటంకం లేకుండా ఎన్‌హెచ్ రెండు వైపుల నుంచి సులభంగా యాక్సెస్ చేసే విధంగా కొద్దిగా సరిచేయనుంది.

మియాపూర్-పటాన్‌చెరు మెట్రో కారిడార్‌ను (సుమారు 13 కి.మీ) ఎన్‌హెచ్ సెంట్రల్ మీడియన్‌లో మెట్రో వయాడక్ట్‌ను నిర్మించాలని ప్రతిపాదించారు. అలాగే ఎన్‌హెచ్ అధికారులు గంగారం (మదీనగూడ ప్రాంతం) వద్ద దాదాపు 1.2 కి.మీల పొడవైన ఫ్లైఓవర్‌ను ప్లాన్ చేస్తున్నందున, హెచ్ఏఎంఎల్, ఎన్‌హెచ్ ఇంజనీర్లు సంయుక్తంగా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్-కమ్-మెట్రో వయాడక్ట్‌ను సంయుక్తంగా నిర్మించే సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తారు. ఇరుకైన స్ట్రెచ్, రహదారికి ఇరువైపులా భూగర్భ/ఓవర్ హెడ్ యుటిలిటీస్ ఉండటం, ఈ స్ట్రెచ్‌లో కుడి వైపున ఒక పెద్ద మతపరమైన కట్టడం ఉండడం వల్ల ఈ డబుల్ డెక్కర్ ప్రతిపాదన జరిగింది. దిగువ స్థాయిలో ఎన్‌హెచ్ ఫ్లైఓవర్, పైస్థాయిలో మెట్రో వయాడక్ట్‌తో డబుల్ డెక్కర్ మార్గం ఉండేలా క్రాస్ సెక్షన్ డ్రాయింగ్‌ను హెచ్ఏఎంఎల్ సిద్ధం చేసి, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) ఆమోదం కోసం సమర్పిస్తుంది. బీహెచ్ఈఎల్ జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న అండర్ గ్రౌండ్ ఫ్లైఓవర్ వద్ద ఎడమ వైపునకు మెట్రో అలైన్‌మెంట్ ఉంటుం ది. బీహెచ్ఈఎల్ జంక్షన్ వద్ద ఉన్న టీజీఎస్ఆర్టీసీ బస్ స్టాప్‌తో బీహెచ్ఈఎల్ మెట్రో స్టేషన్ అనుసంధానం కానుంది.

నాగోల్-ఎల్బీనగర్-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో కారిడార్‌కు స్పర్ లైన్‌గా నిర్మించే మైలార్‌దేవ్‌పల్లి జంక్షన్-కొత్త హైకోర్టు స్పర్‌లైన్‌లో(5కి.మీకిపైగా) మెట్రో అలైన్‌మెంట్ ప్రారంభంలో ఆరాంఘర్ వద్ద పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వేకి ఎడమ వైపున ఉంటుంది. అది పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే, అగ్రికల్చర్ యూనివర్సిటీ ఫ్లైఓవర్ మధ్య సరైన ప్రదేశంలో కుడి వైపునకు (వ్యవసాయ విశ్వవిద్యాలయం వైపు) మళ్లుతుంది. ఈ సమన్వయ సమావేశంలో ఆర్అండ్‌బీ(ఎన్‌హెచ్) ఈఎన్సీ ఐ.గణపతిరెడ్డి, జాతీయ రహదారుల ఎస్ఈ పి.ధర్మారెడ్డి, హెచ్ఏఎంఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.ఆనందమోహన్, ఎస్ఈ వై.సాయప రెడ్డి, జనరల్ మేనేజర్లు బి.ఎన్.రాజేశ్వర్, విష్ణు వర్ధన్ రెడ్డి, ఇతర సీనియర్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

జాతీయ మత్స్య కృషీవలుల దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం డీఎఫ్‌సీఎస్ జిల్లా చైర్మెన్ మన్నె రాజు అధ్యక్షతన ఘనంగా మత్స్యశాఖ-జాతీయ మత్స్య కృషీవలుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి పూర్ణిమ మాట్లాడుతూ ప్రతి ఏడాదీ హీరాలాల్ చౌదరి, అలీఖుని జ్ఞాపకార్థం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వీరు చేపల ఉత్పత్తిలో ఇండ్యూస్‌డు బ్రీడింగ్ ద్వారా అధికం చేయడంలో కృషికిగాను ఈ సెమినార్లు, వర్క్‌షాపులు, ప్రొహిబిషన్లు, ఇంటరాక్టివ్ సెషన్లు విజ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి నిర్వహించినట్టు తెలిపారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం పీఎంఎంఎస్‌వై పథకాన్ని (ఐదేండ్లకుగాను) తీసుకొచ్చినట్టు చెప్పారు. దీని ద్వారా దేశ వ్యాప్తంగా 55 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఉన్నట్టు పేర్కొన్నారు. 22 ఎంటీ చేపల ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా ఉన్నట్టు తెలిపారు. ఈ పథకం ద్వారా మత్స్య రంగంలో ఉన్న వారికి ఆటోలు, ఎంఎఫ్ఆర్‌ఓలు, చేపల చెరువులు, ఆర్ఎస్ఏలు సబ్సిడీ ద్వారా లబ్దిదారులకు ఇవ్వనున్నట్టు తెలిపారు. జిల్లాలో మట్టి పాండ్‌లలో చేపలను పెంచుతున్న రైతుల అనుభవాలను, చేపల పెంపకం, పెట్టుబడి, మార్కెటింగ్ లాంటి విషయాల్లో వివరించడానికి పలువురుని ఆహ్వానించినట్టు తెలిపారు. వీరు మత్స్యకారులకు చేపల పెంపకం గురించి వివరించినట్టు తెలిపారు. డీఎఫ్‌సీఎస్ జిల్లా చైర్మెన్ మన్నె రాజు మాట్లాడుతూ చేపల ప్రొటీన్ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంలో, ఉపాధి అవకాశాలను సృష్టించడంలో, దేశ ఆహార భద్రతకు దోహదం చేయడంలో, చేపల రైతులు పోషించే ముఖ్యమైన పాత్రను గుర్తించడానికి ఈ జాతీయ చేపల రైతు దినోత్సవం ముఖ్యమైన వేదికగా పని చేస్తుందన్నారు. మత్స్యకారులకు నాణ్యమైన చేపపిల్లలను పంపిణీ చేయడానికి, మత్స్య సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ప్రయివేటు కోచింగ్ సెంటర్లను కట్టడి చేయాలి



● నిరుద్యోగులు స్టడీ సర్కిల్స్‌ను వినియోగించుకోవాలి

● ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రయివేట్ కోచింగ్ సెంటర్లను కట్టడి చేయాలని, నిరుద్యోగులు స్టడీ సర్కిల్స్ ను వినియోగించుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి సూచించింది. బుధవారం హిమా యత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రయివేట్ కోచింగ్ సెంటర్ల ఆగడా లు అధికమయ్యాయని, ఒక్కో సెంటర్లలో లెక్కకు మించి ఒకే గదిలో నిరుద్యోగు లకు కోచింగ్ ఇస్తున్నారని వారు ఆరోపించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ అభ్యర్థుల నుండి అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నో ఏండ్లుగా ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం వేచి చూసి పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు చేదు అనుభవాలే ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేల రూపాయలు కోచింగ్ ల పేరిట వసూళ్లు చేస్తున్న నిరుద్యోగులకు మెరుగైన సేవలు అందించడంలో విఫలం అవుతున్నారని ధ్వజమెత్తారు. అదే విధంగా నేడు కొన్ని పోటీ పరీక్షలను వాయిదా వేయాలని నిరుద్యోగులు కోరుతున్నారని, అయితే మెజారిటీ అభ్యర్థుల నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. కొన్ని కోచింగ్ సెంటర్ల యాజమాన్యాలు నిరుద్యోగులను పావులుగా వాడుకుని వారి భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టి వేయడానికి కుటిల నీచ పద్ధతులను ఎంచుకుంటున్నారని వాటి పట్ల నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ప్రభుత్వ పరంగా ఉన్న స్టడీ సర్కిల్స్ ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ స్టడీ సర్కిల్స్‌లో ఉచితంగా మెటీరియల్స్ పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఆఫీస్ బేరర్స్ లింగం రవి, వెంకటేశ్వర్లు, బిజ్జ శ్రీనివాసులు, సత్య ప్రసాద్, ఎం.శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల వేధింపులు అరికట్టాలి

● అంగన్‌వాడీ టీచర్ల రిటైర్మెంట్‌కు రూ.2లక్షలు, ఆయాలకు రూ.లక్ష ఇవ్వాలి

● కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి ● ఈఎస్ఐ, పీఎఫ్, రిటైర్మెంట్ పెన్షన్ కల్పించాలి

● తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బి.శోభారాణి



నవతెలంగాణ-సిటీబ్యూరో

అంగన్‌వాడీ టీచర్లకు రిటైర్మెంట్‌కు రూ.2లక్షలు, ఆయాలకు రూ.లక్ష ఇవ్వాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బి.శోభారాణి డిమాండ్ చేశారు. దేశవ్యాప్త కార్మికుల కోర్కెల దినం సందర్భంగా బుధవారం అల్వాల్ ప్రాజెక్టు ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు పి.శివరాణి అధ్యక్షత వహించగా.. శోభారాణి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్స్‌కు బడ్జెట్ ఇవ్వకుండా జీతాలు పెంచడం లేదని చెప్పడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.2లక్షలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా టీచర్లకి రూ.లక్ష ఆయాలకు రూ.50వేలు ఇస్తున్నట్టు జీవో జారీ చేయడం అన్యాయం అన్నారు. రూ.26వేల జీతం ఇవ్వాలనీ, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలనీ, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలనీ, ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలపై అధికారుల వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రేణుక, అంజమ్మ, తిరుమల, మంజు, సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ, పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
O.S. NO. 191/2023

Between :
నంద కిషోర్ లడ్డ ....వాది
మరియు
కుక్కల అనిల్ కుమార్ మరియు ఇంకొకరు .... ప్రతివాదులు

టు,
ప్రతివాదులు : 1) కుక్కల అనిల్‌కుమార్, తండ్రి : సాంబయ్య, వయస్సు : 37 సం.లు, వృత్తి : ప్రైవేట్ ఉద్యోగి, ఇ.నెం. 1-04, కళ్యాణ క్రిష్ణ అపార్టుమెంట్, నేరేడుమెట్ మండలం, మల్కాజ్‌గిరి జిల్లా.
2) మేక మహేష్, తండ్రి : గట్టయ్య, వయస్సు : 52 సం.లు, సింగరేణి ఉద్యోగి, నివాసం : డిఎ-739, రామవరం, చుంచుపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

పైన తెలిపిన వాది తనకు బాకీవున్న సొమ్ము మరియు వడ్డీతో కలిపి ఉన్న సైకమును రాబట్టుకొనుటకై మీపై పైన తెలిపిన గౌరవ న్యాయస్థానం యందు పైన తెలిపిన దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపించియున్నను తీసుకొనకుండా మీరు కాలయాపన చేయుటమైనది. అట్టిదావా యందు మీ హాజరు కొరకు గౌరవ కోర్టు వారు ది. **19-08-2024**న ఉ.గం. **10.30** ని॥లకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు మీరు స్వయముగా కాని లేక మీ తరుపు న్యాయవాది ద్వారా కాని జవాబు చెప్పుకోనుటకు న్యాయ స్థానం యందు హాజరు కాగలరు. లేని యెడల మీ పరోక్షంగా కోర్టు వారు తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

వాయిదా : 19-08-2024
//కోర్టు వారి అనుమతితో//
కొత్తగూడెం — రావి విజయ కుమార్
ది.10.07.2024 — న్యాయవాది, కొత్తగూడెం.

NOTICE

Notice is hereby given that **SOUMYA DEV CHOWDHURY, Son of Uttam Kumar Chowdhury** is applying to the Secretary to the Government of India in the Home Affairs for naturalization and that any person who knows any Ministry of reason why naturalization should not be granted should send a written signed statement of the facts to the said Secretary...

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT: AT HAYATHNAGAR
O.S.NO.433 OF 2024

Between:
ARUNA RAMESH SILVERU, and others. ...Plaintiffs
AND
R.RAJU, and another ...Defendant's

TO,
1.R.RAJU, S/o Late Ramulu, Aged about: 52 Yrs, Occ: Business, R/o H. No. 6-3-B833, NGO Colony, Vanasthalipuram, Ranga Reddy District.
2.All Concerned.

NOTICE

Please take this notice that the above named Plaintiffs as filed the above O.S. case for Declaration against you and all concerned. The above case posted **on 16-07-2024,** for your appearance **at 10:30 A.M** before the above Hon'ble Court. If anybody have any objection they personally appear before this Hon'ble Court with proper proofs otherwise this Hon'ble Court decide case in absence of you on merits. Therefore, you are hereby directed to appear before this Hon'ble the Court either in person or through your Advocate; else the matter will be decided in your absence. Hence this notice.

(BY ORDER OF THE COURT)
MAATURI. KISHAN RAO
Advocate
#3-1-201/1, Plot No. 43 Seetha Nilayam, Mythri Nagar, L.B. Nagar, Hyd-74, Cell No: 9848813373

IN THE COURT OF XII ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURTS: AT: SECUNDERABAD
O.S.No. 37 OF 2021

Between:
G.P.Chandrasekhar ...Plaintiff
AND
A.S.Rakesh ...Defendants

To,
A.S.Rakesh, S/o Late Sri .A.H.Soma Sundaram,Aged : 43 years, Occ: Business, R/o H.No.6-38/33,Syndicate Colony, Old Bowenpally, Secunderabad-11 ...Defendant

Whereas the Plaintiff has instituted a suit against you for Specific Performance of Agreement of Sale dated 07-06-2018 and costs and you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit on the 31 ST July 2024 at 10-30 'O' clock in the forenoon to answer the claim, and further you are hereby directed to file within 30 days of service of this summons a written statement of your defense and produce on the said day all documents in your possession or power upon which you base your defense.

Take notice that in default of your appearance on above said date and thereafter to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.

By Order of the Court
DLN Goud & T.V.Arvind
Advocates
98480 80428, 90308 42900
Correspondence Address: 11-18-50, Bhagat Singh Nagar, Saroornagar, Hyderabad-35

మహారాజశ్రీ గౌరవ సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం : భువనగిరి
O.S.No.17 OF 2023

మధ్యన:
పగిడిపల్లి వెంకట్‌రావు ....వాది
మరియు
కర్నాటి భాస్కర్ మరియు ఇతరులు ....ప్రతివాదులు

To,
1.కర్నాటి భాస్కర్ తండ్రి:నర్సింహ్మా, వయస్సు :53 సం॥లు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇ.నెం.1-9/1, ప్రభాతనగర్, చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్.
2.గుణపాటి శ్రీధర్‌రెడ్డి తండ్రి: కృష్ణారెడ్డి, వయస్సు:47 సం॥లు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇ.నెం.9-74/1, వీధి నెం.4A, భావూజీనగర్, HMT వాటర్ ట్యాంక్ లేన్, నాచారం, హైదరాబాద్. ....ప్రతివాదులు 1 & 3

ప్రకటన :
ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా వాది మీ పైన కోర్టు నందు Suit For Declaration and Consequential Relief of Cancellation of Reg.Sale deed Doc.No.3033/2021 Dated: 15.11.2021 కేసు వేసినారు. తదుపరి కేసు ది.16.07.2024 (మంగళవారం) పై కోర్టునందు మీరు హాజరుకావాల్సి ఉంది. కావున మీరు గాని లేదా మీ తరపున వకీలు గాని ది.16.07.2024 (మంగళవారం) ఉ॥ 10.30 ని॥లకు పై కోర్టు నందు హాజరుకావాల్సి ఉన్నది. లేని యెడల మీరు ఎక్స్‌పార్టీ అయి గౌరవ న్యాయస్థానము వారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయబడును.
(గౌరవ న్యాయస్థానం అనుమతితో)
సం/-
నాగారం అంజయ్య
న్యాయవాది,భువనగిరి.
సెల్: 9948128048.
తేది:11.07.2024.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, YADADRI BHUVANAGIRI DISTRICT
AT: BHONGIR
Review Petition No.01 of 2024
in
O.S.No.223 of 2023

BETWEEN:
Ravi Khetarpal and Others ...Plaintiffs
AND
1)The Tahsildar, Bibinagar, Yadadri Bhuvanagiri District
2) All Concerned ...Defendants

Notice hereby to the general public that my clients 1) Mr.Ravi Khetar pal, S/o.late Hansraj Khetar pal, Aged about 71 years, Occ: Army Officer (Retd.), 2) Smt. Gitanjali Khetarpal Sen, D/o. Ravi Khetarpal, Aged about 44 yrs, Occ: Private Employee, and 3)Smt.Deepti Badri narayanan, D/o.Ravi Khetar pal, Aged about 42 years, Occ: Private Employee, Above all are presently R/o. # 4A, Rukmini Devi Annexe, West Marredpally, Secunderabad - 500 026, has filed Review Petition No. 01 of 2024 in O.S. No.223 of 2023, on the file of the Honourable Principal Junior Senior Civil Judge, Yadadri Bhuvanagiri District at Bhongir seeking declaration of legal heir of late Smt. Geeta Khetarpal, that my clients has to be declare legal heirs of late Smt. Geeta Khetarpal on this aspect any person or persons have any right, objections or claims against said issue are hereby appear personally or through pleader / Advocate with all documentary proofs before the Honourable Court **on 26.07.2024 at 10.30 a.m.,** if in case any no objections are received the case will decided as per law.

(BY Order of the Court)
BHASKAR MUTHYALA
Advocate
Flat No.104, 1 Floor, Priyanka Residency, Adj. O.U.T. Colony, Kapra, Hyderabad-500 094.
(M) 7093140121

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM VI ADDITIONAL METROPOLITAN MAGISTRATE MEDHCAL:: MALKAJGIR DISTRICT; AT :: L.B.NAGAR
O.S.NO. 2007 OF 2022

BETWEEN:
Yenduri Satya Venkata Nagabushanam ....Plaintiff
AND
Alapati Venkata Krishna Rao ....Defendant

To,
Alapati Venkata Krishna Rao, S/o A. Bhawan Narayana, R/o Flat No. 303, Panchavati Apartments, Ward – Block: 15 - 31, Kukatpally, R.R.District.

Please take notice that the above named plaintiff has filed the above said suit bearing O.S.No. 2007/2022 for recovery of money against you and the said suit is posted to 30.07.2024 for the purpose of your appearance. Hence you are hereby requested to appear before the above said court on 30.07.2024 at 10.30 a.m either in person or through an advocate, otherwise, the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//
P.S.Sai Babu
N.Usha Rani
N.Vikas
Counsel for Plaintiff

మహారాజశ్రీ మచిలీపట్నం అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో (కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్)
E.P.No. 5/2024
in
O.S.NO. 12/2020

Between:
Kusam Bhaskara Rao and another ...D.Hrs/Plaintiffs
AND
Mallena uma prasad (died) and others ...J.Drs/Defendants.

To :
J.Dr.No.6 : Oggu Venkata Padma Vallabha, S/o. Late Oggu Venkata Moksha Rama Rao, Hindu, a/a 53 years, Software Engineer, Resident of Flat No.G-2, Plot No.42-43, Pavani Home Apartments, Jaya Nagar, Madhavi Society, Near Satavahana School, Kukat pally, Hyderabad.
J.Dr.NO 7 : Oggu Venkata Sesha Sudarshan, s/o. late Venkata Moksha Rama Rao, Hindu, a/a 49 years, Accountant, resident of H.No.8-4-368/G/25, Goutampuri colony, Opp. Don Bosco Degree college, Moti Nagar, Hyderabad.
J.Dr.No.18 : Bommadevara Deepti Krishna @ Sankineni Deepti Krishna, W/o. Sankineni Abhinav, Hindu, a/a 39 years, Employee, Resident of MIG-57, APIIC colony, IDA, Jeedimetla, Qutbullapur, Rangareddy, Hyderabad, Telangana.
J.Dr.No.19 : Bommadevara Anjani Pratyusha, @Kola Anjani pratyusha, W/o.Kola Harsha, Hindu, a/a 35 years, Employee, resident of MIG-57, APIIC colony, IDA, Jeedimetla, Qutbullapur, Rangareddy, Hyderabad, Telangana.

పై నంబరు E.P.లో JDrs No. 6,7, 18 మరియు 19 వారలకు

పై నంబరు EP Notice (0.21 R.34 CPC) ల అమలు నిమిత్తం ది. 31-07-2024 వ తేదీకి వాయిదా అయి వున్నది. సదరు వాయిదా రోజున పై కోర్టువారి ఎదుట ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను లేనియెడల మీ వరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 31-07-2024
ఇట్లు
ఎం . రవీంద్ర
ఎం.శ్రీనివాస పెదమాళ్ళు
న్యాయవాదులు, మచిలీపట్నం.

IN THE COURT OF HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT :: MALAKAJGIRI
O.S.No.317 of 2022

Between:-
G.Deepthi Reddy, W/o.G. Pratap Reddy ...Plaintiff
And
B.Sirisha, W/o.Sanjeeva Reddy ...Defendant

Legal Notice

General Public are hereby Notified that my Client G.Deepthi Reddy has filed the above Suit for Eviction & for Recovery of amounts in respect of her Premises No.2-2-24/2 situated in Plot No.2 in Hanuman Sai Nagar, Uppal village & Mandal, Medchal-Malkajgiri.

That the above case is posted for hearing on **25/7/2024** for appearance of Defendant herein and she is hereby called up on to appear before the Hon'ble Court on the said date at **10.30 AM** failing which, the matter will be decided in her absence and no Objection of whatsoever nature will be entertained thereafter.

// By Order of Court //
Sd/-
V.Rajashekar Reddy,
A.S.Shanker Goud,
Advocates.
Plot. No.9 Lothukunta, Main Road, Alwal, Secunderabad-15
Mobile No.7672018397

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIVADDL. METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.NO.447 OF 2024

Between:
Smt.Ranga Navya & Another ...Plaintiffs
AND
1.Smt.Ranga Nagalakshmi
2.The Tahasildhar, Abdullapurmet mandal, Ranga Reddy Dist.
3.All concerned ...Defendants

PUBLIC NOTICE

That the above named plaintiffs filed the above suit for declaration to declare them as legal heirs of Late Ranga Nagesh who died on 16.03.2013 and consequently to declare them as absolute owners and possessors of schedule properties and the above suit posted on 22.07.2024 before this Hon'ble court for any objections if any objections personally is/are having any objections appear before Hon'ble court **on 22.07.2024** at about **at about 10.30 Am** either in person or through an Advocate failing which the matter will be decided as per law in your absence.

SCHEDULE A PROPERTY

All the part and parcel of open plot Bearing No.20, admeasuring 300 sq. yards, equivalent to 250.83 sq. meters in survey No.s. 120,122, 12 4/1, 124/2, 125, 126, 127, 139,140, 141, 155, 156, and 157 situated at Kuntloor Revenue village and Gramapanchayath, Hyathnagar Revenue mandal (Old) Now Abdullapurmet Revnue, Mandal, Ranga Reddy District and bounded by North: Plot No. 19 part
South: 25' Wide Road
East: Plot No. 21
West :Neighbor's land

SCHEDULEB PROPERTY

All that part parcel of premises the open House plot with in Survey No. 345, Block No.8 inside Residential Zone, admeasuring 244 sq.yards equivalent to 204.01.sq.Yards meters, situated at near Indira nagar, Chityal Village and mandal, Nalgonda Dist. and bounded by North: Others plot,
South:Land of Muppa Sukender Reddy (Vendor)
East: 25 wide Road
West:Land of Yanala Yadagiri Reddy.

(BY ORDER OF THE COURT)
M/s.KG.JANARDHAN REDDY K.RAMA SWAMY, G.SRI HARI REDDY, G.SRINIVAS REDDY.
Advocates
Office. H.No. 17-1-209/20A IS SADAN complex Santhosh Nagar, Hyd. Cell. 9848805344

IN THE COURT OF HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE - CUM - ASISTANT SESSIONS JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT : MEDCHAL
O.S.NO. 261 OF 2018

Between:
M/s. Victory Avenues Pvt.Ltd., ... Plaintiff
AND
Suresh Narayan Mathur & another ... Defendants

To,
1. Suresh Narayan Mathur, S/o. Late. Rai Sadguru Narayan Aged about 77 Years, occ: Scientist., R/o. 32, LIC Colony, Indira Park, Lower Tank Bund, Hyderabad.
2. Smt. Rukhya Fatima, W/o. Late. Diyanat Hussain, Aged about Major, occ: House Hold, R/o. Flat No.401, West park, A.C. Guards, Hyderabad.

Please take notice that the Plaintiff have filed above present suit against you for declaration and perpetual injunction. The case is stands posted for your appearance on 01-08-2024 at 10-30 A.M. before the Hon'ble Court. As such you are hereby required to appear either in person or through Advocat, failing which the matter will be decided as per law.

//BY ORDER//
Sd/- MUNGI JAYAPAL REDDY
Advocate
O/o. 1-29/2/1, Narsingi Village, Near P.S. Narsingi, Machirevul X Road, Beside Govt Hospital, Gandipet Mandal, Rangareddy District.
Cell : 8297011882

గౌరవనీయులైన IIIవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కమ్ప్రొఇబిషియేషన్ మరియు ఎక్సైజ్ ప్రత్యేక కోర్టు సంగారెడ్డిలో
O.S.NO. 781 ఆఫ్ 2023

మధ్య:
షేక్ రహ్మత్. .. వాది.
మరియు
శ్రీమతి షాహీన్ ఫాతిమా. ... ప్రతివాది.

నోటీసు

కు,
శ్రీమతి షాహీన్ ఫాతిమా W/o. నవీద్-ఉల్-ఇస్లాం వయస్సు 47 సంవత్సరాలు, Occ: గృహిణి, R/o. H. No.16-2-668/3, న్యూ మలక్పేట్, హైదరాబాద్.

మీకు వ్యతిరేకంగా **నం25 స.నెం 356, 144** చదరపు గజాలు. నల్లబ్‌గడ్డ, సంగారెడ్డి పట్టణం మరియు జిల్లా లోని ప్లాట్ సంబంధించి **13-03-2014** తేదీ నాటి నిర్దిష్ట విక్రయ ఒప్పందానికి సంబంధించి ఇక్కడ వాది దావా వేసినట్లు గమనించండి.. ఈసూట్ **27-08-2024**న పైన పేర్కొన్న కోర్టు ముందు చెప్పిన తేదీ ఉదయం **10:30** గంటలకు హాజరు కావడానికి పోస్ట్ చేయబడింది. కాబట్టి, **27-08-2024**న పైన పేర్కొన్న కోర్టు ముందు హాజరు కాగలరు. వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా మీరుకుణ్ణంగా నిర్దేశించబడినట్లయితే, విషయం వినబడుతుంది మరియు మీరు లేనప్పుడు వ్యతిరేకంగా తీర్పు నిర్ణయించడం జరుగుతుంది.

// కోర్టు ఆదేశం ప్రకారం //
CH. బస్వరాజ్,
కె. నందుకుమార్,
CH. శివశంకర్,
న్యాయవాదులు,
సంగారెడ్డి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | జూలై 11, 2024 | www.navatelangana.com

డ్రయినేజీ నాలా నూతన పైప్‌లైన్ పనులను త్వరలో ప్రారంభిస్తాం

నవతెలంగాణ-ముషీరాబాద్



ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లో రూ.50 లక్షల నిధుల మంజూరుతో కచ్చా నాలా నూతన పైప్‌లైన్ పనులు త్వరలో ప్రారంభిస్తామని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. గాంధీనగర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ నుండి ఆర్‌టీసీ క్రాస్ రోడ్డు వెళ్లే దారిలో జవహర్ స్కూల్ వద్ద వరదనీరు నిలిచిపోయి, చాలా కాలంగా స్థానికులు ఎదుర్కుంటున్న తీవ్ర సమస్యను ఎట్టకేలకు కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ ప్రత్యేక చొరవతో రూ.50 లక్షల జనరల్ ఫండ్ నిధులను మంజూరు చేయించి అతిత్వరలో కచ్చా నాళ నూతన పైప్‌లైన్ పనులను ప్రారంబి స్తున్నట్లు తెలిపారు. జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలాం, వర్క్ మహేష్‌తో కలిసి బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్, కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ నూతన పైప్ లైన్ ఏర్పాటు చేసే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీకాంత్, ఆకుల సురేందర్, నవీన్ కుమార్, సాయి కుమార్, డొనేటి సత్యం, ఆనంద్ రావు, నీరజ్ స్థానికులు భూమయ్య, యేసు, రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.

దళిత బహుజన పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నక్కా రాజేందర్ రావు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



హన్మకొండ, కుమార్ పల్లి దళిత బస్తీకి చెందిన సీనియర్ నాయకులు వివిధ దళిత సంఘాలలో రాష్ట్ర స్థాయిలో పని చేసిన నక్కా రాజేందర్ రావును దళిత బహుజన పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారు. ఈ మేరకు బుధవారం పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ తమ పార్టీలో చురుకుగా పని చేస్తానని పార్టీ కేంద్ర కమిటీకి రాజేందర్ రావు చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని పార్టీలో చేర్చుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం వివిధ స్థాయిల్లో ఉద్యమం చేసి బాధితుల పక్షాన నిలబడిన ఒదుకు పార్టీలో సముచిత గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణలో దళిత బహుజన జాతులను పొలిటికల్ పవర్ సాధన కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచన విధానంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సామాజిక వర్గాల జీవన, ఆర్థిక అభివృద్ధి కోసం, రాజ్యాంగ హక్కుల సాధన, రక్షణ కోసం రాజేందర్ రావు కృషి చేస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.అదే విధంగా పార్టీ మండలం, నియోజక వర్గం, జిల్లా, నగర శాఖలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, వచ్చే నెలలో హన్మకొండ, వరంగల్ రూరల్ జిల్లాల పార్టీ సదస్సును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని ఆయనకు సూచించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దాసరి అన్నపూర్ణ, రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేదవృత్, ప్రధాన కార్యదర్శి బీరం సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్ యూపీహెచ్‌సీ ముందు నిరసన



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా వైద్య ఆరోగ్య ఉద్యోగుల డిమాండ్స్ ని పరిష్కారం చేయాలని కోరుతూ సుల్తాన్ బజార్ యూపీహెచ్‌సీ వద్ద ఫ్లకార్డు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఎ (ఎఫ్) లు రమాదేవి, నాగమణి, మాధవి, మరియమ్మ, నర్సింగ్ ఆఫీసర్ సుధారాణి, ల్యాబ్ టెక్నీషియన్ లలిత, డి ఓ ఆర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌టీ పార్క్ గేటు తాళాలు తొలగించి ప్రవేశం కల్పించాలి

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని రాంనగర్ డివిజన్ ఎస్‌ఆర్‌టీ పార్కు ప్రజలకు ఉపయోగపడకుండా తాళాలు వేస్తున్నారని పార్కు గేటు తాళాలు తొలగించి ప్రజలకు ప్రవేశం కల్పించాలని కృష్ణా నగర్ బస్తీ ప్రెసిడెంట్ వై.శాంతి కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. రాంనగర్ ఎస్‌ఆర్‌టీ పార్క్ కృష్ణానగర్ బస్తీకి సంబంధించిన బార్డర్ లో ఉందన్నారు. పార్క్ పెద్దగా ఉన్నందున స్థానికంగా ఉంటున్నటువంటి ప్రజలకు పార్కులో తాళాలు ఉండడంతో చుట్టూ తిరిగి రావాల్సి వస్తుంద న్నారు. దాదాపు బస్తీల సంబంధించిన 8వేల మందికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీని అంతటికి కారణం విజయరావు పార్క్ ప్రెసిడెంట్ గా వచ్చిన వచ్చిన తర్వాత సమస్యలు ఎక్కువ అవుతున్నాయని పార్కులోని వాటర్ బోర్డ్ కనెక్షన్ తీసివేశారని ప్రజా అవసరాలకు పార్కు గేటు తాళాలు తొలగించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడంలేదన్నారు. దళిత బస్తీ వాసులమైనటు వంటి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి వారిపై దళిత సంఘాలు ఏకమై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆర్ఎంపీ, పీఎంపీ సేవలను ప్రభుత్వం గుర్తించి వారికి న్యాయం చేయాలి

● ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-ముషీరాబాద్



ఆర్ఎంపీ, పీఎంపీ సేవలను ప్రభుత్వం గుర్తించి వారికి న్యాయం చేయాలని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జేఏసీ చైర్మెన్ ప్రొఫెసర్ కోదండరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేద ప్రజలకు ప్రాథమిక స్థాయిలో వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ, పీఎంపీ లా సేవలను మెరుగుపరిచి గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన జీవోలను అమలు చేసి వాళ్లకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేసి వాళ్ల స్థాయిలో వైద్యం అందే విధంగా చేయాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వాలపైన ఉందన్నారు. పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం చేస్తున్న వారిపైన కేసులు బనాయించి అరెస్టు చేయడం అనేది ఈ సమస్యకు పరిష్కారం కాదని తెలిపారు. వాళ్లకు ఏదైతే ప్రభుత్వాలు ఇచ్చిన జీవోలు ఉన్నాయో వాటిని అమలు చేసి వాళ్ల పరిధి విధించి వారి పరిధిలో వైద్యం చేసే విధంగా చేయడమే దానికి సరియైన పరిష్కార మార్గమన్నారు. మీపై దాడులు జరుగుతున్నాయని వైద్యవృత్తులకు దూరంగా ఉండడం వీలు లేదు విజ్ఞాన దర్శని ప్రజా వైద్యం అవసరాలు దృష్టిలో పెట్టుకొని మెడికల్ కౌన్సిల్ వారిని డాక్టర్స్ అసోసియేషన్ వారిని, ఆర్ఎంపి, పిఎంపి సంస్థలను కూర్చోబెట్టి ఒక్క వేదిక ఏర్పాటు చేస్తే దానికి ప్రత్యేక మార్గాన్ని కూడా ఆలోచించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ సమస్యపై పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి సంఘాల నాయకులు చొప్పరి శంకర్ ముదిరాజ్, బాల బ్రహ్మ చారీ, పులగం మోహన్ ,హుస్సేన్, వెంకట్ రెడ్డి, పంగ మల్లేశం, హరి బాబూ, రాజమౌళి, రామ శంకర్, రవి శంకర్, తహేర్, పిట్టల నాగేశ్వర్ రావు, గడాసు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

కార్మిక సంఘాలతో చర్చలు జరపని కాంగ్రెస్ ప్రభుత్వం

● సీఐటీయూ అంబర్ పేట్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

నవతెలంగాణ-అంబర్‌పేట



పారిశ్రామికవేత్తలకు, ఐటీ అధిపతులకు, పరిశ్రమల యజమానులకు, బడా కాంట్రాక్టర్లతో అనేకమార్లు సభలు, సమావేశాలు నిర్వహిస్తున్న రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి నేటికీ కార్మిక సంఘాలతో చర్చలు జరపడానికి ఏ ఒక్క రోజు అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని సీఐటీయూ అంబర్‌పేట జోన్ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్స్ డిమాండ్ డే సందర్భంగా బుధవారం కమిటీ ఆధ్వర్యంలో వివిధ కార్మిక అడ్డాలైన నల్లకుంట ఆటో స్టాండ్, బీరప్ప ఆటో స్టాండ్, బతుకమ్మకుంట లేబర్ అడ్డా, శివం రోడ్డు ట్రాలీ ఆటో స్టాండ్, చే నెంబర్ డీసీఎం స్టాండ్, గోల్నాక లేబర్ అడ్డా, అలీ కేఫ్ చౌరస్తా డీసీఎం స్టాండ్ లలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ అంబర్ పేట్ జోన్ కన్వీనర్ జి.రాములు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చి కార్మిక వ్యతిరేక చట్టాలను మరింత వేగవంతం చేస్తూ కార్మిక హక్కులను కాల రాస్తూ యజమానులు, పెట్టబడిదారుల జేబులు నింపే విధంగా ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. ఇప్పటికే నేషనల్ మానిటైజేషన్ పేరుతో దేశంలో ఉన్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పెట్టుబడి దారులకు కారుచౌకగా కట్టబెట్టి దేశ సంపద మొత్తం కొల్లగొట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న బొగ్గు బ్లాక్‌లను కేంద్ర బీజేపీ ప్రభుత్వం కారు చౌకగా పెట్టుబడదారులకు వేలం వేస్తూ అమ్మేస్తున్నారని, కార్మికుల పొట్ట గొట్టే నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి అమలు చేస్తామని బహిరంగంగా ప్రకటించిందని, కనీస వేతనం రూ. 26,000 సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై బీజేపీ ప్రభుత్వం నోరు మెదపడం లేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఇప్పటి వరకు ఏ ఒక హామీ అమలు కాలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి కార్మికులతో చర్చించి కార్మిక అనుకూల విధానాలు తీసుకొచ్చి ప్రజాపాలన సాగించాలని డిమాండ్స్ డే సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర కోశాధికారి కె.అజయ్ బాబు, అంబర్ పేట్ జోన్ కమిటీ సభ్యులు ఎల్.సోమయ్య, బి.సుబ్బారావు, బి.లక్ష్మణ్, కార్మిక నాయకులు యాదయ్య, శ్రీహరి, పాషా తదితరులు పాల్గొన్నారు.



ఆక్రమణ కూల్చివేత

నవతెలంగాణ-మెహిదీపట్నం

పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ హైవే పిల్లర్ నెంబర్ 88 దగ్గరలోని మహావీర్ కన్స్ట్రక్షన్ వద్ద అక్రమంగా నిర్మించిన షెడ్డును పోలీసు బందోబస్తు మధ్యన ఖైరతాబాద్ జోన్ సర్కిల్ 13 టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేసినారు. ఈ సందర్భంగా సెక్షన్ ఆఫీసర్ ప్రకాష్ మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఈ కూల్చివేతను చేపట్టినట్టు తెలిపారు. భవన నిర్మాణదారులు జీహెచ్‌ఎంసీ నుండి కావాల్సిన అనుమతులు తీసుకున్న తర్వాతనే నిర్మాణాలు చేపట్టాలని ఆయన సూచించారు. లేకపోతే అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ విజయ శ్రీ టౌన్ సిబ్బంది పాల్గొన్నారు .

కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్ ఆర్‌వి కర్ణన్‌కు విజ్ఞప్తి..

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్‌ఎం) పనిచేయుచున్న దాదాపు 17వేల మంది కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని తెలంగాణ ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్ ఆర్.వీ.కర్ణన్‌కు వినతి పత్రం అందజే శారు. యూనియన్ అధ్యక్షులు ఎన్.నరసింహ, ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ కన్నా మాట్లాడుతూ.. ఉద్యోగస్తులందరికీ ప్రతినెల 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలన్నారు. పిఆర్‌సిలో రావాల్సిన ఏడు నెలల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరమన్నారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఉద్యోగుల పరిస్థితిని గమనించి రాష్ట్ర ప్రభుత్వంతో నిధులు సమకూర్చి ఉద్యోగులకు జీతాలు చెల్లించినందుకు కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. జీవో510 అన్యాయం జరిగిన ఉద్యోగస్తులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగుల బాలసుబ్రమణ్యం, రాష్ట్ర ఎన్‌హెచ్ ఉపాధ్యక్షు లు సరికొండ సురేష్ గౌడ్, ఆయుష్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ .శ్రీనివాస్ , లోకేష్ , న్యూట్రిషన్ కౌన్సిలర్ గణేష్, జ్యోతి, వరలక్ష్మి, టీ.బీ. అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమశేఖర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
గురువారం | జూలై 11, 2024 | www.navatelangana.com

'వైబ్ అండ్ రిలాక్స్' రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

చింతల్ ప్రధాన రహదారిలోని రిడ్జ్ టవర్స్ సమీపంలో నిర్వాహకుడు రోహిత్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "వైబ్ అండ్ రిలాక్స్" అరేబియన్ మండి రెస్టారెంట్‌ను బుధవారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినూత్న వాతావరణంలో రుచికరమైన భోజనాన్ని విని యోగదారులకు అందిస్తూ వ్యాపారం దినదినాబి వృద్ధి చెందలన్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ సహకార బ్యాంక్ చైర్మెన్ మిద్దెల బాల్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, ఈ.మురళీ, సంతోష్, సత్యానారాయణ యాదవ్, నల్లా వేణు, వెంకట్ పాల్గొన్నారు.



నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న టెండర్లను వెంటనే రద్దు చేయాలి..

- జేఎన్‌టీయూహెచ్ జేఏసీ చైర్మెన్ బొట్ల బిక్షపతి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న టెండర్లను వెంటనే రద్దు చేసి, నూతన టెండర్లను ఆహ్వానించాలని జేఎన్‌టీయూహెచ్ జేఏసీ చైర్మెన్ బొట్ల బిక్షపతి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీలో గత కొంత కాలంగా టెండర్లు మారడం లేదు. ప్రతి సంవత్సరం పనికి తగిన విధంగా ఎస్టిమేట్ చేసి, ఆన్లైన్ టెండర్లను ఆహ్వానించి యూనివర్సిటీ నిబంధనలను ప్రకారం టెండరు దారులకు పనులు అప్పగించడం ఆనవాయితీ అన్నారు. జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీలో ఎస్టేట్ అధి కారుల పర్యవేక్షణ లోపంతోనే పలు సమస్యలు తలెత్తుతున్నా యన్నారు. నూతన బిల్డింగ్స్, సివిల్ వర్క్స్, పెయింటింగ్, ఫర్నిచర్, సామాగ్రి సప్లై, కెమికల్స్ సప్లై, స్టేషనరి, యూనివర్సిటీకి అవసరానికి తగినట్లుగా ఒక లక్షకు పైగా ఖర్చుతో కూడిన పనులకు అర్హతలు కలిగిన వారికి యూనివర్సిటీ ఆన్లైన్ లో టెండర్లను పిలిచి పనులు పూర్తి చేస్తారన్నారు. టెండరు దారులు అదే అదునుగా చేసుకుని యూనివర్సిటీ అధికారులు కొందరి కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయన్నారు. యూనివర్సిటీ లోని టెండర్లు ఉన్నవారికీ ఇప్పించడం లేదా వారికే రిన్యువల్ చేయడం జరుగుతుందన్నారు. అలా జరగడానికి యూనివర్సిటీ అధికారుల సహకారం ఉందన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. యూనివర్సి టీలో ప్రస్తుతం నెలకొన్న సమస్యల నేపథ్యం వెనుక కొందరి అధికారుల మెప్పు పొందేందుకు, వ్యక్తిగత స్వార్థంతో తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తన అనుచర వర్గంతో సమస్యలు సృష్టించి వారే పరిష్కరిస్తున్నట్లు ఓ ముఖ్య అధికారి నటిస్తున్నారన్న అనుమానాలు కూడా యూనివర్సిటీలో గుప్పు మంటున్నాయన్నారు. కొన్ని టెండర్లలలో ఎవరు జోక్యం చేసుకోరని మాట్లాడుకుంటున్నారని, ఒకవేళ టెండర్లను నోటిఫికేషన్ ఇస్తే సహకారం ఉన్న టెండరుదారులు టెండర్లు వేసే సమయంలో అధికారుల సూచనలతో వారికి తెలిసిన వారిచేత ఎక్కువ వేయించి వారి టెండర్లను మాత్రం తక్కువ వేసి టెండర్లను కైవసం చేసుకుంటారని, ఉద్యోగులకు, టెండర్లకు మధ్య ఒప్పందాలు ఉండడంతో ఇతరులు టెండర్ల పాల్గొన్న వారికి ఆశాభంగమేనన్నారు. వేరేవరైనా టెండర్లను దక్కించుకుంటే వాళ్ళ అనుచర వర్గాల నుంచి, కొందరి చేత ఫిర్యాదులు చేయించి డిఫాల్ట్ చేయించి భవిష్యత్తులో పాల్గొనకుండా కూడా పథకం ప్రకారం నడుచుకుంటూ ఉంటారని ఆరోపణలు ఉన్నాయన్నారు. అందుకు నిదర్శనంగా డిపార్ట్మెంట్స్ లలో, క్యాంపస్ ఆవరణంలో ఎక్కడి పడితే అక్కడ చెత్త, చెదారం, ప్లాస్టిక్ బాటిల్స్ ఉన్న, సెక్యూరిటీ సిబ్బంది తక్కువున్నా, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పని లోపమున్న, టెండరు దారులు నాసిరకంగా పనిచేస్తున్న కూడా అధికారులు పట్టించుకోకుండా బిల్లులను ఇస్తున్నారన్నారు. అలాంటి టెండర్లను రద్దు చేయాల్సింది పోయి వారికే మళ్ళీ టెండర్లు రిన్యువల్ చేస్తున్నారన్నారు. ఉద్యోగులను ప్రశ్నిస్తే మంది సరిపోను లేరని, స్వీపర్లైతే ఊడ్చినా ఉడ్వకున్నా అందరిచేత సంతకాలు పెట్టించాలని హుకుం జారీ చేస్తారని స్వీపర్స్ చెప్తున్నారన్నారు. వారిని నిలదీయలేక ఉద్యోగులు లేదా సంబంధిత వ్యక్తులు సంతకం పెట్టేస్తున్నారని, దానిని అలుసుగా తీసుకొని ఉద్యోగులను తగ్గించి టెండరు దారులు సొమ్ము చేసుకొంటున్నారన్నారు. సెక్యూరిటీ గార్డుల టెండర్లను సామర్థ్యం కంటే తక్కువ మందిని పెట్టి వారినే ఓవర్ టైమ్ పేర్లతో కాలం వెళ్లబుచ్చుకొని యూనివర్సిటీ నిధులను స్వాహా చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఫిర్యాదులు చేసినప్పుడు స్లీపర్స్, గార్డెనర్స్ చేసే పనిని ప్రైవేట్ వారిని రప్పించి బుల్డోజర్, ట్రాక్టర్లు పెట్టి యూనివర్సిటీ ధనాన్ని దుబారా చేస్తున్నారన్నారు. కొన్నిచోట్ల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సరిగా పనిచేయకపోవడం తో సమస్యలు జఠిలం అవుతున్నాయన్నారు. యూనివర్సిటీలో సివిల్ వర్క్స్ చేసిన కూడా నాసిరకం వాడటంతో వాటర్ లీకేజీ, పైపులు పగలడం, నల్లాలు విరగడం, వాటర్ ప్లాంట్స్ పాడవడం పరిపాటి అయిందన్నారు. నూతన బిల్డింగ్స్ కొట్టడంలో నాణ్యమైన సామాగ్రి వాడకపోవడంతో పగుళ్ళు, వాటర్ లీకేజీలకు గురౌతున్నాయన్నారు. కాంట్రాక్టర్లకు మాత్రం యూనివర్సిటీ బిల్లులు చెల్లించడం తప్పడం లేదన్నారు. ఎస్టేట్ ఉద్యోగులు నియమ నిబంధనలను మాత్రం రికార్డుల్లో భద్రపరుస్తున్నారన్నారు. టెండరు దారుల చేత పనిచేయించడాన్ని, నాణ్యత పరిక్షించడాన్ని మాత్రం గాలికొదిలేస్తున్నారన్నారు. ప్రశ్నిస్తే అధికారుల చెప్పినట్లు వ్యవహరిస్తున్నామని బదులిస్తున్నారన్నారు. బిల్డింగ్స్, ఎలక్ట్రిక్, ఫర్నిచర్, డ్రయినేజీ పైపులైన్, ఇతర సివిల్ వర్క్సలలో వాడే సామాగ్రి నాణ్యత లోపమా, చేసే పని విధానంలోని నాణ్యత లోపమా, డిజైన్ లోపమా అని ఎస్టేట్ అధికారులు నాణ్యతను అంచనా వేయలేక పోవడమా లేక బినామీ అధికారుల జోక్యం వల్లనో తెలియదు కానీ, సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని టెండర్లు యూనివర్సిటీకి అవసరమా అని యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ ఒకసారి ఆలోచించాలని జేఎన్‌టీయూహెచ్ జేఏసీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా యూనివర్సిటీ ప్రభుత్వ సొమ్మును మాత్రం వృధా చేస్తున్నారన్నారు. ఇకనైనా ఎస్టేట్ అధికారులపై, టెండర్లపై, బినామీ టెండర్లపై, సహకరిస్తున్న ముఖ్య అధికారైనా సరే వారిపై కన్నేసి కఠిన చర్యలు చేపట్టి యూనివర్సిటీలో పేరుకుపోయిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. యూనివర్సిటీలోని ప్రభుత్వ ధనాన్ని బకాసురుల నుండి రక్షించాలని జేఎన్‌టీయూహెచ్ జేఏసీ తరపున హెచ్చరించారు. యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ బుర్ర వెంకటేశం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు తక్షణమే స్పందించి వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని ఎస్టేట్ అధికారులను అప్రమత్తం చేసి యూనివర్సిటీలో అన్ని టెండర్లను రికాల్ చేసి నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న టెండర్లను వెంటనే రద్దు చేసి నూతన టెండర్లను ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు.

డ్రయినేజీ పనులు పూర్తి చేయాలి

- కార్పొరేటర్ మహేందర్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

భూగర్భ డ్రయినేజీ పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. మూసపేట డివిజన్ లోని కబీర్ నగర్ బస్తీలో రూ. 8 లక్షల నిధులతో యూజీడీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ డ్రయినేజీ లైను పాతది కావడంవల్ల మాటిమాటికి పాడైపోయి సమస్యలు ఎదురవడంతో, కొత్త పైప్ లైన్ వేయించా లన్నారు. బస్తీ వాసులకు డ్రయినేజీ సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. వీలైనంత త్వరగా ఈ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ కు ఆదేశించారు. యూజీడీ పైప్ లైన్ వేసే ప్రాంతంలో స్థానికులు, వారి ఇండ్లకు ఎలాంటి సమస్యలు లేకుండా, ముందే ఆ డ్రయినేజీ లైన్ కనెక్షన్ చూసుకోవాలని పేర్కొన్నారు.



ఏదైనా సమస్య ఉంటే వెంటనే మరమ్మతు చేసి ఆ కొత్త లైన్‌కి కలుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ ప్రకాష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శివ, బస్తీ అధ్యక్షులు జోసఫ్, బీజేపీ రాష్ట్ర నాయకులు మల్లేష్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్ర స్వామి, భాస్కర్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ చారి, రమేష్ నాయర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీఎన్ఆర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లిలో కీర్తి శేశులు వడ్డేపల్లి పల్లి నర్సింగ్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, భూ ఖనిజా అభివృద్ధి శాఖ మాజీ చైర్మెన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, దివంగత నేత కీ॥శే వడ్డేపల్లి నర్సింగ్ రావు 72'వ జన్మదిన వేడుకలు, కూకట్‌పల్లిలోని తాండ్ర పాపారాయుడు సర్కిల్ లో ఉన్న వీఎన్ఆర్ విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. వి.ఎన్.ఆర్ ముద్దుబిడ్డ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వేడుకల్లో పాల్గొన్నారు. తన తండ్రి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్సనపల్లి సూర్యారావుతో కలిసి కేక్ కట్ చేసి, వీఎన్ఆర్ అభిమాను లకు, శ్రేయోభిలాషులకు కాలనీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగరావు పుట్టినరోజు వారి అభిమానులతో, అనుచరులతో, శ్రేయోభిలాషులతో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని



తెలిపారు. వారు భౌతికంగా మన మధ్య లేకున్నా, వారి యొక్క జ్ఞాపకాలు మన మదిలో ఎప్పటికీ ఉండిపోతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఎన్.ఆర్ శిష్యులు, కాంగ్రెస్ నాయకులు వి.ఎన్.ఆర్ అభిమానులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని వారికి లైసెన్సులను రద్దు చేయాలి



- జేఎన్‌టీయూహెచ్ జాక్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మంద రంజిత్ కుమార్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని వారికి లైసెన్సులను వెంటనే రద్దు చేసి కళాశాల విద్యార్థులకీ నాణ్యమైన ఆహారాన్ని అందించి కళాశాలకు పూర్వ వైభవం తీసుకురావాలని జేఎన్‌టీయూహెచ్ జాక్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మంద రంజిత్ కుమార్ అన్నారు. గత వారం రోజులుగా ఆహారం విషయంలో తరచూ ఆందోళనలు చేస్తున్నా సమస్యలను పరిష్కరించడంలో విఫలమై ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కళాశాల యాజమాన్యం మీద శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కి రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం రిజిస్ట్రార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సుల్తాన్ పూర్ జేఎన్‌టీయూహెచ్‌లో చట్నీలో ఎలుక ఘటనపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. గత వారం రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా వార్తల్లో నిలుస్తున్న జేఎన్‌టీయూ హెచ్ సుల్తాన్ పూర్ కళాశాల వ్యవహారాన్ని జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ అధికారులు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించినా కూడా పరిస్థితిని అదుపు చేయలేకపోవడం దారుణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాక్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | జూలై 11, 2024 | www.navatelangana.com

డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-ఓయూ

తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డిని తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రతీ వారం జరిగే మార్కెట్లలో ప్లాస్టిక్ కవర్లను ప్రోత్సహించకుండా ఉండాలని, బయో వ్యర్థాలను కంపోస్ట్ చేయాలని, వీధి కుక్కల స్వైర విహారాన్ని కట్టడి చేయాలని ,ఫుట్ పాత్ నిర్మాణాలను చేపట్టాలని, తదితర సమస్యలకు పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు.త్వరితగతిన సంబంధిత మున్సిపల్ అధికారులు, సిబ్బందికి సమస్యలు పరిష్కారించాలని డిప్యూటీ మేయర్ ఆదేశించగా అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కతజ్ఞతలు తెలిపారు.

నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తే పోరాటం ఉధృతం చేస్తాం

సీఐటీయూ రహమత్ నగర్ డివిజన్ కమిటీ



నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

సీఐటీయూ అఖిలభారత కమిటీ పిలుపుమేరకు బుధవారం ఉదయం 10 గంటలకి ఎస్పిఆర్ హిల్స్ చౌరస్తా లో సీఐటీయూ రహమత్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా సీఐటీయూ జోన్ కన్వీనర్ జె స్వామి హాజరై మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి పదేండ్లుగా సాధించిన సంస్కరణలు ప్రయివేటీకరణ విధానాలను వేగవంతంగా అమలుచేసేందుకు ప్రయత్నిస్తున్నదని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తామని బీజేపీ ప్రభుత్వం ప్రకటించిందని.. .బొగ్గు బ్లాకుల వేలానికి పూనుకున్నదని చెప్పారు. లేబర్ కోడ్‌లను అమలు చేస్తే బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బి లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి బి దేవదాస్, నాయకులు టీ భాగ్యరాజ్, ఆర్ జైపాల్, సత్యనారాయణ ,నరసింహ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మోతి నగర్‌లో

మోతీ నగర్ లో బుధవారం కార్మికుల కోరికల దినం డిమాండ్స్ డే సందర్భంగా, మోతీనగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు టి సాయి శేషగిరిరావు, జోన్ కన్వీనర్ అశోక్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బాలు, సోమేశ్, మహమూద్, యాదగిరి, మౌలాలి, గౌడ్ ,వెంకటేష్ ,అలీ ఖాన్, సయ్యద్, లక్ష్మమ్మ, సావిత్రమ్మ ,మణెమ్మ, అడ్డా మీద కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనేక





స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ముజీబ్‌కు సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని(ముజీబ్) 52వ జన్మదిన వేడుకల సందర్భంగా ఆ సంఘం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, ఉపాధ్యక్షులు ఎం.రవి, ఈసీ ముజాహిద్ వారి కార్యవర్గం ఆధ్వర్యంలో బుధవారం నాంపల్లి గృహకల్పలో ఆయనకు పూలబోకే అందించి శాలువాతో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, స్కూల్ ఎడ్యుకేషన్ ప్రాథమిక సభ్యులు సుదర్శన్, కలీమ్, శివ, సూర్య, అనిల్, లక్ష్మీపతి, జాంబయ్య, మీర్జా, దామోదర్, బాలాజీగోస్వామి, పురుషోత్తం పాల్గొన్నారు.

ఓయూలో జియో మాగ్నెటిక్ సర్వే

నవతెలంగాణ-ఓయూ



ఓయూలోని జియో ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో డ్రోన్ మాగ్నెటిక్ సర్వే విజయవంతంగా ముగిసింది. జియో ఫిజిక్స్ రంగంలో అత్యాధునిక పరికరాలు, సమర్థత కలిగిన 'స్లైగర్ జియోసైన్స్ అండ్ ఇంజినీరింగ్ ప్రయివేటు లిమిటెడ్' సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో సర్వే జరిగింది. సర్వేలో జియో ఫిజిక్స్ పీజీ విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు. పరిశోధన రంగంలో అందుబాటులో ఉన్న అత్యాధునిక పరిజ్ఞానం గురించి తెలుసు కున్నారు. 'స్లైగర్ జియోసైన్స్ అండ్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థతో ఓయూకు మధ్య ఎంవోయూ ఉంది. ఒప్పందంలో భాగంగా ఓయూ అధికారులు విద్యార్థుల కోసం జియో సర్వే నిర్వహించాలని ఆహ్వానించారు. ఈ మేరకు అంగీకరించిన స్లైగర్స్ సంస్థ ప్రతినిధులు జియో ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ ఓయూ యూసీఎస్ ప్రిన్సిపాల్, జియో ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొ.బోయిళ్ళ . వీరయ్య పర్యవేక్షణలో డ్రోన్ మాగ్నెటిక్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. జియో ఫిజిక్స్, ఎర్త్ సైన్స్, పరిశోధన విద్యార్థులకు పరిజ్ఞానం పెంచేందుకు ఈ సర్వే ఎంతగానో దోహదపడుతుందని ప్రొ. బి.వీరయ్య తెలిపారు. పీజీ విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, ఫ్యాకల్టీ సభ్యులు ఈ సర్వేలో పాల్గొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో డ్రోన్ ఎగరవే సేందుకు అనుమతి ఇచ్చిన ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.లక్ష్మీనారాయణకు జియో ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ కు కతజ్ఞతలు చెప్పారు.కార్యక్రమంలో పీజీ, పీహెచ్డీ , విద్యార్థులు ,ప్రొపెసర్స్ ,ఉద్యోగులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంపై సెమినార్

నవతెలంగాణ-ఓయూ



వ్యవసాయ రంగ సమస్యలపై బుధవారం ఆర్ట్స్ కాలేజ్ రూమ్ నెం.121 హల్ లో ఒకరోజు సెమినార్‌ను నిర్వహించారు. డా,కాటేపాగ యుగంధర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సెమినార్ లో ముఖ్య అతిథులుగా ప్రొ. విజయ్, ప్రొ. రాములు, ప్రొ. పున్నయ్య, ప్రో,డైసీ, కన్నెగంటి రవి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిటీ సూచనల ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మద్దతు ధరను పున:సమీక్షించాలని, వ్యవసాయ రంగాన్ని శాస్త్రీయబద్దంగా అభివృద్ధి చేయాలన్నారు. పంట మార్పిడి విధానం మృత్తికల పరీక్షలు నిర్వహణ ద్వారా ఉత్పత్తి పెరుగుదలకు తోడ్పడుతుందని వ్యవసాయ రంగం పారిశ్రా మిక,సేవా రంగాలకు ముడి పదార్థాలను అందిస్తూ వాటి అభివృద్ధి కి తోడ్పడుతుందని అదే విధంగా వ్యవసాయ మార్కెటింగ్ లో తగిన సదుపాయాలను కల్పించాలని రైతు తాను పండించిన పంటను నేరుగా వ్యవసాయ మార్కెట్లలో అమ్ముకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కాలర్లు తాళ్ళ అజయ్,దుబ్బ రంజిత్,సుమంత్,బాబు రావు, ఏలెందర్, దేవేందర్,నవీన్,రాము పాల్గొన్నారు.



డిసెంబర్‌లో గ్రూప్ 2 నిర్వహించాలి

● గ్రూప్ 2 నిరుద్యోగులు..

నవతెలంగాణ-బంజారాహిల్స్

డిసెంబర్ మాసంలోనే గ్రూప్ 2 పరీక్ష నిర్వహించాలని గ్రూప్-2-3 నిరుద్యోగులు ప్రభుత్వంకి విజ్ఞప్తి చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిరుద్యోగులు శివానంద స్వామి,మహేష్,ఈశ్వర్,సరస్వతి మాట్లాడారు. గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్ష ఉన్నందున గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని కోరారు. గ్రూప్ 1పరీక్ష విధానం ఒకలా ఉండటం గ్రూప్ 2 పరీక్ష విధానం ఒకలా ఉండడంతో అభ్యర్థులు ఏ పరీక్షకు సిద్ధం కావాలో తెలియని గందరగోళం ఏర్పడుతుందని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ముందుగా ప్రకటించిన తేదీలను మార్చి వేరుగా నిర్వహించాలని కోరారు. దీని ద్వారా నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఇలా పరీక్ష నిర్వహించడం ద్వారా అర్హులైన అభ్యర్థులు అన్ని పరీక్షలు రాయగ లుగుతారని చెప్పారు. పరీక్ష తేదీలను మార్చినట్లు సామాజిక మాధ్యమాలలో వచ్చిన సమాచారాన్ని స్వాగతిస్తున్నామని అదే సమయంలో పోస్టులను పెంచాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందని అన్నారు.

వివేక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి..



● జి చెన్నయ్య

నవతెలంగాణ - బంజారా హిల్స్...

రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య భూమిక పోషించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్ జి చెన్నయ్య కోరారు. బుధవారం మాల మహానాడు జాతీయ కార్యాలయంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్‌లు గోపోజు రమేష్ మన్నె శ్రీధర్ రావులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఎల్లప్పుడూ అండగా ఉండే వివేక్‌కు మంత్రి పదవి లభిస్తే ఆ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాకా వెంకటస్వామి జీవితాంతం కాంగ్రెస్‌లో ఉన్నారని ఆ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ఉండి గతంలో పార్లమెంట్‌లో తెలంగాణ కోసం కొట్లాడిన వారిలో వివేక్ ఒకరని, రెండు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీని గెలిపించుకొని దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయంలో భాగస్వామ్యం అయ్యారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ కార్యకర్తలను నాయకులకు అండగా నిలుస్తున్నారని.. ఇవన్నీ దష్టిలో పెట్టుకొని మంత్రి పదవి ఇవ్వాలని ఎంపీ రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినయ్ కుమార్, పంజాగుట్ట విగ్రహ కమిటీ అధ్యక్షుడు భాను ప్రకాష్, మాల మహానాడు గ్రేటర్ హైదరా బాద్ అధ్యక్షుడు బైండ్ల శ్రీనివాస్, మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ గోకుల్ కళ్యాణ్,డాక్టర్ కుమార్,ఎల్ల స్వామి,గణేష్,బొట్టు అనిల్, శ్రీరామ్,గిరి,జగన్,వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈటలకు సన్మానం

నవతెలంగాణ-ఓయూ



మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులుగా ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా శామీర్ పేట్‌లోని ఫంక్షన్ హాల్ లో జరిగిన కృతజ్ఞత సభలో హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్ ,పాల్గొని ఎంపీని శాలువాతో సత్కరించి రైతునాగలి బహూకరించారు.ఈ కార్యక్రమంలో బానోతు రమేష్ నాయక్, పూల్లూరి భాస్కర్, పాల్గొన్నారు.

13

నవతెలంగాణ

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

గురువారం | జులై 11, 2024 | www.navatelangana.com

చిక్కడపల్లిలో అగ్నిప్రమాదం



నవతెలంగాణ - ముషీరాబాద్

చిక్కడపల్లి ఆర్ టి సి క్రాస్ రోడ్ లోని దత్త సాయి కాంప్లెక్స్ లో షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలు నాలుగవ అంతస్తు వరకు వ్యాపించడంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. హుటాహుటిన పోలీస్ సిబ్బంది ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని నాలుగు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపు చేశారు. పక్కన భవనాలకు మంటలు వ్యాపించకుండా ఫైర్ సిబ్బంది హుటాహుటిన మంటలను అదుపు చేయడంతో ప్రాణ నష్టం తప్పింది. దత్త సాయి అపార్ట్మెంట్ లో గోద్రెజ్ ఆఫీసులో చిక్కుకున్న సురేందర్ అతని స్టాఫ్ శ్రీధర్‌లను చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య తన బృందంతో కలిసి కాపాడి జాగ్రత్త కిందకు దించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డులో భారీగా మంటలు చెలరేగడంతో తీవ్రమైన పొగ కారణంగా కాసేపు ప్రజలు భయాందోళనక గురయ్యారు. పక్కనే మెట్రో స్టేషన్ ఉండడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు ఫైర్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించడంతో ఎవరికి ఎటువంటి హాని జరగలేదు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళల అభివృద్ధికి ప్రాధాన్యత

- మంత్రి సీతక్క
- రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన శోభారాణి



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం, వెంగళరావు నగర్ డివిజన్‌లోని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో, బుధవారం తెలంగాణ రాష్ట్ర సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా శోభారాణి బాధ్యతలు స్వీకరించారు. ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క పాల్గొని, శోభారాణితో వేద పండితులు పూజారుల తో కలిసి బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే మహిళల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ,మహిళల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న మహిళా నాయకురాలు శోభారాణిని చైర్మెన్ గా నియమించటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని అభినందించారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో మహిళా అభివృద్ధి వెనుకబడి పోయిందన్నారు. 2004 నుండి కాంగ్రెస్ పార్టీలో ఉండి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, అనేక విధాలుగా మహిళల అభివృద్ధికి తోడ్పాటును అందించిన శోభారాణిని చైర్మెన్‌గా నియమించినందున మహిళ అభివృద్ధి నూరు శాతం సాధ్యం అవుతుందని అన్నారు.

అనంతరం చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన శోభా రాణి మాట్లాడుతూ తన పైన నమ్మకంతో సీఎం రేవంత్ రెడ్డి తనపై ఎంతో భారం పెట్టి ఈ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఒక మహిళగా తనకు ఎంతో సహాయ సహకారాలు అందించిన మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. 20 సంవత్సరాలుగా సీతక్కతో అనుబంధం ఉందని తెలిపారు. తనకు ఎన్నో విధాలుగా అండగా ఉండి రాజకీయంగా ఎదుగుటకు, మహిళల కొరకు పోరాటాలు చేయుటకు అండగా నిలిచిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విమెన్ చైల్డ్ వెల్ఫేర్ డైరెక్టర్ వెస్లీ, మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ మహిళా క నాయకులు భారీగా పాల్గొన్నారు.

బల్కంపేట ఆలయంలో రథోత్సవం



పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్.

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

బల్కంపేట్‌లోని శ్రీ శ్రీ ఎల్లమ్మ ఆలయంలో జూలై 9 మరియు 10వ తేదీలలో కళ్యానోత్సవమూ, రథోత్సవమూ ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం జరిగిన రథోత్సవంలో రవాణా, బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ గుమ్మడికాయ పగలగొట్టి రథోత్సవం ప్రారంభించారు. అనంతరం తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కాలవ సుజాత, నందిని భట్టివిక్రమార్క, సనత్ నగర్ కంటెస్టెడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే డాక్టర్ కోట నీలిమ కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం నాయకులు అధికారులు అందరూ పాల్గొని తేరులాగి ఉత్సవం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సుమారు మూడు లక్షల పైగా భక్తులు హాజరయ్యారు, నీరు, అన్నదానం, ఉచిత ప్రసాద వితరణతో సహా ఏర్పాట్లను భక్తులకు ఏర్పాటు చేశారు. అమ్మవారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గా సాంస్కృతిక గొప్పతనాన్ని సమాజ స్ఫూర్తిని చాటిచెప్పిన ఈ కార్యక్రమం విజయవంతం కావడం చాలా సంతోషకరం అని డాక్టర్ కోటా నీలిమ అన్నారు. కాంగ్రెస్ నాయక ులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, ఆలయ ఈవో , సిబ్బంది పోలీసు అధికారులు ,సిబ్బంది పాల్గొని అన్ని ఏర్పాట్లు చేశారు.

శంకర్ యాదవ్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ-బేగంపేట్

మోండా మార్కెట్ అధ్యక్షుడిగా తలసాని శంకర్ యాదవ్ వర్తకులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారని శంకర్ యాదవ్ సోదరుడు, మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం మోండా మార్కెట్ జనరల్ సెక్రెటరీ మధు ఆధ్వర్యంలో శంకర్ యాదవ్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస్ యాదవ్, పలువురు నాయకులు, వ్యాపారులు శంకర్ యాదవ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. మార్కెట్ లోని వర్తకులు కానీ, కార్మికులకు కానీ ఏ సమస్య వచ్చినా శంకర్ యాదవ్ అండగా నిలిచే వారని గుర్తు చేసుకున్నారు. శంకర్ యాదవ్ మృతి తమకు తీరని లోటని పేర్కొన్నారు. కార్యక్రమంలో శంకర్ యాదవ్ సోదరులు తలసాని నర్సింగ్ యాదవ్, మహేష్ యాదవ్, ధర్మేందర్ యాదవ్, స్కైలాబ్ యాదవ్, కుమారుడు శివలాల్ యాదవ్, మోండా మార్కెట్ జనరల్ సెక్రటరీ మధు, నాయకులు ఆకుల హరికృష్ణ, నాగులు, రాములు, శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి, శ్రీనివాస్ గౌడ్, కిషోర్ కుమార్, లక్ష్మీపతి, శేఖర్, జయరాజ్, మహేష్, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

సీఎం ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ వెంకటా చారి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ముఖ్యమంత్రి ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటా చారి తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో గూగుల్ మీట్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మండలాల వారీగా సీఎం ప్రజావాణి దరఖాస్తులపై సమీక్షించారు. జిల్లాలో 207 సీఎం ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అధికంగా ఖైరతాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో 61 దరఖాస్తులు, షేక్‌పేట్‌లో 29, మారేడుపల్లి తహసీల్దార్ కార్యాలయంలో 22, సికింద్రాబాద్ ఆర్డీవో కార్యాలయంలో 39 సీఎం ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. బహాద్దూర్ పూర, హిమాయత్ నగర్, సికింద్రాబాద్, తిరుమల గిరి తహసీల్దార్ కార్యాలయాల్లో సీఎం ప్రజావాణి దరఖాస్తులన్నీ పరిష్కారించామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మహిపాల్, దశరథ్ సింగ్, ఈ-డీఎం రజిత, ప్రదీప్ కుమార్, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఘనంగా 43వ బ్యాచ్ ప్రో మేకప్ కోర్సు కాన్వకేషన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 10లోని తమన్నా మేకప్ స్టూడియో, అకాడమీ తమ ప్రో మేకప్ కోర్సు 43వ బ్యాచ్ స్నాతకోత్సవాన్ని జరుపుకుంది. ప్రఖ్యాత మేకప్ ఆర్టిస్ట్ తమన్నా రూజ్ నిపుణుల మార్గదర్శకత్వంలో, గ్రాడ్యుయేట్లు ప్రొఫెషనల్ మేకప్ ఆర్టిస్ట్రీలో తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకున్నారు. విద్యార్థులు ప్రత్యేకంగా హాజరైన ఈ కాన్వొకేషన్ వేడుక, మేకప్ ఆర్టిస్ట్రీ పట్ల వారి అంకితభావం, కృషి, అభిరుచికి పరాకాష్టగా నిలిచే ఒక ముఖ్యమైన సందర్భం. కోర్సు అంతటా అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు విద్యార్థులు వారి ధవపత్రాలు, ప్రశంసలను అందుకున్నారు. తమన్నా మేకప్ స్టూడియో, అకాడమీ వ్యవస్థాపకురాలు తమన్నా రూజ్ మాట్లాడుతూ "ప్రతి విద్యార్థీ విశేషమైన ఎదుగుదల, ప్రతిభను ప్రదర్శించారు. వారు అందం పరిశ్రమలో తమదైన ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్న నైపుణ్యం కలిగిన నిపుణులుగా రూపాంతరం చెందడం చాలా బహుమతిగా ఉంది" అని అన్నారు. ఈ కాన్వొకేషన్ వేడుకలో విద్యార్థుల సజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను హైలైట్ చేస్తూ వారి పనిని ప్రదర్శించారు. ఈ ఈవెంట్ తర్వాతి తరం మేకప్ ఆర్టిస్టులను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్న తమన్నా మేకప్ స్టూడియో, అకాడమీ ద్వారా అందించబడిన శ్రేష్ఠత వారసత్వంలో మరో అధ్యాయాన్ని గుర్తు చేసింది.

యాక్టివేట్ ఇంపాక్ట్ సమ్మిట్‌లో తెలుగు విద్యార్థుల ప్రాతినిధ్యం



- తెలంగాణ నుంచి ఐదుగురు ఎంపిక

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందిన 1 ఎం 1బీ (వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్) ఫౌండేషన్, తెలంగాణకు చెందిన 1 ఎం 1బీ గ్రీన్ స్కిల్స్ అకాడమీ నుంచి ఐదుగురు యువ ఆవిష్కర్తలను ఎంపిక చేసింది. వారు ప్రపంచ వేదికపైకి ప్రవేశించి, ఈ డిసెంబర్‌లో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం న్యూయార్క్‌లో జరిగే ప్రతిష్టాత్మక 8వ వార్షిక 1ఎం 1బీ యాక్టివేట్ ఇంపాక్ట్ సమ్మిట్‌కు హాజరవుతారు. హైదరాబాద్‌లో జరిగిన గ్రీన్ స్కిల్స్ అకాడమీ - లెవరేజింగ్ ఏఐ గ్రాండ్ ఫినాలేలో ఐదుగురు యువ ఆవిష్కర్తల విజేతలను ప్రకటించారు. ఐదుగురు విజేతలు లిమీత్ కుమార్ షా, విజ్ఞాన భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ నుంచి అతని ప్రాజెక్ట్-అప్నాఇంటర్వ్యూ క్రాకర్‌బీ నారాయణం భవ్య, మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్, హైదరాబాద్ నుంచి ఆమె ప్రాజెక్ట్-మ్యానిఫెస్టింగ్ మ్యాన్‌హోల్స్, నిర్మల్ టౌన్‌లోని దీక్షా డిగ్రీ కళాశాల నుంచి లిమనల్ మునీర్, తన ప్రాజెక్ట్ ఇంటెల్నెక్సా కోసం, హైదరాబాద్‌లోని మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్‌కి చెందిన పెమ్మసాని లిఖిత చౌదరి, టెక్ వాసలియు ప్రాజెక్ట్ కోసం, హైదరాబాద్‌లోని మలారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్ నుంచి సత్యవతి కోలపల్లి, తన ప్రాజెక్ట్ - నారు పోషణ కోసం వీరు ఎంపికయ్యారు.